సుపర్ణహారాళిక.



ప్రథమభాగము.

గ్రంథకర్త.

అయినాపురపు సోమేశ్వరరావుగారు.



మొదటికూర్పు 1000 ప్రతులు.

పబ్లిషర్సు.

పసుపులేటి వెంకట్రామయ్య & బ్రదర్సు.

బుక్సెల్లర్సు

రాజమండ్రి.

1927


—

 వెల 1—4—0

శ్రీ సీతారామాంజనేయ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె:—రాజమండ్రి.

విషయసూచిక.

ప్రథమఖండము.



ప్రథమఖండము సమాప్తము.



ద్వితీయఖండము.

—(o)—

ద్వితీయఖండము సమాప్తము.

శ్రీరామచంద్ర.

సువర్ణమాలిక.

ప్రథమ ఖండము.

మొదటి ప్రకరణము.

ఇదినాయుష్ణ

ఆనాఁటిరాత్రి గగనమతినిర్మలమై, ప్రశాంతమై, వినీలమై యనంతకోటినక్షత్రవిరాజిత తేజోప్రపూర్ణమై వనరాజుచున్నది. క్రమక్రమముగాఁ దమోలతాంకురములు మొలకెత్తి, దట్టమై నల్లడలయి[illegible]నియము. ఆకసమున నసంఖ్యాకములగు నుడుగణంబులు దప్ప [illegible] తన నైర్మల్యమును లోకమునకుఁ బ్రదర్శించుచున్నయది. దివాభాగమునఁ బనిపాటలచే నలసి, సొలసియున్న మానవావ[illegible] మనవసయించి ముదమొనఁ గూర్చుటకో యనఁ జల్లనిపిల్లతెమ్మెరలు మెల్లమెల్లగ వీచుచుండెను. యామినీదేవిసర్వమానవక్లేశాపహారణయమూచితసుషుప్తి వరప్రదాయినిగదా ?

రాత్రియించుమించుగాఁ బదిగంటలుకావచ్చినది. ఆసమయముఁ విజయనగరమునఁ గల కేంటోన్మెంటు[Contonment సమీపమునఁగల డి. వ. డబ్లియుకార్యస్థానముల నొకయువకుఁడు నిమీలితనేత్రుఁడై యేదియోదీర్ఘాలోచనపరుండై యొకసుఖాసనముపైఁగూర్చుండి యుండెను. చెంతనొకబల్లగలదు. దానిపైనొక కాంతిమంతమగుదీపముండెను. చేతనొకపాత్రము మాత్రి మలంకారార్థమై యున్నది. బల్లపైనొకవార్తాపత్రికయు, దానిపైనొక చేతికఱ్ఱయునుండెను. దుగ్ధఫేనసన్నిభమగు మనోహరదుకూలముల నాతఁడుధరించియుండెను. ప్రఖ్యాతివహించిన యుప్పాడజరీకండువా యొకటివిలాసముగా మెడకుఁ జుట్టియిరుపార్శ్వంబులకును వ్రేలాడవైచికొనెను. ముంజేతికొకగడియారము గలదు. శృంగారమొలుకు నాతనిమోమునకు మఱింతమనోహరత్వము గల్గునట్లువిశాల నేత్రయుగ్మముమతి యుండెను. ఆజానుబాహుఁడు. దృఢగాత్రుఁడు. పచ్చనిదబ్బపండువంటి శరీరచ్ఛాయగలవాఁడు. [illegible]కముప్పదిరెండుసంవత్సరములవాఁడుగా చూడవచ్చునని యూహించుటకుఁ దగిన యవయవపొంకంబు గలిగియుండెను.

ఇతఁడు దీర్ఘాలోచనా నిమగ్నమానసుఁడై యుండన ప్రయత్నముగాఁ జేతనున్న పాత్రము జాఱికిందఁబడినది. ఆయదటువలన నాయువకుని నిరర్గళభావనాతరంగ ప్రవాహమునకంతరాయము సంభవించినది. వెంటనేసుఖాసనమున నుండిలేచిపుస్తకమునుఁ దీసిబల్లపైనుండి యిటునటుఁ బచారుసేయుచు

నన్నిట్లనుగ వలదని హెచ్చరించినవో నాకింతయారాటము లేకుండఁబోవునే. ఆశలేని కూఁకనుగ బనిలేదని యూరకుం దునే. నన్నిట్లాగడిబెట్టునా? తత్ఫలమచిరకాలంబున నందకుం డఁబోవునా? చూచెదఁగాక, సరే, వేంకటస్వామీ! నీవుపోయి శయనింపుము. నీవింక నక్కడికరుగ వలదు. ఇదే నాయాజ్ఞ.

రెండవప్రకరణము.

—:○:o:○:—

సమస్య:—మీరెవ్వరు?

తొలుతనాతో నట్లేల జెప్పెను?

చెప్పితినిగాదా? అప్పటికి వాఁడధికారి రాలేదు.

ఆతఁడెప్పుడు వచ్చెను?

ఈసాయంకాల మూఁడుగంటలకు.

ఆతఁడు వచ్చిననేమి?

వచ్చిననేమియా? నీతోఁజెప్పినట్లక్కడనే యైనచోగొం

పమునిఁగిపోదా?

ఈఁహాస్యమా వచ్చినవానికెట్లుదెలియును?

ఆతఁడచ్చటనే బసయొనర్చెనే.

అట్లనా?

ఆగును.

నిన్నుఁ బంపించె నేమి?

అతఁడధికారి యొద్దనుండి పోవలసివచ్చెఁ ది.

ఎందులకు?

ఆఫీసుడలాయ తధికారియొద్దనుండవలదా?

సరే. ఈతఁడుఁగూడ నధికారియొద్దనుండెనా?

అట్లయైన నిన్నుఁ దోడ్కొనిరమ్మని నన్నేలఁ బంపును?

నాతోనేమి జెప్పమనెను?

సహేతుకముగా కారణములన్నియుఁ జెప్పి పదిఘంటలు మించకుండ నిన్నక్కడకు దోడ్కొని రమ్మనెను.

ఇంకను భోజనములైనను గాలేదే.

ఆలస్యమా?

రాత్రియొంటిగంట కెక్కడలగ్నము. పెండ్లివారందరా యేర్పాటులలోను నున్నారు. ఒకగంట యాలస్యముండవచ్చును.

పోనిమ్ము. నీకక్కడనే భోజనమేర్పాటు జేసెదను కూడదా?

వీలులేదు. భోజనములవేళ నేనులేకున్నచో నాకొఱకై వెదుకకమానరు. భోజనములైనవెనుక నన్నరయువారుండరు. ఎవరితొందఱలో వారుందురు. మరల సూర్యోదయమగునరి కెక్కడనుండినఁ జాలు.

ఏదియోయొక కారణముఁ జెప్పి భోజనమునందనరాదా;

ఈభరిణెయెవ్వరిదైయుండును?

వధింపఁబడిన స్త్రీదై యుండునా? లేకహంతకునిదై యుండునా?

ఈభరిణెవధింపఁబడిన యువతిస్వాస్థ్యమే యనుకొందము. దీనినియ్యెడకెందులకై దెచ్చెను? పోనీయీయువతిస్వాభావికమెట్టిదై యుండవచ్చును? ఈమెవారాంగనయై యుండునా? సాధారణముగాచాటుననోమాటుననోవిటులేవేశ్యలయిండ్లకుఁబోయెదరు. ధనమదాంధులును, భయభక్తులునుచచ్చినకొందఱుపెద్దలునువారాంగనలనుతమయిండ్లకేరప్పించుకొందురు. పైకారణములవలన నీమెవేశ్యగాదని రూఢియగుచున్నది. ఒకానొకవేళ వారవనితగాకున్నమానె జారిణియై యుండునా? జారిణులు రెండువిధములు. దరిద్ర్యాపేక్షతో పరపురుషసాంగత్యమభిలషించువారు కొందఱు. కేవలసౌందర్యమునకే మోహించువారుకొందఱు. ఈయిరువురివృత్తియుఁగూడ లోకమునకురహస్యమే. మోహమేప్రధానముగాఁగలవారలిట్టిరహస్యస్థలంబునకురానగత్యములేదు. వారికిట్టిదుర్మరణముగూడ తటస్థింపదు. ఇఁకధనాపేక్షగలిగినయువతి ధనముపైఁగలనాసచే యెక్కడకురమ్మనిననక్కడకువచ్చుట కంగీకరించును. సాధారణముగావారికిట్టిదుర్మరణముతటస్థించినను దటస్థింపవచ్చును. కాదేని యనంతగంభీరాంధకారమధ్యంబున నిర్మానుష్యంబగుదోవ్రివలంబడి, క

ఏకారణముఁ జెప్పినను లాభములేదు. నీవిందేయుండుము. ఎట్లైనను గంటమించకుండ నిన్నుఁగలసికొందును. అని విసవిస నడచిపోయెను.

మిగిలిన వ్యక్తినిర్భయముగా నచ్చోటనే కూర్చుండియుండెను. అప్పుడు సుమారెనిమిది గంటలగును. ఈవ్యక్తి యొక మామిడితోపులో నొకచూత వృక్షసమీపమునఁ గూర్చుండి (యుండెను.) అనవరతమేదియో యొకటిగొణుగుకొనుచునేయుండెను.

దుర్మార్గుఁడెంత పాపకృత్యమున కొడిగట్టెను...... ఇందులకుఁ దగినప్రతిఫల మనతికాలంబుననే వాఁడనుభవింపకుండ బోవునా? దైవములేడా?...దానికనుపుచల్లగానీలి నాకీరహస్యమెఱింగించినదిగనుక పన్నుగడఁబన్నగలిగితిని......ఇదియెట్లుపరిణమించునో యేమో?......అబ్బ! ఈమెయెన్ని ప్రశ్నలువైచినది......అచ్చోటికి నొకరు బోల్చుకొనినచో నెట్టివైపరీత్యము లుద్భవించునో? ఈరహస్యమాతఁడుగ్రహించెనేని సన్నింక యతఁడేమిచిక్కులుఁ బెట్టునో? దుర్మార్గుఁడు ......ఎందులకైనను సమర్థుఁడు.కానిమ్ము. ఈమెనుమెల్లగా సంకేతస్థలమునకుఁ జేర్చివైచి నేనుపలాయనసూత్రమవలంబించెదను. ఇంకను నామెడఁబగ కొన్నచో......దానికిఁదగిన దోహదమప్పుడు జేయవచ్చును......ఇట్లావ్యక్తి యనుకొనుచుండగనే గంటయు ముగియవచ్చెడి. కార్యదీక్షాపరులెవ్వరును, గాలమనవసరముగాఁ బోవుటకొప్పరు. నిజమే. కాల

మునందంత విలువయున్నది. అట్టివిలువగల కాలమంతయు వ్యర్థముగా, బోయినచో నేమిలాభము.

ఇంతలో మొదటివ్యక్తి మిక్కిలిచురుకుగాఁ జనుదెంచి రెండవవ్యక్తినిఁ గలసికొని ,,ఇంకబోవుదమా;" అనిప్రశ్నించెను.

అభ్యంతరమేమి? భోజనమైనదా?

అయినది.

ఇరువురునుఁ గలసిపోయి కొంతదూరములో దమకొఱకునిరీక్షించియున్న బండిపైనెక్కిరి. వెంటనే బండిశరవేగంబునఁబోవుచుండెను. సరిగా యొకగంటయగుసరికి బండి విజయనగరము వచ్చిచేరెను. విజయనగరములో మిక్కిలి ప్రసిద్ధిచెందినీ దేవీదుకాణమువద్ద నాబండినుండి యాయిరువురును దిగిరి. వెంటనే బండివానికి ,,వానిబాడుగ" కిరాయిముట్టుటచే వాఁడు వెడలిపోయెను. ఆవెనుక వీరిరువురునుఁగలసి సందుగొందులఁబడి పోవుచుండిరి. కాళరాత్రినీసడించెడి కారునలుపువస్త్రంబులఁధరించి యుండుటచేఁ గాఁబోలునారాత్రి సమయంబున నాసందుగొందులలో వారిజాడమైనను దెలియుటలేదు. అట్లుపోయిఁబోయి యొకయింటిముందర వారాగిరి. వారిలో నొకవ్యక్తి ,,అమ్మయ్యా;" ఇప్పటికంతయు బాగుగాజరిగినది. అని యొక్కనిట్టూర్పు విడచెను.

మూఁడవ ప్రకరణము.

---:o:---

వార్తాపత్రిక.

ఈకథాకాలము నాఁటికి విజయనగరములోననే ,,వర్తకసరళి” యనునొక వారపత్రిక వ్యవహారసంబంధమైనదిగలదు. ఆపత్రికయందెక్కువగా వ్యవహారవిషయములును వార్తలు, వింతలు, హాస్యకథలును నుండును. అది ప్రతిమంగళవారమును ముద్రింపఁబడి బుధవారముదయముననే బ్రచురణమగుచుండును. నాఁడెనిమిది గంటలగునప్పటికి ముద్రిశాలయనునొద్ద చాలమంది జనముజేరిరి. ప్రతివారును బత్రికనుజూచుటకై యుబలాటపడుచుండిరి. కొన్నవారెవ్వరును దానినచ్చట విప్పి చదువక పట్టుకొనిపోవుచుండిరి. అంతమందిజనములో బత్రికవిప్పినచో మఱిలఁదనకు దక్కదనియో, లేక గోలయెక్కువగుననియో వారుసంశయించి పత్రికను విప్పకయే బట్టుకొని పోవుచుండిరి. ఒక్కడొక్కపత్రికఁగొనినచో వానివెనుకఁ బాతికముప్పదిమందివఱకును వెడలి సమాచార మెఱుంగుటకై త్రొక్కుడుపడుచుండిరి. ఆపత్రికలో జూడవలసిన విషయమేమైననున్నదేమో? ఆవచ్చినవారిలో నొకఁడు సమీపమునఁగలవానినిజూచి ,,ఏమది” అనెను.

పత్రికలకొఱకై వచ్చిరి.

అందేమైనఁజూడవలసిన విషయములున్నవా?

అత్యంతఘోరమగు నొక హత్యనుగుఱించి వ్రాయఁబడియున్నదఁట.

హత్యయా?

అగును.

వెంటనే యాతఁడు గూడ నొకపత్రికఁగొని వడివడిగ్గృహంబునకఱిగి పత్రికనువిప్పి యందున్న నాసమాచారమును దీసి తనవెంటవచ్చినవారికిట్లు వినిపించెను.

అత్యద్భుతంబగు స్త్రీహత్య.


——:o:——

విజయనగరము కేంటోన్మెంటు (Conton ment)సమీపమునఁగల డి. పి. డబ్లియు, నాఫీసునకు వెనుక సుమారునూఱునూటయేఁబది గజముల దూరములో జరిగిన దారుణమగు హత్యవంటిది యీహిందూదేశమునందిదివఱకెచ్చటను జరిగియుండలేదు. ఆహత్యజరిగిన నాఁటిరేయి యనఁగా సోమవారమునాఁటిరేయి డి. పి. డబ్లియు ఓవరుసియరుగారగు చెన్నుభొట్ల సూర్యనారాయణమూర్తిగారు కచ్చేరీపనిఁ జూచుకొనుటకై వెడలి కొంతవఱకుఁబనిచేసికొని మిక్కిలి ప్రొద్దుపోవుటచే యచ్చటనే బరుండియుండఁగా వారికొక యార్తనాదము

వినంబడినదనియు, వెంటనే, చౌకీదారులను, దలాయతు వేంకటస్వామినిఁగూడ నిశ్శబ్దముగాఁదట్టి లేపి, యాయార్తనాదము పెరటిసైపునుండి వచ్చినదిగాభావించి, తలుపుఁదీసికొనియావలకువచ్చునరికి తమయలుకుఁడువిని, ముగ్గురో, నలుగురో, దాఁటిపోయినట్లనుమానముగా నున్నదనియును, యెట్టయెదుట రెండుమూఁడు చిఱుమంటలాఱిపోవుటకు సిద్ధముగానున్నవనియును, వెంటనే వెంటనున్న ముగ్గురితోడనుఁగలసి యాస్థలంబునకుఁబోయి చూడఁగా నొకమంటలో వస్త్రంబులు దహనమగుచున్నట్లును, రెండవమంటలో తాటాకులలో నొకశిరము దహింపఁబడుచున్నట్లును, దానికేడెనిమిది గజముల దూరములో వస్త్రవిహీనయగు నొకస్త్రీమొండెమొకగోనెసంచిలోదూర్చంబడి యున్నట్లును, గోనెయు నాస్థలంబును రక్తసిక్తమైయుండెననియును, చిఱుమంటలకుఁ జేరువగా నొకకిరసనాయిలుసీసా మాత్రమున్నట్లును, తత్క్షణమే పురరక్షకాధికారి కొక విజ్ఞాపనపత్రమును బంపియుండెను. రిపోర్టుఁగాంచిన వెంటనే పోలీసు వారఱిగి చూచిరి. రిపోర్టులోని యంశములకంటె వేరేమియును గాన్పింపలేదు.



వైద్యుఁడొసంగిన యభిప్రాయము



పోలీసువారా శవఖండములను వైద్యాలయమునకు బంపిరి. వైద్యుఁడామె మొండెమును బరీక్షించి యామెరక్త

నాళములోనికొక సూదిద్వారా విషమెక్కించుటకై బ్రియ త్నించి పొడువగా నావిషచ్ఛురికామె [దక్షిణభుజము]లోవిఱి గిపోయినదనియును, తరువాతనామెనువధించెననియుఁదెల్పెను.


పురరక్షకాధికారియొక్క విజ్ఞాపనము.

మరణించిన యువతి మంచియంగసౌష్టవముగలది. పచ్చ నిదబ్బపండువంటి శరీరచ్ఛాయగలది. స్థూలశరీరిణికాదు. విస్తా రము పొడవునుఁగాక మిక్కిలిపొట్టియునుగాక మధ్యస్థముగా నున్నది. అలంకారములెవ్వియునులేవు. ఆబిడకుడిజబ్బ గూడున కొక యంగుళముదూరములో రెండుపుట్టుమచ్చలున్నవి. పసి తనంబునఁ "బాలపాపచిన్న" యనురోగము వచ్చినప్పు డురస్థ లంబువఁగాల్చిన మచ్చయొకటిగలదు. ఆమెకు సుమారిరువది రెండుసంవత్సరంబుల ప్రాయముండును. ముఖముకాల్పబడి యుండుటచే ముఖలక్షణములను బోల్చుటకవకాశము లేదు. ఈవిధముగావ్రాసి నలువురకును దెలియునటుల గోడలకంటిం పించిరి. ఎవ్వరివనితయేనఁ గానరాకుండ బోయినదేమోయని నగరమంతయు జాటింపించిరి. ఈపత్రికలోబ్రకటనజేయించిరి. ఇంతవఱకేమియుఫలితములేదు.

సుమారు నాలుగైదు మాసములనుండి ఈపట్టణంబున బనిరరక్షకాధికారిగా నుండిబనిచేయుచున్న పేరితసును దేవ రావుగారాఱు మాసములు జీతము నష్టముపై సెలవుఁబొంది యుండుటచే వారిస్థానంబునఁ బనిచేయవచ్చిన యపరాధ పరిశోధకాగ్రగణ్యులైన బంధకవి జనార్దనరావుగారి నీహత్య పరిశోధకునిగా దొరతనమువారు నియమించిరి. వీరుసమర్థులని ప్రఖ్యాతివహించిన వారగుటచేత నీదారుణ రహస్యమును ద్వరలో భేదించెదరని నమ్ముచున్నాము. వీరికీవిషయంబునఁ బరమేశ్వరుఁడుగూడ దోడ్పడుఁగాక.



నాలుగవ ప్రకరణము.



సుడిగాలి.

జనార్దనుఁడీ కార్యమునకుఁ బూనుకొని హత్యగావింపఁ బడిన యాస్థలంబున 'కరుగునప్పటికిదినమణితన యరుణకిరణప్రసారముచే భూమియంతయుఁ దేజఃపరిపూర్ణముగాఁ జేయుచుండెను. తరుగుల్మలతాదుల దూర్వాంకురముల నిలిచియున్న మంచుబిందులపై నీస్వర్ణకిరణజాలములు బ్రసరించి మౌక్తికభ్రమ గొల్పుచుండెను. అట్టిసమయంబున మనజనార్దనుఁడా అయ్యదిరాతినేలస్థలంబంతయుమిక్కిలిసూక్ష్మదృష్టితో బరీక్షిం

చిచూచెను. అందుచేపదములుజాడలేమియులేవు. ఏవిధమైనగుర్తు లునుఁగానఁబడుటలేదు అపరాధిని బట్టుకొనుటకుఁదగినయాధారం బులేమియుఁ గాన్పించుటలేదు. చాలవఱకు బరిశోధించెను. ఆస్థలంబునకుఁ జుట్టుపక్కలొకటి రెండు పర్లాంగులవఱకు మిక్కిలిపట్టుదలతో గుర్తులఱయుటకై బరిశోధించెను. అట్లు చూడఁజూడఁగా నొకపొదమాటున మేఘచ్ఛన్నమగు భాస్క- రుని వోలెనణఁగి మణఁగియున్న యొకవస్తువాతని దృష్టులనాక్ర మించెను. వెంటనేదానినిఁ బైకిదీసి బరిశీలించెను అదియొక బంగారుబరిణె. ఇదితప్పకీ నేరమునకు సంబంధించి యుండవల యును. లేకున్నయెడల నీసువర్ణచూళిక యిట్టిచోటనుండుట నవసరమని యనుకొని మూఁతఁదీయుటకై బ్రియత్నించిచూ చెను. ఎంతబ్రియత్నించినను, మూతమాత్రమురాలేదు. దీని విషయమై తరువాత జూచుకొందమని యనుకొని మరల బరి శోధనకై గడంగెను.

రెండవయామ మతిక్రమింపవచ్చినది. వానికింకెట్టి యానవాళ్లును గన్పడుటలేదు. ఇంకిలాభములేదని యనుకొని గృహోన్ముఖుఁడై యిట్లాలోచించెను.

ఈబరిణెకును, యీదారుణహత్యకును, నేమైనసంబం ధముండునా? ఉండదా? సంబంధమే లేకయున్నచో నింతవిలు వగల భరిణె యీప్రాంతంబుల కెట్లువచ్చును? ప్రయాణీకులె వ్వరయినను జారవిడచికొనఁగూడదా? అసంభవము. ఏలనన, యీచూళిక లభించిన స్థలముబరిశోధించి చూచినచో దానికి

డగండ్లకు వెలువక, బంధుజనుల మధ్యపఱచి, మిగులచమత్కా
రముగా నిల్లువిడచిపరపూరుషునితో బరుఁగిడునా ? సరే, అట్ల
యినను భరిణెయామెదై యుండుట కాధారములేదే.

ఇట్టిజారిణినియెవ్వరువధించియుందురు ?

1. ఈమెయెవ్వనికొఱకిల్లువిడచి బయలుదేరెనో యా
తఁడే యీమెనుగడతేర్చియుండునా ? అక్లేశికొనరించి యుండు
ను ? డబ్బువిషయమై వీరువురకును దగవులాటకల్పించియుం
డునా ? తొలుతనేస్థిరపడియుండునుగాన ధనమువిషయమై వీరు
వురును దగవులాడవలసిన యగత్యములేదు.

2. ఈమెను వరించినయువకుని యీమెతోసిరాజని
యీమెవరించినవానితో వెడలుటగాంచి యీర్ష్యచేసమయమునా
రసిసంహరించియుండునా ?

3. తెకతేరమగనికై నిశరాత్రింబోవు తనభార్యయు
క్క దుశ్చరితము కన్నారంగాంచి, యపనిందలఁబడి జీవములను
భరియించి నలువురిలోఁదలవాల్చుకొని తిరుగుటకంటె యాలిని
చిత్రవధచేయుటయే సహజసమనికొత్తగాపేశుకై యీమెపతి
యే యీమెను యమసదనమునకంపియుండునా ?

ఎంతటిజారిణి యైనను సంపూర్ణమగు సమ్మతముండినగాని యర్ధరాత్రింబున నిల్లువిడచుట కనుమతింపదు. అదిగాక సాధారణముగా నిట్టిజారిణీ స్త్రీలకుదూతికలుండకపోరు. అట్టి దూతికాసహాయము లేకుండనిల్లువిడచి బయటికిరారు. వెంట నింకొకయువతియుండగా నిట్టిదారుణహత్య యొనరించుట కెంతటివారైనను సమర్థులుగారు. ఒకానొకవేళ తెగించి వధించుటకాతఁడుసిద్ధపడినను దూతికయడ్డుకొని కేకలిడకమానదు. అట్టి సమయంబునవడ్డుకొనుట తటస్థించినచో దూతికకూడచావవలలసినదే. ఆ, అదేమిమాట ? పిలికిపందయైనచో దూతికపారిపోకూడదా ? డబ్బుకొఱకాశించి మారుమాటాడకుండ వెడలిపోకూడదా ? అట్లేయనుకొందము. అయినమాత్రమేమిలాభము ? ఆయువతినంతమారు మూలకేనెపంబునఁ దోడ్కొనిబోగలఁడు. ఎట్టిభ్రమపెట్టియు నంతమారుమూలకుఁదోడ్కొనిపోలేడు. అదిగాక యిట్టిఘోరకృత్యమొంటరిగాఁ జేయనిచ్ఛగించునుఁగాని పరులసహాయ మపేక్షింపడు. ఈకారణములచే తవీరిరువురునుఁగూడ హంతకులుగారు. అదిగాక యీమెను సంహరింపవలయునని తరివేచియున్న వారిబంగారుభరిణెనక్కడికెందులకు దోడ్కొనిపోదురు ?

4 మిక్కుటమగు వలపుగలిగిన తనపతిమనమీనాతి హరియించి తన్నధోగతి పాలొనర్పఁబ్రయత్నించుచున్నదనెడి క్రోధపిశాచమావహించి,యీమెవలచినవాని సతియేయర్ధరాత్రంబునదరివేచియుండియీమెకథనింతటితోముగించియుండెనా

ఇట్టియామెయొద్ద గూడ నీస్వర్ణమాలిక యుండవలసిన యగత్యము లేదు. సాధారణముగా స్త్రీలిట్టి బహిరంగవధగా వించుటకు శక్తిమంతులై యుండరు......... ఈభాగమునకు యీహత్యకును సంబంధమైన లేకుండ నుండవలయును, లేదా? నేననుకొనినవారిలో నెవ్వరిచేతనుంగూడ నీహత్య జరిగియుండఁ గూడదు............ఇట్లనుకొని జనార్దనుఁడొక్కనిట్టూర్పు విడచెను.

ఇంతలో తలుపుచప్పుడువిని లేచివెడలి తలుపుఁదెఱచెను. ఆసందులోనుండి యేదియో యొక "కవరు" క్రిందబడినది. సంశయముతో దానినిఁగైకొని తలుపుదట్టిన వారెవ్వరో యని వీధియరుగుపై నిలువంబడి యిటునటు బరికించి చూచెను. ఎవ్వరునుఁగానరాకుండుటచే మరలలోనికిఁబోయి తలుపు బిగించికొని తనయాసనముపైఁ గూర్చుండి యాకవరును జింపి చూచెను. అందొకయుత్తరమున్నది. దానినిట్లు జదివెను.

జనార్దనా

నీవిదివఱకొకటి రెండు నిగూఢములగు రహస్యముల బైకిలాగితనని గర్వోన్మత్తుండవై దొరతనమువారు నియమించినంతమాత్రముననఁ గన్నుమిన్నుఁగానక హత్యాపరాధునిఁ గూడఁబట్టుకొనుటకై బ్రయత్నించుచున్నావట. నీవీకార్యమునే

మిగాఁదలంచుచుంటివో ? పులింగోఁజెలఁగాట లనుకొనుము. నిశితాయుధములచే నజ్ఞానియగు పసిబాలుఁడాడుకొన దలంచు యనుకొనుము. నీవింతమూర్ఖుండవైతివేమి ? అమాయకులగు చోరులను బంధించుటయనుకొంటివిగాఁబోలు? కాదు. కాదు. నన్నుఁబట్టుకొనుట నీతరముగాదు. కాదనిముమ్మాటికిని హెచ్చరించుచున్నాను. ఓయంధుఁడా! ఇన్నివిధముల నీకుదెలిపినను మౌఢ్యమువహించి నామాటవినక నీవీకార్యము విసర్జింపక యున్నచో నిష్కారణముగా నీయిహలోక నాటకములో నీపాత్రమునకు భరతవాక్యము జెప్పవలసివచ్చునని చింతించుచున్నాను. వివేకవంతుఁడవైతివేని నాకట్టిశ్రమ కలుఁగఁజేయకుము. నీవునామాటల యాథార్థ్యమెఱుంగఁగోరితివేని నీయాస్తినంతయు నేరికి జెందవలయునో వారిపేర మరణశాసనము వ్రాసి:—ఓహో! నీకు బద్మనాభ మనుకుమారరత్న మొకఁడున్నవాఁడుగదా ? ఆతనికంతయు నప్పగించి నీవీకార్యమునకు గడంగుము. నీవెప్పుడేయేవిషయంబున నేమిచేయుచుందువో నేనెఱుంగుదును. సర్వకాల సర్వావస్థలయందును నీచర్యనుగనిపెట్టుచునే యుందును. కాని నీవుమాత్రము నన్ను గనిపెట్టజాలవు. నిన్నుభయపెట్టుటకై యిట్లువ్రాసితినని దలంపకుము. నేనన్నంతయును జేయుప్రతిజ్ఞానిర్వహణ దీక్షాపరతంత్రుఁడనని దలంపుము. నాక్రోధాగ్నికీవుఁగూడ శలభమవుగాకుము. నీసతీసుతాదులను దిక్కులేనివారినిఁగాఁజేయకుము. ప్రాణములుండఁజూచికొనుము. నామాటవినుము. చెడకుము.

నీగృహస్థితనమునకొక దృష్టాంతము:—నీవు దొరకినసువర్ణమాలిక నీహస్తంబులఁబడకుండ దీసికొనవలయుననియే నే క్కడకు రాదలంచి కొంతదూరమువచ్చి[illegible]క్కడ బరీక్షించుచుందువని యూహించి వెనుకకుఁబోదలంచియు, యెట్లుబోవక నిన్నుఁగూడవలయునని ముందుకే వచ్చితిని. వచ్చినందులకు నీదర్శనము నాకైనది. నాదర్శనము మీరు మిత్రులొందరలోనుండుటచేగాలేదు. తెల్లబోకుము. ఆవిషయమటుంచుము. ఆమాలికనుఁజేతఁగొట్టకుము. ఆబగినెవలననే వధింపఁబడిన యువతి యెవ్వతెయో హంతకుఁడెవ్వఁడో యెఱుంగుట కించుకంతయవకాశము గలదు. కాని నీవంటి మూర్ఖులు మాత్రమీ రహస్యముఁగనిపెట్టజాలరు. ఆస్థైర్యమునాకుండుట చేతనే భరిణె నీచేతులలోఁబడినను నిర్విచారముగా నూరకుంటిని. నీవు బ్రదుకుటకో చచ్చుటకో, నిశ్చయించుకొని పిమ్మట యీకార్యాచరణముఁగడంగిన బాగుండునని నీమేలుఁగోరి హితోపదేశము నర్చు నప్రతిమాన ప్రతిభ శాలి.

,,హితుఁడు."

,,హంతకుఁడు"

భయప్రకంపితముగు నీ యుత్తరమునుఁగాంచి విస్తుబ్ధుఁడైపోయెను. కొంతవడి యట్లనే యుండి ,,ఏమీవింత. యీహంతకుఁడెవ్వఁడో యిట్టిదారుణ కృత్యములొనరించుటలో నారితేరిన చేయివలె గన్పట్టుచున్నాఁడు. ఏమీ ? నేనీయుద్యమము నుండితిరో హితుఁడఁగానున్న నన్నీతఁడు తుదముట్టించునా?

కల్ల. ఈతడెల్లప్పుడును నాకీనీడ యట్లుసంచరించుచు నాచేత తెల్లఁగనిపెట్టుచుండునా ? ఈతఁడట్టివాఁడేయగును. లేకున్న నీ స్వర్ణ[illegible]వృత్తాంతమాతఁడెట్లెఱుంగును. కానిమ్ము. ఈ యుద్ధమునందేఱికి జయములభించునో జూడవలయును.....

ఇప్పటికొక్క విషయముమాత్రము మాహాంతకుఁడు ప్రబోధించుటచే తేలినది. ఈస్వర్ణచూళిక హంతకునిదనిస్థిరపఱచుకొందము. అయిన నీతఁడు మాత్రమీరాచూళిక నయ్యెడకెందులకుఁదెచ్చును? ఈహత్యకుఁబ్రణయసంబంధముకాక మరియేదైనఁ బ్రబలకారణముండి యుండునా? ఇట్టిఘోరమగుహత్యలు జరుగుటకును, కొంపలు పరశురామప్రీతి యగుటకును జారత్వముకంటె మించినకారణ మింకొకటుండియుండదు. కొంపలు కాలుటకెట్టి కారణమున్నను నుండవచ్చును గాని స్త్రీహత్యకుమాత్రము జారత్వదోషమే కారణము. ఇదినిశ్చయము. పోనీ యాస్థలంబునఁదొరకిన సీసాగాని, గోనెసంచిగాని యుపకరించునా యన వాటివలనఁగూడ లాభములేదు. ఈవస్తుద్వయము దొరకిన నెంతయో దొరకకున్న నంతియే ఫలితము. ఇదసిద్ధమని నిర్ణయించుట కాధారములేకుండఁజేసినయాహంతకుఁడెంతయో ప్రశంసనీయుఁడు. అపరాధపరిశోధకులకుపకరించు నానవాళ్ళన్నియు రూపుమాపినాఁడు. ఆకారణమున నీతఁడపరాధపరిశోధకుల తత్వము బాగుగా నెఱింగినవాడై యుండునని యూహించుచున్నాను.

సూర్యనారాయణమూర్తిగారితో నలువురాయాఫీసు నందుండ నిర్భయముగా వారిపత్రికలో నీహత్యగావించినవాఁ డెంతకైన సమర్థుండై యుండును. ఒకానొక వే[illegible] లై యుండురా? ఉన్నతోద్యోగియు, గౌరవార్హుడునగు సూర్యనారాయణగారిట్టి దుర్మార్గమున కొడిగట్టెదరా? ఏమో? కాలముదప్పివచ్చినప్పుడున్నతోద్యోగియైనను నొక్కటియే. ఏమైననాఫీసునకు వెనుక మిక్కిలిసమీపములో నిట్టిఘోరకృత్యము జరిగియుండుటచే వీరినిఁగూడ ననుమానింపవలసివచ్చుచున్నది. ఎట్లయిన నీచూళికా వృత్తాంతమూద్యంత మెఱింగిన గాని నిదమిద్ధమని నిర్ణయించుటకవకాశములేదు.

హంతకుఁడువ్రాసినటులీ స్వర్ణచూళికయేహత్యాన్వేషణకాధారమా? ఇదిమాత్రమెట్లునచ్చును? .... కొంతవడి దీర్ఘముగా నాలోచించి-అగును. ఇదియే యాధారము. వేఱొండులేదు. ముమ్మాటికిని లేదు.

ఒక్క పెద్దనిట్టూర్పువిడచి మరల నాలోచింపఁదొడంగెను.

ఇదియీ యూరనే రచియింపఁబడియుండునా? లేకమరెచ్చటనైనఁ జేయఁబడియుండునా? దీనిని సృజియించినవాఁడెవ్వఁడో తెలిసికొనవలయును. నాడెవ్వఁడో తెలిసినచో వాని చెంత నీబరిణె నెవ్వరుచేయించుకొనిరో నిమిషములోఁదెలిసికొనవచ్చును. ఈమార్గంబున హత్యగావింపఁబడిన యువతీవృత్తాంతమైనను, హంతకుని వృత్తాంతమైనను దెలిసికొనవచ్చు

న. ఒకరు తెలిసిన రెండవవారి వృత్తాంతమెఱుంగుట కెంతసేపుగావలయును? సాధారణముగా నిట్టిచూళికనుఁ బ్రతివారును [illegible]ంచుకొనజాలరు. ఇట్టిపనివాఁడు పేరుమోసినవాఁడై యుండకపోఁడు. అట్టిపేరుమోసిన పౌన్నారియెవ్వఁడైన నీయూరనుండెనో లేదో యెఱుంగవలయును. లేకయున్న మఱియెక్కడనుండెనో గ్రహింపవలయును. తరువాతవాని నడవడికను గూర్చి లోకుల యభిప్రాయమెఱుంగవలయును. కానిమ్ము. ఈమార్గమొక్కటియే సుగమ్యముగాఁ గాన్పించుచున్నది.

అయిదవ ప్రకరణము.

గాలి తిరిగి పోయినది.

ఇంతలో వీధితలుపుఁ దట్టినచప్పుడువిని జనార్దనరావు వెడలి తలుపుఁ దెఱచి చూడగాఁ దనస్థానంబునఁ బరిపాలనాధికారులచే నియమించిన కేశవరా వగుపించెను. వెంటనే కేశవరావునకు వందన మాచరించి లోనికిఁదోడ్కొనిపోయి యుచితాసనముపైఁ గూర్చుండఁ జేసి వచ్చినపని యడుగగా వారిక్రిందివిధముగాఁ బ్రసంగించిరి.

నేఁడాఫీసున నొకలేఖ వచ్చినది. దానిని మీకుఁజూపుటకై వచ్చితిని.

జనా— ఏదీ?

కేశ—ఇదిగో;

జనార్దనరా వాకమ్మం గైకొని యిట్లు చ[illegible]

మీరు, మాకును, మేము, మీకును, గృతపరిచయ ములముగాని యన్యులము గాము. మీకు మాశక్తిసామర్థ్యం బులొక్క పరిచవింజూపం దలచి యీహాస్యం గావించితిమి. ఈరహస్యపుటభేదము మొదర్చుటకు మీరు సమర్థులుగారు. జనార్దనుడు మూర్ఖుడు. మీరుపరమమూర్ఖులు. కావునవాకు భయములేదు. పరమేశ్వరుడు దక్కదదన్యు లీరహస్యమెఱుంగుటకవకాశము లేమియు లేవు. కాని యొక్కంటి వైవిచారించుచున్నాను. ఆవిచారమేదన్నతఃపాతాళమున కణచివైచునేమోయని సంశయించుచున్నాను. కానితద్విచారకారణము మీరూహింపం జాలరు. నేనుబయల్పరుపను. నేననుకొనినకార్యము గాకయనుకొనని కార్యమైనది. నేననుకొనిన కార్యమును సాధించుకొనుటకై మరల రంగస్థలమున కరిగితిని. అయినను మీచేతులకు నేను చిక్కను. కనులను జంపక మానను. ముమ్మాటికిని మానను. నన్నుం బట్టుకొనుటకై మీరు జేయు ప్రయత్నము లన్నియు నిరర్థకములు. ఇంకను ప్రయత్నింపం దలచితిరేని మీమీభార్యల మంగళసూత్రంబులం బుటుకునం దెంపి యీయుద్యమమునకుం గడంగుడు. బరణ చితుకకొట్టించో మీకెన్నటికిని యపరాధి కానింపను. నమ్ముడునామాట. హెచ్చరిక;—మే మీహంతకునిం బట్టుకొనం జాలమనియు,

అసమర్థుల మనియుఁ గరపత్రములఁ బంచిపెట్టి పత్రికలలోఁ బ్రకటనజేసినచో మీప్రకటన దినము నుండివారమునదినము లలో నాకొకపత్రిక నాయొద్దనుండి జేరును. అందలి షరతు లకు సమ్మతించితి మనిషరతులసహితముగా మరలఁబ్రకటిం నచో నాటికి తొమ్మిదవ దినమున నాదర్శనము మీకగునని నొక్కినొక్కి వ్రాయు,!

నప్రతిమాన ప్రతిభాశాలి
"హంతకుఁడు"

జనార్దనరావాయుత్తరము రెండుమూఁడు పర్యా యములుచదివి "కేశవరావుగారూ! చాలనద్భుతముగానున్నదే. యింతకుఁబూర్వమే నాకొకలేఖవచ్చినది. చూడుడని పూర్వో క్తసంబంధమగు లేఖనొసంగెను. కేశవరా వయ్యది సానుపూ ర్వకముగా జదివి యాశ్చర్యభరితుఁడై ఏమిది? ఈహంతకుఁ డెవ్వఁడో విశేషప్రజ్ఞగలవానివలె గాన్పించుచున్నవాఁడే. లేనియెడల నిట్టియత్యద్భుతంబులగు లేఖలువ్రాయ సమర్థుఁ డెట్లగును. అగునిగాని జనార్దనరావుగారూ! ఈలేఖలో నుద హరింపఁబడిన "కమల" ఎవరు?

అదిమనమెట్లు తెలిసికొనగలము?

ప్రయత్నించినచో దెలిసికొనలేమా?

ఏమనిప్రయత్నింపగలము? ఆపేరువారెందరున్నారో? అదిగాక నదిచాల చుట్టుమార్గము. మిగులప్రయాస.

అట్లయినఁ దమయభిప్రాయ మేమి?

ఎందునిగురించి?

హంతకుని బట్టుటగురించి.

జనా—దానికభిప్రాయ మేమున్నది. ఆతనికిప్రతిద్వంద్వినై నిల చుటయే. అపరాధ పరిశోధకుని ప్రాణవాయువు లెప్పుడును హంతకుని యధీనము. కావుననిట్టి దుష్టాత్ముల నురికంబమున కప్పగించుటకై సదాబ్రయత్నము చేయుచుండ వలయును. నాప్రయత్నముచుండి నేనెన్నటికిని, తిరోహితుండనుగాను. ఒకానొకవేళ నేనుహంతకుని బాఱిబడిపోయినదో నాకుమా రుండగు పద్మనాభమును, నాయర్ధాంగియగు శారదయు, వా నిని బ్రాణములతో బోనియరు. మీయట్టివారు వానికి బాస టయైయుందురు. నాకాధైర్యమున్నది. కావుననే నేనికార్యమున కుందలయొగ్గితిని.

కేశ—అంతవఱకు రాకుండగనే హంతకుడు పట్టుబ డునుగాక. నాకుసెలవొసంగెదరా?

జనా—చిత్తము.

కేశవరావు వెడలిపోయెను. వెంటనేజనార్దనరావు లోని కరిగి శారదా! శారదా! యనిపిలచెను. వెంటనే శారదచేతి యందొక పత్రికతో బ్రవేశించి "మనోహరా! ఏలపిలచితిరి" అనిప్రశ్నించెను.

జనా—ఏమిచేయుచుంటివి?

శార—పత్రిక జూచుచుంటిని.

జనా—ఏపత్రిక?

శార—వర్తకసరి.

జనా— దానియందేమేని విశేషములున్నవా?

శార—క్రొత్తవిశేషమేమియులేదు. హత్యావృత్తాంత మేజదువుచున్నాను.

జనా—మగల నీపునశ్చరణ మెందులకు?

శార—పునశ్చరణమువలననే ఫలముసిద్ధించునుగదా?

జనా—ఎట్టిఫలముసిద్ధించినది.

శార—తమరీపత్రికను సావధానముగా జూచితిరా?

జనా—లేదు. అందేమైన విశేషమున్నదా?

శార—ఉన్నదనియే యూహించుచున్నాను.

జనా—ఏమున్నది?

శార—ఒకానొకవేళనేను పొరబడి యుండవచ్చును. అదిక్షేపింపరుగదా।

జనా—అధిక్షేపించు టెందులకు? నీయభిప్రాయము మాత్రము వృథాయగునా?ఇదివరకెన్నిమారులు నాకుపాయం బులుజెప్పలేదు.ఎన్నిమారులు ఫలమీయలేదు. సందేహింపక జెప్పుము.

శార—నాసందేహమునకు గొంతయాధారము మా త్రమే యున్నదిజుడీ!

జనా—ఏమాత్రమాధారమున్నను జాలును. దానినా ధారముజేసుకొని మర్మభేద్యములగు రహస్యములనైన క్షణము లో గ్రహింపవచ్చును. త్వరితగతిం జెప్పుము.

శార—సూర్యనారాయణమూర్తిగారా దినమున నాఫీసునందేల బరుండిరి?

జనా—కచ్చేరీపనిఁజూచుకొనుటకై వెడలి పనికొంతవరకు ముగించికొని యచ్చటనే బరుండిరి. వారక్లేగ దారిపోర్టులో వ్రాసిరి. ఇదియేనా?

శార—అదిగో! అప్పుడె తాటాకులు గట్టుటకుపక్రమించితిరి. ఒక్కక్షణమాగుఁడు. నామనవిపూర్తిగా నాలకించిన పిమ్మట మీచిత్తమువచ్చినన్ని తాటాకులు గట్టవచ్చును. తందఱ జెందెదరేమి?

జనా—అటులయినఁ గానిమ్ము. "అనిచిఱుఁగవ్వుతో ననియెను."

శార—అగునుగాని నింకుప్రాణమును వధించుటకును, తచ్ఛీఘ్రమంటించుటకును, నదికాలుటకును, నెంతకాలముఁబట్టునని మీయభిప్రాయము.

జనా—ఎంతత్వరలో గావలయునన్న నంతత్వరలో ముగించవచ్చును. ధైర్యసాహసము లుండవలెను.

శార—ఖండించుట కనురెప్పపాటులో ముగింపవచ్చునుగాని శీఘ్రముదహింపఁ జేయుటకై దునిమిషములైనఁ గావలదా?

జనా—కావలయును.

శార—ఆవిషయమటుండుఁడు. తొలుత విషమెక్కించి తరువాత వధియింపఁ బడెననికదా! నైద్యునియభిప్రాయము.

జనా—అగును.

శార—అగునా? విషమెక్కించినపిమ్మటామె చచ్చినదా? లేక చైతన్యవిహీనమైనదా? విషము పనిచేయలేదా? ఇందు మీయభిప్రాయమేమి?

జనా—ఆవిషయము మనమెట్లు నిర్ధారణ పరుపఁగలము. చైతన్యవిహీనమై యుండుననియే నేనభిప్రాయపడుచున్నాను.

శార—అభిప్రాయమేగాదు. విషముకొంతగానున్న కొంతయైనఁ బనిచేసి తీరవలయును. ఆవిషమామెను చంపజాలక చైతన్యవిహీనగా నొనరింపగల్గెను. అందుకొఱకే యామె నాహంతకుఁడుతిరిగి వధింపవలసివచ్చినది. ఏమందురు.

జనా—అయి యుండవచ్చును. చెప్పను. చెప్పము.

శార—అట్లావిషమే బనిచేయకపోయినచో బలవంతముగా ఖండింపబడిన యామొండెమొక పావుగంటవరకుఁ గొట్టుకొనకుండునా?

జనా—కావునవిషము చైతన్యవిహీనఁగా జేయఁగలిఁగినదనినమాట.

శార—అగునా? చైన్యవిహీనమైన స్త్రీయార్తనాదమెట్లుజేసినది?

జనా—[ఇంచుకాలోచించి] ఆమెకప్పుడప్పుడే స్పృహవచ్చియుండును. అప్పుడేకంఠముపై గత్తిబడియుండును. వెంటనే కెవ్వున నార్చియుండును. ఇందసంగతమేమున్నది?



అయిదవ ప్రకరణము.

శార — పోలీసుయట్లనే యనుకొనుము. ఆర్తనాదమువినిన పిమ్మట తలుపు దెఱచుట కొంతటికిరెండు నిమిషములు పట్టును గదా? ఈ స్వల్పకాలములో వధించుటయు, నాశిరంబు దహన పఱచుటయు, నసంభవముగాదా? అదిగాక మంటలారిపోవుట కుంకూడ సిద్ధముగానున్నవట. అనంగానామంటలక్కడపదిపను నైదునిమిషములనుండి యుండవలయును. అగునా! కాదా?

జనా — ఓహో! ఇదియా నీయభిప్రాయము తగు, లంబడుచున్న శిరమార్తనాదము జేయుట సంభవమునియు. ఆర్తనాదము జేయుచున్న మనిషినిసంహరించి దహనపఱచుట కాస్వల్పకాలము చాలదనియునుగదా నీయనుమానము, అగు నునిజమే.

శార — ఆర్తనాదమువిని తలుపు దెఱచుకొని వచ్చున, ప్పటికే బలవంతముగా నిందుప్రాణమును వధించుటయు పత్తేదారులకుం జిక్కకుండ నుండుటకై వస్త్రంబుల సహితం బుగాం గాల్చివేయుటయు, నసంభవముగదా? ఇంకొక్కవిశే షము. పూర్తిగానరుకంబడిన శిరము క్రిందంబడుచున్నప్పుడే యా ర్తనాద మొనరించినదనుకొందము. అదివిని రెండు మూండు వందలగజములదూరములో వారుబిరబిరవచ్చుసరికా మొండె మును గోనెలోంగుక్కుటయు, వస్త్రంబులన్నియు దహనము గావించుటయు, శిరము సగముకాలుటయు, వెంటనే మంట లారిపోవుటయునుండునా? వారిచ్చిన రిపోర్టంతయు నసంవద్ధ ముగాలేదా?

జనా—అగునగును. సూర్యనారాయణమూర్తి యను మానింపఁ బడవలసినవాఁడే.

శార—అదియేనా యభిప్రాయము. అయనయిచ్చిన రిపోర్టునందే వారిదోషము విమర్శనా, పూర్వకముగా, నాలోచించువారలకుఁ బొడగట్టుచున్నది.

జనా—వ్రాతనుబట్టి యనుమానింపవలసినదే! గాని దోషియని నిరూపించుట కాధారముజాలదు. తగినంత యాధారము జిక్కనఁగాని నీవేహంతకుఁడవని నిరూపింపరాదు.

శార—అట్లనేకానిండు. ఈసందేహము నాధారముగా జేసుకొని హంతకాన్వేషణకై గండగుదు. తగినయాధారములప్పుడింకను దొరకఁగూడదా!

జనా—మనసందేహములే నిజమైనచో దొరకుట కభ్యంతరముండదు.

తరువాత జనార్దనుఁడు తానిదివఱ కాలోచించిన విధమంతయుఁ దెల్పి పూర్వోక్తసందర్భములగు నుత్తరములు రెండింటినిజూపి యిట్లనియెను.

జనా—ప్రియా! నీబుద్ధితీక్ష్ణతకే నెంతయుసంతసించితిని. కాని నీవనినట్లు సూర్యనారాయణమూర్తిగారుగాని, వారి యనుచరులుగాని హంతకులేయైనచో నాహత్యావృత్తాంతమంతయుఁ జేచేతలపోలీసువారికేల తెలియఁజేతురు? అదియునుంగాక ...ంచమైనను వెలుపులేక తమయాఫీసున కంతసామీప్యములో ...నే యింతదారుణహత్య నేలనొనరింతురు? పట్టుఁబడు

దమను భయమావంతయైననుండదా ? వారునిష్క
దయులుగావుననే, వారిహత్యలోభాగస్వాములుగారు గ
నున్నదున్నట్లుగాఁ బోలీసులకెఱింగించిరి. అయినసూర్యనారా
యణ గారింత యసందర్భముగా రిపోర్టునొసంగుట కేమికార
ణమందువేమో ? తెల్పుచుంటివినుము. దారుణమగు నీహ
త్యావృత్తాంతమంతయుఁగాంచి, భయపడి, యేమివారియనల
యునో దెలియకయెట్టులో బోలీసులకుఁ దెలియఁజేసినచోఁజా
లునని యూహించియే యుందురుగాని యింతవఱకు వచ్చునని
వారనుకొనుటకవకాశము లేదు. ఏమందువు ?

శార—నాస్వల్పబుద్ధికింకొకయూహ జనించుచున్నది.

జనా—ఏమది ?

శార—హత్యయొనర్చినవారు తారేగావుననే దానిపె
ద్దమనుజులనో లెఱిపోట్టిచ్చినయెడలనీహత్యాపరాధవిషయమైతె
మయందెంతమాత్రమితరులకనుమానము దయించుటకవకా
శము దయింపదనియుఁ బోలీసువారు తమపై నేరస్థాపనఁజేయు
టకనువగు మార్గము దొరకదనియు దలంచి, హత్యయొనరించి
రిపోర్టుఁగూడ తారేయొసంగియుందురు. అదియునుఁగాకహత్య
యొనరించిన వారువారే గాకున్న, తగినంతసావకాశముగావ
ధించి, శిరముదహనబరచి, వస్త్రంబులుగాల్చి, నానాభీభత్స
మును జేయుటకితరులకు సాధ్యమగునా ? ఇంతయేల ? ఆఫీసు
చౌకీదారులయినను మెలకువగానుండి యుందురుగదా ? అన్ని
వస్త్రంబులు గాల్పఁబడియుండ్నను, శిరస్సుదహనముగావింపఁబడి

...ఘూ్రిణేది్రియములకుఁ గమురువాసనమైనఁ దగు
...యుండునా ? చౌకీదారులార్త నాదమే వినినచోఁ దక్కుఁ
...కృత్యములకవకాశమేది? వీరికృత్యములన్నియువీరుసావధా
...ర్వేర్చుకొని కార్యాంతరమీ రిపోర్టునొసంగియుందు
...కవిషయము. విషముబనిచేసినచో యూర్తనాదముం
...మేగదా ? విషముబనిచేయకున్నచో నోటనుడ్డలుతప్పవు. ఎ
ట్లయిన నార్తనాదముమాత్రి మసత్యము.

జనా—సరియే. ఎట్లయిన నాతఁడను షూరింపఁబడవ
లసినవాఁడే. ఆవిషయమటుంచుము. ఆఫీసనకువచ్చిన యీ
యుత్తరములో "కమల" అను నామెపై క్రోధమున్నటులను,
ఆమెను సంహరింపవలసియున్నదనియును వ్రాసినాఁడు. ఇం
దుదహరింపఁబడిన "కమల" ఎవ్వతియో ? నీవేమైన గ్రహిం
చితివా ?

శార—ఇంతమహాపట్టణములో కేవలనామమాత్రిస
హాయంబున నామెను నిరూపించుట జాలకష్టము.

జనా—పాపమీకమల యెవ్వతెయో దెలిసినబాగుం
డును. లేకున్నచో నిష్కారణమీమెకూడ నాహుంతకునిబాలు
గావలసివచ్చును.

శార—అట్లయిన మనపద్మనాభమును నియోగించెద
ను. కష్టతరంగములలో మునిఁగిదేలుచున్న నాకమలయెవ్వతె
యోనాతఁడు గనిపెట్టఁగలఁడు.

జనా—పద్మనాభ మేడీ !.

వార—విశ్రాంతి మందిరమునకుఁ బోయినట్లు... ది. వా డురాగానే కమలాన్వేషణకై నియోగించితీరెదను.

ఆఱవ ప్రకరణము.

వృద్ధుఁడు.

సూర్యుడస్తాద్రినలంకరించు సమయ మాసన్నమైనది. ఇట్టి తరుణముననొకవృద్ధ బ్రాహ్మణుఁడు, నడవలేక, నడవలేక చేతనున్న కఱ్ఱనూతఁగాగొని యెట్టులో సంతపేట సమీపమునఁ గల వైద్యాలయము సమీపించెను. అచ్చటినుండి తనగమ్యస్థానమున కెట్లుబోవలయునో తెలియక యిటునటుఁజూచి మరల కొంచముముందునకు నడచియటనున్న దుకాణమునుజూచి, యక్కడనే యున్నయొక బల్లపైఁగూర్చుండి యొక్కనిట్టూర్పువిడచి యొక్కనిముషమూరకొని దుకాణదారు "నాయనా!" రామస్వామి యిల్లెక్కడ? అనియడిగెను.

దుకా—ఏరామస్వామిబాబూ!

వృద్ధు—అదేదొకచేరిలో చౌకీదారుఁడట, అరామస్వామి.

దుకా—ఓహో! అతఁడాండి! ఈ సందుగుండ వెడలినచో గుడిచేతిప్రక్క నెనిమిదవయిల్లు. తిన్నఁగా వెళ్ళండి బాబూ! అనిచెప్పెను.

మంచిదినాయనా ! మంచిదని యావృద్ధుఁడా సందు గుండ నడచి పోయి యెనిమిదవయింటి గుమ్మముకడ నిరువురు పురుషులు మాటలాడుచుండుటఁ గాంచి ,,నాయనలారా ! రామస్వామిగారి యిల్లిదియేనా ? అని అడిగెను.

ఒక—అగును.

వృద్ధు—[మెల్లగా నచ్చట గుమ్మముపైఁ జతికిలఁబడి] అయ్యో ! ఆయన లోపలనున్నారేమో ?

ఒక—అయ్యా ! నేనే రామస్వామిని. నాతో మీ కేమిపని ?

వృద్ధు— నాయనా ! నీవేనా రామస్వామివి. వెయ్యేడులువర్ధిల్లుము. తండ్రీ ! నీకొఱకై చాల శ్రమపడితిని. ముసలివాఁడను నడువలేను. గర్భశోకము భరింపలేను. తప్పనిసరి చేత రాలేకరాలేక వచ్చితిని. వచ్చినందులకు మీదర్శనమైనది. అనియొగర్చుచు నసియెను.

రామ—మీరెందులకు వచ్చితిరి ? మీరెవ్వరు ?

వృద్ధు—మాది దాసన్నపేట. ఈయూరిలో నాకుమారునకు దారావారియింటఁబని. నెలకిరువదిమైదురూపాయల నిచ్చెదరు. ఎట్లో దానితోనే కాపురము చేయుచున్నాము. మాయమ్మాయి యత్తవారూరు జామి. నాయల్లుఁడున్నాఁడే మీతోఁ జెప్పకపోవుటెందులకు ? దుష్టుఁడు. వ్యభిచారుఁడు.

రామ—నాకీ గొడవంతయు నెందులకు ?

వృద్ధు—కాదునాయనా ! దుఃఖముండబట్టక చెప్పు కొనుచున్నాను. మొన్న సోమవారమునాఁడు నాకూతునుఁ బట్టి నాయల్లుఁడు చావఁగొట్టినాఁడట. ఆదెబ్బలన్నియుఁదిని మానాన్నదగ్గఱకు వెడలిపోయెదనని దీపములఁబెట్టువేళ బయలుదేరి వచ్చినదఁట. ఇప్పటికింకా యింటికిజేరలేదు. ఏమియుఁ బాలుపోవకిట వచ్చితిని.

రామ—అయిన నే నేమి చేయఁగలను ?

వృద్ధు—సోమవారమునాఁటిరాత్రి మీయాఫీసునకు వెనుకనేదో స్త్రీహత్య జరిగినదటగాదా ?

రామ—అగును. జరిగిన !

వృద్ధు—ఆమె యేదియో యార్తనాదమొనరించినదట గాదా ?

రామ—మే మెఱుంగము.

వృద్ధు—అదిగాదునాయనా ! ఆయార్తనాదమేదియో నాకెరిగించితిరేని దానినిబట్టి నాముద్దుబిడ్డయగునో గాదో నిర్ణయించుకొందును. దయయుంచుము. తండ్రీ! ముసలివాఁడను. రక్షించుము.

రామ—మేము వినలేదంటే గాదయ్యా; నామాటబద్ధమైతే యీతని నడుగుము. ఈతఁడే నాతోడివాఁడు.

వృద్ధు—ఏమినాయనా ! నీవేనా యాతనితోడి చాక్షిదారుఁడవు. ఆర్తనాదమే లేదా ?

నారా—ఏమో మే మెఱుంగము. మాఓవరుసీయరు గారున్నూ, డలాయతు వెంకటస్వామియున్నూ, కచ్చేరీలో ననే యుండుటను వారి యనుమతిపై మేము బరుంటిమి. హాత్యా, హాత్యా, యని వెంకటస్వామియే మమ్ము లేపెను. అంతకంటె మాకేమియు దెలియదు. అని నారాయణసింగు జెప్పెను.

వృద్ధు—అయితే వెంకటస్వామిగారా యార్తనాదము వినియుందు రనుకొందును.

నారా—అతఁడే మమ్ము లేపెను. అందుచే వినియుందునని యే నాయభిప్రాయము. ఆతని నడగండి.

వృద్ధు—మంచిదినాయనా ! శ్రమయిచ్చితిని. పెద్దవాఁడను, క్షమించుము.

రామ—ఎంతమాట పెద్దలు, బ్రాహ్మణోత్తములు, అట్లనకండి; దండాలు.

వృద్ధు—పుత్రపౌత్రాభివృద్ధిగా నర్థిల్లుము నాయనా

ఏడవ ప్రకరణము.

గోవింద ప్రసాదు.

సూర్యోదయము గావచ్చినది. ఇట్టి తరుణమున నొక్క వైద్యుఁడొకబండిపై నెక్కి యేకులనమశ్శివాయ వీధివెంబ

డినరుగుచు నొకయింటి సమీపమునc దిగుటకుద్యమించుచుం డెను. అట్లు దిగుచుండcగా వానిచేతిలోని మందులసంచి క్రిం దcబడిపోయినది. ,,తొందరగాc బోవలయునని యెంతయు బలాcట బడుచుంటినో యంతకంతైనది." అని యనుకొ నుచు నామందులన్నియు నేఱికొనుచుండెను.

అంతలో నాయింటినుండి యొకవృద్ధవనిత ముగ్గుబుట్ట తో నీవలకువచ్చి యాతనిcగాంచి ,,ఏమిటిబాబూ" అని యడి గెను.

నామందులన్నియుc గ్రింద, బడిపోయినవి. తీసికొను చున్నాను.

స్త్రీ—మీరు వైద్యులాబాబూ ! సంతోషము. మీకు భూతవైద్యం తెలుసునాండి ?

వై—వైద్యముకంటె భూతవైద్యమే నాకెక్కువ తె లుసును. సాధారణముగా యిప్పుడిప్పుడువచ్చే సమస్తవ్యాధు లకును భూతమే కారణమని నాయభిప్రాయము. నెలదినముల క్రిందట పిచ్చికవెంకమ్మకు బాగుజేసినది నేనే.

స్త్రీ—అట్లనాబాబూ ! ప్రొద్దుటే యెవరిమొగము చూచితినోగాని మామంచిపుణ్యాం జేశానుబాబూ! మావాణ్ణి ,,దానింటపీనుగెళ్ళ" యేదెయ్యమో పీల్చిపిప్పిజేయుచున్నది. ఆహాcడా దారుణాజూసింది మొదలొక్కవరుసcగా జ్వరము పెట్టుకున్నాcడు. ఆచచ్చినముండ దెయ్యమై పట్టుకుందో యే మో తెలియను. లోపలకు దయచేసి మావాణ్ణికాస్తచూడండి.

బాబూ! ఏదవాళ్ళమయినను మీఋణముంచుకొనము లెండి. దయచేయండి బాబూ !

వై — నేనిప్పుడు జరుగురుగా గ్రామములోనికి బోవుచుంటిని. పదిగంటలకు వచ్చెదను.

స్త్రీ — రక్షించండిబాబూ ! రక్షించండి. ఎంతయో యాలస్యముగాదు. ఒక్కమారు మాచినచో రోగస్థితి మీకు దెలియును. దయయుంచి చూచి తగినమందిచ్చి వెళ్లుడు.

మారుమాటాడలేక మనవైద్యుడా ముదుసలివెంట లోనికిబోవుచు ‘‘అవ్వా ! భూతమెక్కడావేశించినదని నీయభిప్రాయము.

స్త్రీ — బాబూ! సోమవారంరాత్రి ఓవరుసీరుగారితో కచేరీకి వెళ్ళినాడండి. తెల్లవారులూ అక్కడే వున్నాడు. ఆరాత్రియొకస్త్రీని యెవరో జంపినాడట. ఆశవాన్ని వీళ్ళంతా చూశారట. అప్పటినుండి యిల్లాజ్వరము పెట్టుకున్నాడు.

ఇరువురును రోగిగదిలోనికి వచ్చిరి. వైద్యుడారోగిని బాగుగా బరిశీలించి యాసమీపముననున్న పీటపై గూర్చుండి:—

అవ్వా ! జ్వరమిప్పుడతి తీవ్రముగానున్నది. మామూలుజ్వరమింత తీవ్రస్థితిలో నుండదు. ఇది భూతావేశముగలిగిన జ్వరమే. జ్వరమంతరించుటకు మందును, భూతమునకు మారణహోమమును జేయవలసియున్నది. ఏమందువు ?

స్త్రీ—నాయనా! అనుటకేమున్నది. ముసలిదానను. వెనుకదిక్కులేనిదానను. నాకు బుత్రభిక్షపెట్టుడని వేడుకొనుచున్నాను. ఎట్లో యీతనిబాధ నివారణజేయుడు. కట్నమిచ్చుకొందును.

వైద్యు—ఈ జ్వరమెంతకాలమునుండి యున్నది?

స్త్రీ—అబ్బాయీ! చెప్పుము.

రోగి—సోమవారమునుండియే ప్రారంభము.

వై—అప్పటినుండియు నర్ధరాత్రింబవళ్ళు నామూర్తములకెందుకు బోయితిరి.

రోగి—అధికారి భయముచేత.

వై—జ్వరముగా నున్నదని తెలపకపోతివా?

రో—ఏమనునో యనియడుగలేదు.

వై—ఏమాత్రము నలతగా నున్నను రాత్రి మేలుకొనరాదు. వెడలక తప్పనిసరివచ్చినప్పుడక్కడనైన పరుండవలసినది.

రో—ఆఫీసరునకు గావలసిన కాగితము లందిచ్చుటకు చౌకీదారునుంచి నేను పరుంటిని.

స్త్రీ—అక్కడ మాత్రము నిద్ర యెక్కడిది బాబూ! ఆచుట్టు ప్రక్కలెవరో నరుకుకున్నారట. ఆగోలతో తెల్లారిపోయినది. మీరన్నట్లు నిద్రయుంటే యింకేమి?

వై—ఎవరో నరుకుకుంటే వీనికి నిద్ర లేకపోవుటయేమి?

రో—ఆఫీసులో మేము నలువురమే గదండియుంట. అందులో నేనున్నూ రెండవ డలాయతు నారాయణసింగు న్నూ పరుంటిమి.రాత్రి యొంటిగంటవేళ ,,హత్య,హత్య,, అని కేకలు వినఁబడినవట. దానితో కంగారుపడి మమ్ముఁ గూడ లేపివేసినారు.

వై—అయితే కొంతవరకు నిద్ర పట్టినది గదా?

రో—అయ్యో! సుమారు మూడుగంటలు లోడలు తెలియని నిద్దుర పట్టినది. లేచినతరువాత పెట్టెలోఁ జరిగిన దారుణహత్య చూచుటచే మరల నిద్రఁ బట్టినది కాదు.

వై—సరే. మీరు మాత్ర మనవసరముగా మాట లాడకండి. విశ్రాంతి తీసికొనుడు. ఇదిగో, నేను తొమ్మిది పొట్లము లిచ్చుచున్నాను. మిరియాల కషాయముతో ప్రతి మూడుగంటలకును దీసుకొనుడు. సాయంత్రి మైదుగంటలకు వచ్చి చూచెదను.అనిలేచెను.

స్త్రీ—బాబూ! భూతవైద్యముమా టేమిచెప్పినారు.

వై—అవ్వా! ఈమందులోనె దానికి,గూడనున్నది. శనివారముదయమున హోమముజేసెదను.

స్త్రీ—మీరేమి తీసుకొనెదరు?

వై—తరువాత జూచుకొనవచ్చును.

స్త్రీ—తమయిల్లెక్కడ?

వై—బొందిలీవీధిని—రాజాప్రసాదుగారి యింటిసమీపమున.

స్త్రీ—అట్లనా బాబూ! ఆయనను నేను బాగుగా నెఱుంగుదును. అవసరమైనచో వచ్చెదను. మీ రేమి బాబూ!

వై—గోవిందప్రసాదు.

అనివెడలుచుండఁగా వృద్ధస్త్రీ నమస్కారమాచరించి సెలవుగైకొని నిలచిపోయెను. వెంటనే యావైద్యుఁడీవలకు వచ్చి గుమ్మముదిగుచుండగా కటపటి సోపానముమీఁదపడి యున్న నొకకాగితముపై "జనార్దనా!" అనియుండుటగాంచి భద్రముగా దానిని దీసికొని బండినెక్కి నడచుటకాజ్ఞాపించి యాకాగితమేమియాయని పరిశీలించెను. అది యొకయుత్తరము. దానినిట్లు జదివెను.

జనార్దనా?

నీకెంతపిచ్చియున్నది. నావాక్యము సత్యములనినమ్మి నిష్కారణము జచ్చుటకొడంబడఁజేసిన నీయవివేకమునుఁగూర్చి మిక్కిలి చింతించుచున్నాను. పాపము:—తప్పిపోయిన నీకుమార్తెదొరికినదా! లేదా? వేంకటస్వామి రోగమే స్థితిలో నున్నది? నెత్తిచూడా? వారలకీ హత్యావృత్తాంతమేమియు దెలియదు. వారికడనేలకపటివై వర్తించెదవు. నన్నుఁబట్టుటకు రెండేమార్గములు. అవినీకిదివఱకే దెలిపితిని. అట్లొనర్పుము. లేదా? నోరుమూసుకొని పడియుండుము. అట్లొనరకుండవేని

యమగము(గునకును(బిమగులుబమునని హెచ్చరించు నీహి తాభిలాషి.

"హంతకుఁడు."

సెగాస్. ఈత(డెవ్వ(డో నన్నుమించిన సమర్థుఁడు. ఈ తడన్నంతపనియును(జేసితీరుప్రతిజ్ఞానిర్వహణాసక్తికి పరతంత్రుఁ డేయగును. కాదేని నాప్రయత్నము లీతనికెట్లుతెలిసినవి. ఈ త(డు నన్ను వెన్నంటియేయుండునని వ్రాసిన యంశమసత్యము గాదు. నే నతి నిగూఢముగా(బ్రయత్నము చేయుచున్ననులా భముంలేకుండనున్న దే? ఏమియాశ్చర్యము.—

కానిమ్ము. ఈయుత్తరముగూడ సూర్యనారాయణ మూర్తియే హంతకుఁడని నిరూపించుచున్నది. ఆచౌకీదారుల యెడలనేనెట్లు కపటినైమెలంగితినో వారుగూడ నాకడనట్లేకప టవర్తనులై యుండిరనుట సందియము లేదు. ఛద్మవేషములో నున్న నన్ను(బోల్చుకొనియు నేమియు నెఱుంగనట్లు నాకడవ ర్తించి, వెంటనేవారి యజమానికడ కఱిగి, సర్వవృత్తాంతమా తనికెఱింగించి యుందురు. మరలనన్నపమార్గమునకు(ద్రిప్ప(దల(చి వా(డీలేఖనంపి యుండును. అట్లయిన నేనిప్పుడునై ద్యా నిఁగా నియ్యేడకరుదెంతునని యెట్లనుకొన(గలిగెను? వేంకట స్వామికడకు బోవలసినది గాహా రేత్రో వజూపించిరిగదా? ఆత డుజబ్బుగానుండుటెఱింగినవా(డే గావున యాతని కడకేను వై ద్యునిగా(దప్పక వెడలువాడనని యూహించియుండును. లేకపీ రియింటికి తప్పకవచ్చెదనని నాకొఱకు నిరీక్షించియుండి నారా

కను గాంచినమైనను౦డవలెను. ఔరా! ఎంతసమర్థుఁడు. పత్రే దారులకు పాఠముజెప్పగలయంతటి నేర్పుగలవాఁడు. ఇట్టిచతురుఁడే బోలీసుకర్మచారియైనచో దినదినాభివృద్ధిగాంచుటకు సందియములేదు. చౌకీదారుల సంభాషణకును, వేంకటస్వామిను డివినదానికి జాలవ్యత్యాసమున్నది. వీరికీహత్యాసంబంధమేలే కయున్నచో నిట్లసందర్భముగా మాటలాడుట కేమికారణము. ఏమియుసందియములేదు. వీరేహంతకులు.

ఎనిమిదవ ప్రకరణము.



మబ్బులేనివాన

సుమారుతొమ్మిది గంటలుగావచ్చినది. తనకుపూర్వో ద్యోగియగు పెత్తవాసు దేవరావు గారితోమాటలాడవలయునని జనార్దనుఁడు వాసుదేవరావుగారి గృహంబున నిరీక్షించి యుండఁగా నింతలో వాసుదేవరావు గారును జనుదెంచిజనార్దను నిరాకకాశ్చర్యపడి నమస్కార మాచరించిన పిమ్మటయిట్లుప్రసంగించిరి.

వాసు—అయ్యా! విశేషములేమి?

జనా—క్రొత్తవిశేషము లేమియులేవు. మిమ్ముజూడవలయునని వచ్చితిని.

వాసు—హంతకుని వృత్తాంతమే మేని తెలిసనదా?

జనా—ఈహంతకుఁడు సామాన్యుఁడుగాఁడు. ఈతని బట్టుటంత సుగమ్యకుమైనది గాదు.

వాసు—అంతఘుటికుఁడా ?

జనా—ఉద్దండుఁడు. నేనెవ్వరితోనే యేవిషయమునుఁ గూర్చి యెంతరహస్యముగాఁ బ్రసంగించుచున్నను, నాతఁడే ల్లో వినుచుండును. ఆతఁడనవరతమునన్ను వెంటాఁడును. నా కాతఁడు కనబడఁడు.

వాసు—(చిఱునగవుతో) అట్లయిననింటియొద్దఁజల్లగాఁ గూర్చుండి పత్తేదారులకవమానముఁ గూర్పఁదలఁచితిరా ? అట్లూరకుండుట మనకవమానకరముగాదా ?

జనా—కాదామరి. అట్లేలయూరకుందును ? నలువురను సెబాసనులాగున నాతనిని బంధించి తీరెదను. అందులకే మీతో బ్రసంగింపఁదలఁచి వచ్చితిని.

వాసు—సెబాస్. మీదీక్షకేనెంతయు సంతసించితిని. తమరునాతో ప్రసంగింప వలసిన విషయమేది ?

జనా—మీకుంబలె నాకీగ్రామమింకను బరిచయము గాలేదు. అట్టియెడనీ యపరాధపరిశోధనము నాతలపైఁబడినది. ఈపట్టణంబున మీరెఱుంగని వారుండరు. కావున మిమ్మొ కొన్నివిషయములడుగ నలెను.

వాసు—నేనీగ్రామము వచ్చియాఱు మాసములేమైనది. నాకుమాత్రమీగ్రామ మంతయు బరిచయమైనదా ?

అయినను నేనెఱింగి నంతవఱకు దాచికొనక సర్వమెఱుంగఁజే యుదును. రహస్యముగాఁ దెలిసికొన వలసిన విషయ మేమైన నున్నచో బ్రయత్నించి తెలిసికొని మీకు తెల్పుదును,

జనా—చాలసంతోషము.

అనియిదివఱకు నడచిన వృత్తాంత మెల్లనెఱింగించి, తన యనుమాన మెఱింగించి వెంకటస్వామి గృహంబునుండితిరిగి వచ్చుచుండఁగా గుమ్మములో దొరకిన లేఖనుగుఱించియుఁ దెల్పియాలేఖ నాతనికి జూపించి ‚‚తనయనుమాన మమూలక మైనదా ?" అనిప్రశ్నించెను.

వాసు—నాకంతయు నగమ్యగోచరముగా నున్నది. మీరుచెప్పిన వన్నియు సహేతుకముగా నున్నవిగాని, వారే హంతకులైనచో మీకీలేఖ నింతత్వరలో వారందఁజేయుదురా? తమయెడనను మానము స్థిరపడునని వారూహించుకొనరా ? వారంతటి మూర్ఖులా ?

జనా—అట్లయిన మీయభిప్రాయ మేమి ?

వాసు—పైసంశయ మే నన్నుబాధించు చున్నది. మీ రుకూడ నాలోచింపుఁడు.

జనా—అటులయిన రెండవ కంటివాఁడెఱుంగని నార హస్యమాహంతకుని కెట్లు తెలిసిన దందురు ?

వాసు—అనుట కేమున్నది ? ఈప్రశ్న వారే హంతకుల ని నిరూపించుచున్నది.

జనా—పరస్పర విరుద్ధముగల రెండు సమస్యములలో క్క పద్దెములోని ముందుకెట్లు ?

వాసు—పూర్ణముగాఁజర్చించి వారేహంతకులని నిరూపించుట కష్టలేని యాధారములుండ వలయును.అవిసంగ్రహించుటకై బ్రియత్నింప వలయును. ఏవియోకొన్నియను మానములను బట్టుకొని వానిని జర్చింపకుండ కార్యాచరణకుగడంగు టపరాధబరి శోధకుని లక్షణమా ?

జనా—కానిగాని యిన్నియాధారము లున్నవి. ఇవి చాలవా ?

వాసు—ఎట్లుజాలును. మీరు జూపించెడి యాధారములన్నియు ఖండించుట కనువుగానున్నవి. ఖండించుట కవకాశములేని యాధారములొకటి రెండున్నను జాలును.

జనా—కానిండు. డి. పి. డబ్లియు ఓవరుసియరుగారగు సూర్యనారాయణమూర్తి గారెట్టిస్వభావము గలవారో మీరెఱుంగుదురా ?

వాసు—ఏమిచెప్పగలను ?

జనా—వ్యసనపరుఁడా ?

వాసు—అయ్యా ! మనమెఱుంగని విషయములనిదమిద్ధమని నిర్ణయించుట మనవంటివారికి బాడికాదు. ఏమందురు ?

జనా—మఁమేల నిర్ణయింప వలయును, వారెనిగుఱించిగార్యములోని పద్ధతియెట్లున్నదని యడిగితిని.

వాసు—లంచగొండియనియు, వ్యసనపరుఁడనియు కిం వదంతి. జనవాక్యమునకును, పత్రములకును, నెంతదూరము న్నదియో యెవ్వరు జెప్పగలరు ?

జనా—అయ్యా ! ఉద్యోగధర్మమును బట్టిమీరునూ కును మేమిమీకును సహాయమును దెంచినప్పుడుపకారమొన రించుకొనుట తప్పదు. అట్టియభిమానము మనలో మనకులే కున్న నిట్టిదుర్ఘట కార్యములు గట్టెక్కవు. కావున దయయుం చివారి విషయమై మీరెఱింగినదే మైననున్న నాకెఱింగింపుడు.

వాసు—నాకింకేమియు దెలియదు. ఇప్పుడుసెలవిచ్చి తిరిగావున నింకమీద బ్రియత్నించి తెలిసికొని యెప్పటికప్పుడె ఱుంగఁజేయుదును.

జనా—చిత్తము. ఇదిగో హంతకుఁడు వ్రాసినద్వితీ యలేఖలో "కమల" యనియొకవ్యక్తిని నిరూపించినాడు. ఈ మెయెవ్వరై యుండునని మీయభిప్రాయము ?

వాసు—నేనెఱుఁగను. నామమును బట్టినిజమగు వ్య క్తినిగని పెట్టుట కష్టమని నాయభిప్రాయము. ఇంతలోమున్న పూడి కేశవరావుగారరుదెంచియీయిరువురనుగాంచి నమస్కా రములాచరించి ప్రక్కనున్న యాసనముపైఁ గూర్చుండి:—

జనార్దనరావుగారూ? మేగృహంబున కరిగితిని. ఇక్క డకువచ్చితిరని వినివచ్చితిని. ఇప్పుడొకచిత్రమైనకేసు చెన్ను బట్ల సూరనారాయణమూర్తిగారిపై వచ్చినది. గౌరవనీయులై న వారిపై నిట్టినేరమెట్లువచ్చినదో నేనెఱుంగను.

జనా—[ఆత్రిముతో] అనేరస్వభావమెట్టిది.

కేశ—కొన్నిదొంగవస్తువులు వారకాంత కాతఁడిచ్చెనట.

జనా—ఈయంశము మీకెట్లుతెలిసినది?

కేశ—గజ్జల కనకరత్నమను వేశ్యయుఁ బొరుగింటివేశ్యయుఁ దగవులాడుచుండగా బొరుగింటివేశ్య క్రోధముతో ఓవరుసియరుగారు నీకుదొంగ వస్తువు లిచ్చుటయు, నీవుదాచు కొంటయు, బోలీసున కెరింగించి బొక్కలోనికి బంపకపోయిన నేనుబోగముదానిని గానన్నఁదట. ఈతగవులాట యాబీటుకాని స్టిబులు 198 నెంబరువాఁడువిని వారిద్దరను చార్జిచేసినాడు.

వాసు—పులిమీద పుట్రవచ్చినదే.

జనా—చార్జిషీటు వ్రాయించితిరా;

కేశ—అయినది.

జనా—మీరింకను తొందరపడకుఁడు. ఈవిషయము నాకుఁగూడ నుపకరించునట్లున్నది. నేనీదినముననే స్వయముగా వెడలి సమస్తమును దెలిసి కొందును. ఆచార్జిషీటునాకొక్కమాటొసంగుఁడు.

కేశ—ఇదిగో? అనియాకాగితమిచ్చెను.

జనార్దనుఁడా గాగితమునుగైకొని వారివద్ద సెలవుగైకొనివడివడి వెడలిపోయెను.

కేశ—పులిమీద పుట్రవచ్చెనంటిరేమి ?

వాసు—సూర్యనారాయణమూర్తియే హంతకుఁడై యుండునని మనజనార్దనుఁడను మానించుచున్నాఁడు. దానికి దితోడై నదిగాదా?

కేశ—అట్లనా? దీనిపర్యవసాన మెట్లుతేలునో చెప్పఁ జాలము.

వాసు—అగుటకేమున్నది. జనార్దనుఁడు తీక్ష్ణబుద్ధిగల వాఁడు.

తొమ్మిదవ ప్రకరణము.

వానలేని వరద

మధ్యాహ్న మొకటి రెండుగంటలమధ్యనెం 198రుగల రక్షకభటుని వెంటఁబెట్టుకొని జనార్దనుడు పణ్యవీధికరిగెను. గజ్జలకనకరత్న మిల్లిదియని భటుఁడు చెప్పగనే చిరపరిచితునివోలె జనార్ధనుఁడు బరబరలోనికిఁబోయెను. అట్లువచ్చుచున్న జనార్దనునిగాంచి కనకరత్నము పైటసవరించుచు యొయ్యారముగా రెండడుగులు నైచి"దండాలు. దయసేయండి. పంతులుగారికినేఁడు మాపైననుగ్రహము వచ్చినది, నిక్కముగానేఁడును దినము. నేనదృష్టవంతురాల" ననితనశయనాగారమునకు దోడ్కొనిపోయి యొకయూయలకుర్చీపైఁ గూర్చుండఁబెట్టెను. వెంటనేపైనవ్రేలాడఁగట్టిన బుట్టనుండి పూవులు జలజలరాలి

జనార్దనునిమీదఁబడినవి. జనార్దనుండెంతయో సంతోషించినట్లుచిఱునగవుబఱపి "ఈదినము మధ్యాహ్నమే పూర్ణాలంకతురాలవైతివేమి?" అనెను.

కన—సత్పురుషసందర్శనము కొఱకు

జనా—ఎవరాసత్పురుషుఁడు. వచ్చెనదా?

కన—ఔనది.

జనా—వచ్చినవారుండిరా? వెడలిరా?

కన—ఉండిరి.

జనా—ఎక్కడ?

కన—ఇక్కడనే.

జనా—ఎంతచమత్కారిణివే. ఆమువారిబొంకుగోడపెట్టినయట్లుండునందురుగదా? నీవుబొంకినసట్లులేదేమి?

కన—(విస్మయమభినయించుచు) నేనుబొంకితినా? ఏమనిబొంకితిని?

జనా—నారాకనీవెట్లు గ్రహించితివి?

కన—మీరు మీ భటునితో నరుదెంచుటచూచి యిక్కడకువచ్చెదరని భావించియలంకరించుకొంటిని. పణ్యవీథికేగినశృంగారపురుషు లరుదెంచినవో వానినాకర్షించుకొనవలయునని మేమలంకరించుకొనుచుందుము. ఇందబద్ధమేమున్నది?

జనా—నన్నుఁజూచి నీవలంకరించుకొంటిననుటనమ్మశక్యముగాలేదు. రెండునిమిషములలో నలంకారమంతయుఁ

బూర్తియగునా ? అదిగాక నేనియ్యెడకే వచ్చెదనని యెట్లను కొంటివి. ఏలబొంకెదవు ?

కన—అబ్బ ! మీదగ్గఱబద్ధమాడి నిగ్రహించుట చాలకష్టము. మీరు చాలఘట్టివారు. మాబంధుగులయింటికిభోజనమునకై నెడలి యింతకుబూర్వమే వచ్చితిని. ఇంతలో మీరు వచ్చితిరి.

జనా—అదిసరియైనమాట. కనకరత్నమా ! నీవుచన్నె యుండుదువా ?

కన—మీరాదుస్తులు పురరక్షకాధికారిగాఁ దెలియఁజేయుచుండ నెఱుంగకపోవుటేమి ?

జనా—నీవు కుశాగ్రబుద్ధిగలదానవు. నేనుపత్తేదారుఁడను.

కన—అట్లనా ! సంతోషము. తమరాకచే నాగృహము పావనమైనది. నాజన్మగూడ ధన్యవంతముగాఁ జేసికొనుటకు సెలవా ?

జనా—ఏమిచేయుదువు ?

కన—వీణవాయించెదను.

జనా—ఇప్పుడువలదు.

కన—ఎందుచేత ?

జనా—నాకుఁజాలతొందఱ పనులున్నవి. అంతకంటె తొందఱగా నీతో మాటలాడవలయునని వచ్చితిని.

వెంటనేతమలపాకులఁదెచ్చి సరిచేసిచిలుకలను జుట్టుచు ఇదిగో! చెక్కపొడి. తాంబూలమువేసికొనుము.

జనా—నాకిప్పుడేమియువలదు. ఇటఁగూర్చుండుము. నిన్ను రెండుప్రశ్నలడిగెదను.

కన—కూర్చుండుటెందులకులెండు. నిజముగా నాతో బ్రసంగింపవలయుననియే వచ్చితిరా?

జనా—అవును. ఏమట్లాశ్చర్యము బొందెదవు?

కన—పత్తేదారుబనికి నాతోఁబ్రసంగించు టెందులకా యని.

జనా—నీవు సూర్యనారాయణ మూర్తిగారినెఱుంగుదువా?

కన—ఎవరాయన? అనిదిగ్భ్రమతో ననినట్లనియెను.

జనా—అబ్బా! ఆయననే యెఱుంగవుగా! ఎంతనంగనాచివే. డి. పి. డబ్లియు ఓవరుసీయరుగానగు చెన్నుబొట్ల సూర్యనారాయణ మూర్తిగారినే యెఱుంగవా?

కన—అట్లుసెలవిండు. ఆపేరుగల వారెందఱోయుందురు. పేరునుబట్టి మనుష్యులనెట్లుతెలిసికొనగలము? ఉద్యోగధర్మము చెప్పుటచేతను, గృహనామము జెప్పుటచేతను తెలిసినది. ఎఱుంగుదును.

జన—మొన్నబుధవారము నాఁడాయన మీగృహంబునకువచ్చెనా?

కన—వారుచాల మర్యాదకుటుంబము లోనివారఁట, పేరువినుటయేగాని మనుష్యుని సరిగాయెఱుఁగను. అట్టియెడ వారేమి ? నాయింటికివచ్చుటయేమి ? అప్రతిష్ట.

జనా—అప్రతిష్టకేమున్నది. నీవుపడపుకత్తెయవు. ఆతఁడుపురుషుఁడు. వచ్చినరాకూడదా ?

కన—రాకూడకంటినా ? వారుమాత్రము నాయింటి కెన్నఁడురాలేదు.

జనా—అసత్యమాడెదవేమి ? చాలకాలమునుండి మీకిరువురకును స్నేహముగలదనియు, మొన్నమొన్న నాయనగారేమి యోవస్తువులునీకిచ్చినట్లును వదంతియున్నది. అవిదొంగ వస్తువులు. ఆవస్తువులీవలఁబారవేయుము. నీకపాయమురాకుండఁగాపాడెదను. ఇంకనులేదని వాదించితివా ప్రమాదమువచ్చును. నీయందునాకొకవిధమగు ననురాగము దయించుటచే నిట్లుజెప్పుచుంటిని. లేకున్ననిన్నీపాటికె పెడరెక్కలువిఱుచికట్టించి కారాగారగృహప్రవేశము జేయించి తరువాత వస్తువులవిషయమైప్రశ్నించియుందును. నిష్కారణము చెడకుము.

కనా—(కన్నీరుతుడిచికొనుచు) ఇదేమికర్మము. అబద్ధమెట్లాడవలయునో నేనెఱుఁగను. దిక్కుమాలిన కర్మమబద్ధమాడిక్రమ్మకొనలేను. ఆసంగతిముందుగానే తమరుకనిపెట్టితిం. అన్నియుదెలిసియు నన్నిట్లేడిపించినచో నేనేమనంగలదానను. పొరుగుపద్మాక్షి మాటలనాలకించి ప్రభువులునిప్పట్లు బాధించుటభావ్యమా ?

జనా—సూర్యనారాయణగారు బంధింపఁబడిరి. ఎఱుంగుదువా?

కన—ఉద్యోగధర్మము సరిగా నిర్వర్తింపకున్నచో బంధింపఁబడుట కాశ్చర్యమేమి?

జనా—అందులకుగాదు బంధింపఁబడుట. ఇట్లనుచు జెబులోని సంకెలలుదీసి బల్లపై నుంచెను.

కన—[సంకెలలనుజూచుచు] మఱెందులకు

జనా—ఎందులకైననేమి? తరువాతజెప్పెదను. నీమీద వారంటుపుట్టినది. ఎఱుంగుదువా?

కన—నామీదనా? వారంటా? పుట్టినదా? ఎందులకు? అనికన్నీరు కార్చుచుఁ అనియెను.

జనా—ముందేయేడ్చెద వెందులకు? నీవీదినమున నెవ్వరితోనైనఁ దగవులాడితివా?

కన—చిన్నతగవులాట పొరుగుపద్మాక్షితో నైనది.

జనా—ఆతగవులాఁటలో నీవస్తువులమాటవచ్చినదా? లేదా?

కన—అదిరెండుమూఁడులా మాటయేవన్నది. వేఁలుకుని, వేఁలుకుని యదియేయూరకుండు ననుకొంటిని. ఆముండనాకొంపనిట్లు ముంచినదా?

జనా—మిమ్ములనిరువురనుఁగూడ బీటురక్షకభటుఁడు నె 193 రు చార్జిచేశినాఁడు. నాతోనిజముచెప్పుదువేని యాచార్జితీయించి నీకుఁబ్రమాదములేకుండ గాపాడెదను. లేదం

టివా? నీకిదివరకున్న బిరుదుతోబాటు దొంగముండవని గూడ యనుపించుకొని రెండుమూడు సంవత్సరములు ఖయిదులో నుండవలయును. ఏమనెదవు?

కన.—కిట్టకది యట్లువ్రేలినదిగాని విూపాదంబులాన నాకేమియు దెలియదు.

జనా.—అట్టయిన నాప్రయాస్న మేమియులేదు. బంధింపంబడక పూర్వము సూర్యనారాయణమూర్తిగారు నీకన్నబింకములుజూపిరి. గలగలలాడుచు సంకెలలుదగులగానే రహస్యములన్నియు జలజలలాడుచు నీవలకువచ్చినవి.

కన.—వారేమనిరి? నాకిచ్చితినని జెప్పిరా?

జనా.—ఇదిగో! వారుజెప్పినదంతయు నీనోటుబుక్కులో వ్రాసికొనియున్నాను. నీవుజెప్పెడి వాక్యములు దానికనుగుణ్యములు గానుండునో నుండవో జూడవలయును. నీవు సుఖసుభంబుల నిజము వెలిబుచ్చనిచో—సంకెలలు దగిలించుట—శిరసాలకీడ్పించుట—నీచేతసర్వమును జెప్పించుట—పోలీసువారికి మిక్కిలిసులభము. నీమర్యాదనీవు గాపాడుకొందువో—పోగొట్టుకొందువో? నీయిష్టము.

కన.—విూరుపెట్టించిన బాధలనుబడజాలక వారేమియో జెప్పియుందురు? దానికనుగుణ్యముగానే జెప్పగలనా?

జనా.—సత్యము జెప్పవలసివచ్చినప్పు డనుగుణ్యముగా నెందుకుండదు. ఆయనజెప్పినవన్నియు సత్యములైనవి. ఇవిమాత్రమేల వ్యతిరేకముగానుండును?

కన—వారునాకెట్టివస్తువులును నీయకున్నను నిచ్చిరన వలయునా?

జనా—నిన్న సత్యమాడుమంటినా?

కన—అట్లేగాన్పించుచున్నది.

జనా—ఆ. ఏమంటివి?

అని క్రోధమతోఁబలికి వీధిలోనున్న రక్షకభటునిఁబిలచి "దీనికిసంకెలలు దగిలించి ఠాణాకుఁదోడ్కొనిపొమ్మ"ని యాజ్ఞాపించెను. భటుఁడాయాజ్ఞనుఁ బాలించుటకు సిద్ధముగానుండెను. కనకరత్నమిదిగాంచి బిగ్గరగానార్చి మూర్ఛిల్లినట్లయ్యెను. అదివిని దానితల్లియగు చంద్రముఖివచ్చి సంగతియంతయుఁ దెలిసికొనిఁ బిరబిరలోనికరిగి యొక కంటెయు,నొకదుద్దులజతయుఁదెచ్చి జనార్దనునికొసంగి, యాతనికాళ్ళపైఁబడి "బాబూ! రక్షించండి ఆడుముండలము. మమ్మేమిజేసినను మీయదియే భారము. ఇంతెందుకు. రక్షింతినని మీరనెడివఱకు మీపాదంబులు విడువన"ని గట్టిగఁబట్టుకొని వేడ్చెను.

జనార్దనుఁడా వస్తువులనుగైకొని రక్షకభటుని వీధిలోనికిఁబొమ్మని సంజ్ఞయొనరించి భటుఁడు వెడలగానే "లేమ్మ. నీకువచ్చినభయములేదు. అనియభయమొసంగెను. చంద్రముఖిలేచెను. కనకరత్నమును దేలియొక చోగొయ్యిబొమ్మవలె నిలువంబడెను.

జనా—ముసలీ! నీవెవ్వరు?

చంద్ర—బాబూ! „చంద్రముఖి”

జనా—మంచిది. ఓవరుసియరరు గారెంతకాలము నుండి మీయింటికి వచ్చుచున్నారు?

చంద్ర—సుమారైదారు మాసములనుండి.

జనా—ఇంతకాలమునుండియు, మీయింటికివచ్చుచు నీ రెండువస్తువులేనా యిచ్చినవి?

చంద్ర—నెల 1 కి పదిరూపాయీల జీతమిచ్చుచున్నారండి. ఈవస్తువులు చాలవని పోరుపెట్టుటచేత నొకపక్షముదినములలో నొకపట్టెడకూడ నొసంగెదమని సెలవిచ్చినారు.

జనా—ఈవస్తువులు దనకెట్లువచ్చెనని చెప్పెను. చంద్రముఖి జెప్పినదెల్ల వ్రాయుచునే బ్రశ్నించెను.

చంద్ర—నాకుమార్తెపోరు పడలేక కొంటిననియు—యేరికిఁజెప్పవలదనియుఁ జెప్పినారు.

జనా—తెలిసిననేమి ప్రమాదమని యడిగితివా?

చంద్ర—అడిగితిని.

జనా—ఏమనెను.

చంద్ర—క్రమక్రమముగా రహస్యము బయటఁబడి తనభార్యకుఁ దెలిసినచోఁ గోసిపెట్టుననియు, నాకారణమున దెలుపకుండుటయే మంచిదనియుఁ జెప్పిరి.

జనా—ఈవస్తువులు నీకూతురు ధరింపకుండుటకేమి కారణము?

పనా—వారితో స్నేహం బొనరిచిన కాంతల నింకేరి నైననెరుంగుదువా?


కన—ఎరుంగను.

జనా—వస్తువుల విషయమై నేనడిగి నప్పు డంతగత్తర చేసితివేల?

కన—ఏదియైనను సంపాదించు కొనుట కష్టము. పో గొట్టుకొను రనిమిషము. చేతికి దొరకినధన మూరకంబోవును గదాయను దుఃఖము నన్నిట్లు బ్రేరిలించినది. క్షమింపుము..

జనా—మంచిది. బుద్ధిగా మసలుకొని మీయన్న మును మీరుతినుండు. అనిలేచెను. ఆతండు వెడలిపోవునని తెలి సికొని కొంచెమునమీాపించి చిరునగవుతో ‹‹ మరలధర్మన భాగ్యమెప్పుడు" అనికనకరత్న మడిగెను.

‹‹దొంగవస్తువులు మరల నీయింటి కెప్పుడువచ్చునో యప్పుడు" అనిజనార్దనుండు వెడలిపోయెను.



పదియవ ప్రకరణము.

కాలసర్పమును నేనే !

భయమనునది యొకఘోరపిశాచము. ఆపిశాచమావ హించినచో మన సునిలకడయుండదు. ఏపనియుం దోపదు.

నిద్దురబట్టదు. ఆహారాదులపై విరక్తిభావము దయించును. నానాఁటికి మనుజుఁడు కృశించిపోవును. అట్టిపిశాచము నావలకుఁ బారఁదోలవలయునని ధీమంతుఁడు ప్రయత్నించును. ధీమంతులుగానివారాఘోరపిశాచమునకు లొంగిపోయి నిక్కువముగా భయమనునది మనహృదయ దౌర్బల్యరోగపిశాచమే. అట్టిదారుణహృద్రోగము రాకుండఁగనే నడచుకొనుటధీమంతుల లక్షణము. అట్టిరోగ మావహించినపిమ్మట దానిని బోఁగొట్టుకొనుటకై ప్రయత్నించుట మధ్యముల లక్షణము. అట్టిరోగమునకులొంగి కృంగిపోవు టధములలక్షణము.

ఇట్టిహృదయవిదారుణమగు భయరోగముచేఁ బీడింపఁబడుచు నొకపురుషుఁడు దానినిఁదరించు మార్గముఁగానక త్రొక్కుడుపడుచుఁ దనకచ్చేరీచావడిలోఁ గూర్చుండియుండెను. ఆతనిభయకారణమేమియో మనకుదెలియుటలేదు. ఆతనియెదుట వ్రాతబల్లపై నెన్నియోకాగితములున్నవి. అవియన్నియు నిట్టటుకదుపుచుండెను. ఆకాగితములపై నున్నచిన్న కాగితపుముక్కబలుమారు చూచుచుండెను. అట్లుచూచి, చూచి :ఏమిది ? దీనికర్థమేమి ? ఈయుకారణమిత్రుఁడెవ్వఁడు ?అనియనుకొని దానినేబలువిధముల బరిశీలించి చూచెను. ఇంకను నళ్లెజూచుచుండెను. ఇంతలోనొక క్రొత్తపురుషుఁడు తటాలునఁగచ్చేరీ చావడిలోనికివచ్చెను. ఆకాగితపుముక్కనే బరిశోధించుచున్న మనయువకుఁడీ వచ్చినవానిఁ జూడనేలేదు. వచ్చినపురుషుఁడు మాత్రమాతని స్థితిగతులన్నియుఁ బాగుగా

గనిపెట్టఁగలిగెను. మన యువకుండు తదేకదృష్టితో జూచుచు న్నకాగితపుముక్కపైకి దృష్టిసారించెను. అట్లొకటి రెండునిమి షములాముక్కనుఁజూచి ,,అయ్యా! నమస్కారమ''నెను. వెం టనేమనయువకుండు శిరమెత్తి వచ్చినవానినవలోకించి తత్తర ముతో నాకాగితమును దాచుటకై బ్రయత్నించుచు, కంపి తకంఠస్వరముతో ,,నమస్కారము. దయసేయుఁడు" అనియ నెను. వెంటనే మననూతనపురుషుఁ డావ్రాతబల్లకు సమీప ముగా ,,ఏమిచేయుచుంటిరి ?"

యువ—గృహసంబంధములగు లెక్కలను జూచుకొ నుచున్నాను.

పురు—నేఁడాఫీసునకుఁ బోలేదేమి ?

యువ—నేనుమూఁడు మాసములుసెలవుదీసికొని యు న్నాను.

పురుషుఁడాకాగితమును బూర్తిగాజూడవలయునని దృ క్కులావైపునకే బరపుచుండెను. యువకుఁడాకాగితమును దా చుటకై బ్రయత్నించుచు ,,ఈతఁడెవ్వఁడాయని యాలోచిం చుచుండెను.

పురు—అయ్యా! ఆకాగితముపై ,,కాలసర్పము" అని యున్నదే. అదేదియో జూపించెదరా ? అనియడిగెను.

యువ—తమరెవ్వరు ?

పురు—నేనుమీకుఁ బరిచితుఁడనే.

యువ—నేను మిమ్మెక్కడజూచితినో జ్ఞాపకముచాల ను. తమనామధేయము.

పురు—నన్నుమీరు చాలమారులు జూచితిరి. దాని కేమిగాని యాకాగితమును జూడనీయరా ?

యువ—అట్లుజూడనిచ్చుట కవకాశములేదు.

పురు—అట్లుజూడనీయక పోవుటవలన మీకుబ్రిమా దమువచ్చును. నేనుపోలీసుకర్మచారిని.

యువ—[స్ఫృహానభినయించి] ఓహోహో ! తమరు పోలీసుకర్మచారులా ? అట్టులయిన మీనామధేయము జనార్ద నరావుగారా ?

పురు—ఇంకనేమి నాయన్వయగోత్రములతో నేనన్నె ఱుంగుదురు. ఇప్పుడైన నాకాగితము జూడనిండు.

యువ—దీనితో మీకుసంబంధములేదు.

జనా—సూర్యనారాయమూర్తిగారూ ! సంబంధము న్నను లేకున్నను నేనుజూచుటవలన దప్పేమి ?

సూర్య—మీరువచ్చిన పనియేమి ?

జనా—నేను వచ్చినపనియా ? ఇట్లనుచు గాగితముల సందునన్న యాకాగితమును జరాలున నీవలకుదీసి యిట్లు చదివెను.

హెచ్చరిక. హెచ్చరిక. హెచ్చరిక.

భద్రము. కాలసర్పము నిన్నువెన్నంటితిరుగుచున్నది.

పట్టుబడియెదవు. పాపపొమ్ము. తరువాత చింతించిన లాభము లేదు.

అకారణమిత్రుడు.

వెంటనే యాకాగిత మాయువకులకొసంగి "తెలిసినది" "తెలిసినది" అని యనుకొని యిట్లనియె. అయ్యా ! నాకీకాగి తముతో సంబంధములేదు. మీరన్నదినిజమే. మీరువచ్చినప నియేమని ప్రశ్నించితిరి. నాటిహత్యవిషయమున మిమ్మొకటి రెండు ప్రశ్నలడుగవలెనని వచ్చితిని. అనెను.

సూర్య—నేనెఱింగినంతవఱకు రిపోర్టుండే వ్రాసియు న్నాను. అంతకంటెనా కెక్కువ తెలియదు.

జనా—ఆవిషయము లంతతృప్తికరముగాలేవు. అందు చేముఖస్తముగా సమస్తవిషయములునువినవలయుననివచ్చితిని.

సూర్య—అటులయిన మీకేవిషయమునం దృప్తిగాలే దోఁబ్రశ్నింపుడు.

జనా—ఆర్తనాదము వినంబడినదని రిపోర్టులో వ్రాసి తిరిగదా ? సుమారప్పటికెన్ని గంటలయియుండును ?

సూర్య—పదినిమిషములుదక్కువగా నొంటిగంట.

జనా—ఆర్తనాదము వినినతక్షణమే వెడలితిరా ? ఆల స్యమొనరించితిరా ?

సూర్య—వెంటనే చౌకీదారులను లేపిపరటిలోనికరిగి తిని. ఆదారుణపరిదర్శనమే మాకన్నులంబడినది.

జనా—ఆర్తనాదమెట్లువినబడినది ?

సూర్య—ఏదియో గోలగావినఁబడినది. వాక్యార్థమేమి యుస్ఫురింపలేదు.

జనా—ఆఫీసులో మీపనిమీరు నిర్వర్తించుకొనియింటికిరావలయుననుకొంటిరా ?

సూర్య—అగును.

జనా—అనుకొనినట్లులరాలేదు.

సూర్య—లెక్కలోగట్టి చిక్కొకటివచ్చినది. ప్రయత్నించి సరిచేయునప్పటికి ప్రొద్దుబోయినది. అందుచేరాలేకపోతిని.

జనా—మీరింటికిదిరిగి యెన్నిగంటలకుఁ బోవలయుననుకొంటిరి ?

సూర్య—పదిన్నర కక్కడ బయలుదేఱవలయుననుకొంటిని.

జనా—ఇచ్చటనెన్నిగంటలకు బయలుదేరిరి.

సూర్య—సుమారెనిమిదిగంటలకు ?

జనా—ఇచ్చటనుండి మీయాఫీసునకుఁ బోవుటకెంత కాలము బట్టును ?

సూర్య—సుమారరగంట.

జనా—ఒకగంటనడకలో వ్యర్థము. మార్గాయాసమునకొక పావుగంట. మిగిలినగంటంబావులో నెంతపనియగును.

ఆపనినింటియొద్దనేజేసుకొనినచో యాపోయినకాలముగూడఁగ లసివచ్చునే. ఇదిమీరాలోచించితిరా ?

సూర్య—ఆలోచించితిని. ఇంటియొద్దనైనచో బద్దక మువయించును. అప్పుడీమాత్రపుబనియుగాదు. అచ్చటనైన చో నిర్మలముగాఁ బనిచేసికొనవచ్చునుగదా ? యనివెడలితిని.

జనా—అయ్యా ! ఎంతపని మిగిలిపోయినది ?

సూర్య—విమువకుండఁగా రాత్రిమూఁడుగంటలచొ ప్పున బనిచేసినచో నొకవారములో బూర్తియగును.

జనా—ఎంతకాలమునుండి తమరట్లువెడలుచుండిరి ?

సూర్య—ఆరాత్రియేమొదలు.

జనా—మరుచటిరాత్రి యాఫీసునకుఁబోతిరా ?

సూర్య—లేదు.

జనా—ఎందుచేత ?

సూర్య—భయంకరమగు నాదారుణ హత్యకంఠ్ఠార గాంచుటచే భయపడిపోతిని.

జనా—అయ్యో ! అట్లయిన మిగిలినపని పూర్తికాలే దన్నమాట.

సూర్య—కాగితము లింటికిదెచ్చుకొని పనిఁబూర్తిచేసి తిని. కావుననే సెలవుదొరకినది.

జనా—అయ్యా ! ఇంటియొద్దప్రథమదినమున లేనిని ర్మలత్వము తరువాత నెట్లువచ్చినది ?

సూర్య—ఏమిచేయుమనెదరు ? ఆఫీసునకు బోవుటకు భయము. ఇంటియొద్దవాఁడియకతప్పనిసరి.

జనా—అయ్యా ! ఆకస్మికముగా నాదమొనరించున ప్పుడు ఖండించినచో యాపాఁణమెంతవఱకుఁ గ్రిందఁబడికొట్టుకొనును ?

సూర్య—పావుగంటవఱకా దేహముకొట్టుకొనును.

జనా—మీరార్తనాదమువిని పెరటిలోనికిబోవుట కెంత కాలముపట్టెను ?

సూర్య—అయిదునిమిషములు.

జనా—మీరుచూచునప్పటికి మొండెముకొట్టుకొను చున్నదా ?

సూర్య—లేదు.

జనా—బలవంతముగా ఖండించుటకును, వెంటనేయా శిరముపై బట్టలుంచి యంటించుటకును, పిమ్మటామంటలారి పోవుటకును నెంతకాలముగావలయును ?

సూర్య—అంటించుట కర్ధనిమిషముజాలును. ఆపైన నాధారమున్నంతవఱకుఁ గాలును.

జనా—అయ్యా— ! ఆమొండెమునకు విషమెక్కింప బడెనని వైద్యుఁడభిప్రాయమిచ్చెనుగదా ?

సూర్య—అగును.

జనా—అట్టివిషాక్తమగు నామెయెట్లార్తనాదమొనరిం చినది ?

సూర్య—నాకు తెలియదు.

జనా—వైద్యుని యభిప్రాయము కాదందురా ?

సూర—ఎట్లనఁగలను. ఆమె దేహములో విష మెక్కించి నసూదివిఱిగిన ముక్క దొరికినదిగాదా ?

జనా—అందుచేత నార్తనాద మబద్ధమగునా? కాదా ?

సూర్య—ఆర్తనాదము మాత్రమునిజము. అప్పుడే యామెకు క్రొంచెముస్పృహవచ్చినదేమో ?

జనా—కావచ్చును. మీరాఫీసులో నుండగాచాకిని ర్వర్తించుచున్న వారెవ్వరు ?

సూర్య—నేనుమెలకువగానున్నంతవఱకు భయములేదు గావున వారిరువురును బరుండిరి.

జనా—మీయాజ్ఞపైననేనా ?

సూర్య—అగును.

జనా—వెంకటస్వామియో ?

సూర్య—ఆతఁడు నాసమక్షముననే గూర్చుండెను.

జనా—ఆతఁడు నాఁడుమిమ్ము సెలవడిగెనా ?

సూర్య—లేదు.

జనా—జబ్బుగానున్నాఁడా ?

సూర్య—లేదు.

సూర్య—అయ్యా! మిమ్ముఁ బ్రశ్నింప వలసినదిక లేదు. ఈకాగితమేమిమో పరిశీలింపుము. అనిచార్జిషీటిచ్చెను.

సూర్యనారాయణమూర్తిగారా కాకితమును గైకొని సానుపూర్వికముగా జదివికొని గద్గదస్వరముతో;—ఏమియీ దారుణము. ఈగజ్జల కనకరత్న మెవ్వరు? ఈయొండమూరు పద్మాక్షి యెవ్వతె? వీరితగవు లాటయేమి? నేనీకనకరత్నమున కు వస్తువు లొసంగుటయేమి? యెవ్వరీ యసత్యకల్పనము జేసినారు.

జనా—స్వయంకృతాపరాధ మగుయీపాప ఫలమే యీరీతి పరిణమించినది. దీనివిషయమై యేమందురు?

సూర్య—నేనేమియు నెరుంగను.

జనా—ఎరుంగనని యనినంతమాత్రమున నీనేరమూ రకపోదు. గజ్జల కనకరత్నము నరెష్టు జేసితిని. ఆమెసాక్ష్య మంతయుఁ గైకొంటిని. పిమ్మటామె తల్లియొక్కయు, యొండమూరు పద్మాక్షియొక్కయు, సాక్ష్యములు బుచ్చుకొంటిని. మీరబద్ధమాడుటవలన లాభమేమి?

సూర్య—నేనబద్ధమాడుట లేదు.

జనా—ఈవస్తువుంబు చూచితిరా? అనివస్తువులు రెండు ను వారితబల్లపై నుంచెను.

సూర్య—నేనీవస్తువుల నెన్నడునుఁ జూచియుండలేదు.

జనా—మీ రెరుంగనన్నంత మాత్రమున లోకము నమ్మునను కొంటిరా? మీరే యీవస్తువు లొసంగినట్లా వేశ్య నుడువుట కేమి కారణము? వారట్లుతగవు లాడుట కేమికారణము? చేసినదోషము లేదనిన పోవునా? నిక్కమున కివి దొంగ

వస్తువులు గావు. నిష్కారణముగా బలవన్మరణమునకుఁ బాల్ప డినయాయువతి వస్తువులు. సూర్యనారాయణగారూ! మీకీ హత్యలో సంబంధమే లేకయున్నచో మీయూహీసునకు వెనుక నిట్టిఘోరకృత్యమున కవకాశమే లేదు. మీరు నలువు రాఫీ సునందుంటి మనుచున్నారు. మీపత్రికలో జరిగిన దారుణ మును జూడలే దనుచున్నారు. ఈమాటలెవ్వరైన నమ్మెదురా? మీసమాధాన మసందర్భముగ లేదా? ఆర్తనాదము వినగనే లేచి వెడలితి మనుచున్నారు. మీరు వెడలునంతలో నన్ని యుఁబూర్తియయి పోయెననుచున్నారు. వధింపఁబడుచుండగా వినఁబడని యార్తనాదము శిరము దహింపఁబడు చుండగా వినంబడినదా? ఎవ్వడయిన నీమాట నమ్మించునా? ఎంతవింత? మొండెమునుండి శిరము వేరుచేయంబడి దహనమగుచుండగా రక్షణకొరకా శిరమాక్రిందన మొఱరించినది గావలయునేమి? అప్పుడు మీరు మిక్కిలి జాలిగుండె గలవారుగావున రక్షింప వలయునని పరుగిడితిరి గావలయు. మెలకువగా నున్నప్పుడే మియు వినంబడక నిద్రించునప్పుడుమాత్రమే వినఁబడును గాబోలు. మీకు మెలకువగానున్నప్పుడు బధిరముండి, నిద్రించు నప్పుడది యంతరించు ననుకొందును. సెబాస్ ప్రపంచములో నిది క్రొత్తవింత. చౌకీదారులను, వేంకటస్వామిని, యిక్క డనురాక పూర్వమే గలిసి యీవిషయమై ముచ్చటించితిని. ఒకరు చెప్పినట్లింకొకరు చెప్పలేదు. మీరు చెప్పినదిగూడ సమం జసముగా లేదు. ఆర్తనాదమయిన సత్యము గావలయును.

వైద్యుని యభిప్రాయ మయిన నసత్యము గావలయును. రక్తములో విష ముండుటచేతను, దేహములో వితికిగిన విషసూది యుండుటచేతను, వైద్యుడు పొరపడె ననుట కవ కాశము లేదు. కాననార్తనాదమే యసత్యము. జరిగినయంశ ములు కప్పిపుచ్చి వేఱువిషయంబులు చెప్పఁదలంచుకొనినప్పు డొకటిగాకున్న నింకొకటియయిన నసత్యంబు రాకుండనుండు నా? కల్లబొల్లిమాటలు నాలుగుచెప్పి నన్ను సాగనంపవలయు ననియను కొంటివా? నీయీయుత్తరములోని భావ మెఱుంగ లేననుకొంటివా? నీమిత్రుఁ డెవ్వడో నారహస్యమును గని పెట్టియే నిన్నిట్లు హెచ్చరించినాడు. పాపము లాభములేక పోయినది. నిన్ను వెంటాడుచున్న యాకాలసర్పమును నేనే. తెలిసినదా?

పదునొకండవప్రకరణము.

———:o:———

పరిశోధనాఫలితము.

జనార్దనుఁడిదివరకే తగునేర్పాటులన్నియుఁ జేసియుండు టచేఁ దగుమనుజుల నైదారుగురను వెంటఁబెట్టుకొని నలువు రుపోలీసుభటులు ద్వారముదగ్గఱకునచ్చిరి. అట్లువచ్చినవారిని జనార్దనుఁడు లోనికిఁబిలచెను. ఏదియోవిపరీతము జరుగుచు

న్నదని చూడవచ్చిన జనములోనికిరాకుండునట్లు దలించుచు, దొలుతవచ్చినభటుండాద్వారముచెంతనే నిలువంబడిపోయెను.

జనార్దనుఁడా తగుమనుజులనెదుట తనయధికార చిహ్నముధరించి చెన్నుభొట్ల సూర్యనారాయణమూర్తిగారి యిల్లు బరిశోధించుటకై బొందినయధికారపత్రిమును మూర్తిగారికిఁ జూపి, యాతగుమనుజులనెదుటఁ బోలీసువారిచు స్తలన్నియు, దీయించి, వారికడనింకేమియు లేవని తగుమనుజులంగీకరించిన పిమ్మటానలువురును శోధనకై గడంగిరి. సూర్యాస్తమయమగుట కింకను రెండుగంటలకాలమున్నది. వంటజేసుకొనవలయునని తగుపత్రియత్నములో నున్నయన్నపూర్ణ [సూర్యనారయణమూర్తిభార్య] యీయట్టహాసమంతయు గాంచి మాటాడఁజాలక వారిచర్యలెల్లఁ దిలకించుటకు నేత్రములమాత్రి మొప్పగించి నొకచో నిలువబడిపోయెను. విస్త బ్రమై యుండెను. వికచవినీలేందీ వరసన్నిభంబులగు నామెవిశాల నయనములనుండి కన్నీరెడతెగక ప్రవహించుచుండెను.

సూర్యనారాయణగారికది స్వంతగృహముగాదు. అద్దె యిల్లు. వీరిభాగము మిక్కిలిచిన్నది. సామానుకూడ చాలతక్కువగానున్నది. అకారణమున బరిశోధనకారంభించిన గంటలోవంటయిల్లును సందలియటకునుగాక తక్కినవన్నియునైనవి. ఈయటుకపై ననేకమడివస్తువులన్నియు నున్నవి.

వెంటనే జనార్దనుఁడొక బాలకునిబిలచి పట్టుబట్టఁగట్టించి యటుకుపై కెక్కించుటకు బ్రియత్నించుచుండఁగా

మడివస్తువులన్నియు మండిపోయిననుసరియే. మాకుదాపురించిన యీపెనుముప్పు దప్పిపోయినచోఁ జాలును. ఆయటుకొక్కటియు నీపై బాలుఁడెందుకు శోధింపవలెను. మీవారినే శోధింపమనుఁడ"ని యన్నపూర్ణ యనియెను.

తగుమనుజులకా బాలునిఁజూపించి వారియనుమతిపై యాబాలుని యాయటుకుపై కెక్కించెను. వెంటనే సూర్యనారాయణమూర్తిగారుగూడ పట్టుబట్ట జుట్టబెట్టుకొనివచ్చి యాబాలుడందించు ప్రతివస్తువును గ్రిందఁబెట్టి జనార్దనునకుఁ జూపుచుండెను. అట్లొనంగుటలో నా బాలుఁడొక పల్లని కాగితములోఁ జుట్టబడిన యేదియోయొక పొట్లముగూడ నందిచ్చెను. క్రిందనుండి యందుకొనుచున్న సూర్యనారాయణగారది యందుకొని చటాలునవిప్పెను. దానినుండి యొకవస్తువు క్రిందఁబడెను. అందరును దిగ్భ్రమజెంది చూచుచుండిరి. అదియొక బంగరుపట్టెడ. దానియందింకను నేమున్నవియోయని విప్పి జూచిరి. పైకాగితము దీయుగనే దళసరితెల్లకాగితమింకొకటి చుట్టఁబడియున్నది. అదియును దీసిచూడగనే శరీరములోనికి విషమెక్కించుట కనువగునొక సూదియుఁ మిక్కిలిపదునుగల కత్తియుఁగలవు. వారందఱా యాయుధములనుగాంచి నిస్తబ్ధులైపోయిరి. సూర్యనారాయణమూర్తి కొయ్యబొమ్మవలె గోడనానుకొని పోయెను.

* * * * తరువాత వారందరునుఁ గచేరీచావడిలో నికరుదెంచిరి. అందరునుఁ గూర్చుండినపిమ్మట జనార్దనుఁడా


కాగితములరెండింటిని బాగుగాబరిశీలించి విషచ్ఛురికయు, కత్తియుఁగూడ బరిశీలించి, పట్టెడఁగూడ బరీక్షించి యిట్లని యెను.

ఆర్యులారా! ఈకాగితపుపొట్లమును మీరందరును జూచియున్నారు. ఇదిగోదీనిపైనిజుట్టినపల్లనికాగితము కార్బను కాగితము. దీనినివెలుతురులో బరిశీలింపుఁడు. దీనిపైయక్షరములు స్పష్టముగా గన్పడుచున్నవి. డి. పి. డబ్లియుఆఫీసు విజయనగరముఅనియు, సీగాప్రమమున కుత్తరభాగమునఁ బురరక్షకభటుల కొంటకిల్లు గట్టువిషయంబులను గూర్చిదొరతనమువారికివ్రాసిన విజ్ఞాపనలోని కొంతిభాగముచుఁ గాన్పించుచున్నది. ఈకాగితమొకటి రెండుమారులకంటె నెక్కువమారు లుపయోగింపనందున నిందులోనియక్షరములు గొంచము గొంచముదెలియుచున్నవి. తరువాత నీతెల్లకాగితమును జూడుడు. దీనిలో హిందూదేశపు దొరతనమువారు (Governament of India) అని యున్నది. ఇట్టికాగితములు దొరతనమువారికచేరీలయందుమాత్రమే లభించును. ఇట్టివిసామాన్యుల చెంతనుండుటకు వలనుగాదు.

తరువాత నీపట్టెడజూడుడు. ఇదియునీహాత్యకు సంబంధించినదై యుండును. అగునుగజ్జలకనకరత్నము తల్లిజెప్పుటలో నొకపక్షముదినములు గడువగనే పట్టెడయొకటొసంగెదనని వాగ్దానముజేసినట్లు చెప్పినది. ఇదిగో! ఆవిషయమే యీనాది

నచర్యపుస్తకములో వ్రాసితిని జూడుడని యందఱకుజూపిమర లనిట్లనియె.

వైద్యుఁడు విషమెక్కించుచుండగా నావిషచ్ఛురికవిరిగి పోయినదనిగదా స్థిరపరచెను. ఈవిషచ్ఛురికజూడుడు. విరిగియున్నది. ఇదిగో విరిగినముక్క నాయొద్దనేయున్నదిజూడుడు. అదియునిదియుకలిపినచో స్వరూపమేర్పడుచున్నదనిచూపి మరల నిట్లనియెను. అట్టెక్కినవిషము బనిచేయకపోవుటచేత నేగత్తి నుపయోగించి యుండునని వైద్యుఁడభిప్రాయబడెనుగదా? ఇదిగో యిదియే యాకత్తి. అటులగాదేని యీరెండునురక్తాక్తములై యుండుటకేమి కారణము? ఇన్నికారణములను సహేతుకముగా గానఁబడుచుండుటచేత నిప్పుడీసూర్యనారాయణ మూర్తిగారిని దొరతనమువారి పేరనిర్బంధించుచున్నాను. ఇదిగో యాజ్ఞాపత్రము. [వారంటు] అని యాకాగితమునుఁ జూపిశృంఖలాబద్ధునిఁగావింపుమని భటునకాజ్ఞాపించెను. సూర్యనారాయణమూర్తిగారు పట్టువస్త్రమును విడచిమామూలు బట్టకట్టగనే భటుడాయనను శృంఖలాబద్ధునిగావించెను. అప్పుడుజనార్దనుఁడా విషయంబులన్నియు నొకకాగితముపై వ్రాసితగుమనుజులచే సంతకముజేయించుకొని, సూర్యనారాయణమూర్తితో ఠాణాకుఁబోయెను.



——:o:——

అన్నపూర్ణ

పోలీసువారట్లు భర్తకరదండములు వైచి దీసికొనిపోయినతోడనే కెవ్వునఁనార్చి యచ్చోటనే యన్నపూర్ణ చైతన్యవిహీనయై పడిపోయెను. ఇంతవఱకును బరపురుషులుండుట చేరానోడిన యిరుఁగుపొరుఁగమ్మలక్కలులోనఁ బ్రవేశించి యామెదుస్థితికెంతయో వగచియామెను సేదఁదేర్చిరి. అన్నపూర్ణమూర్ఛనుండిలేచి తనకుఁదాపురించన యీపెనుముప్పునుఁగూర్చియు, భర్తయొక్కగుణములను గూర్చియు, దలఁబోయుచు, గంటికిని మంటికిని నేకధారగా నేడ్చుచుండెను. చూడవచ్చిన వారెన్నెన్నియోవిధముల నోదార్చిరి. కానిదుఃఖప్రవాహమాగునా? ఊరకుండుమని బోధించుట సులభముగానియూరకుండుట కష్టముగాదా? అన్నపూర్ణయట్లేడ్చియేడ్చి చటాలున లేచి, సుభ్రమైన వస్త్రమునుధరించి వీధిలోనికివచ్చెను. తనకువచ్చిన యాపదకుంభయపడి యేమైనను కార్యమొనరించునేమోయని వచ్చినవారందఱును నామెకూడ వీధిలోనికరుదెంచిరి. వెంటవచ్చిన హితురాండ్రగాంచి ,,అమ్మలారా! నాయిల్లుజూచుచుండుఁడు. నేనొకటిరెండుగంటలలోఁ దిరిగి వచ్చెదను. దాసన్నపేటలో నాకొకవేలువిడిచిన బావగారున్నారు. వారున్యాయవాదులు. వారికడకరిగి యావద్వృత్తాంతమెఱింగించి న్యాయస్థానమున నాభర్తగారిపక్షమున వాదింప

ప్రార్థించి యొడంబరచి వచ్చెదను. కష్టములు ప్రాణికోటికి వచ్చునుగాని నిర్జీవులకు రావు. అట్టి కష్టములు చుట్టినపుడు వానిని దొలంగించుకొనుటయే ధర్మముగాని, వానిం దలంచికొని విచారించి వేఱుపని జేయుట న్యాయముగాదు. కావున నా యెడ మీరు సంశయింపవలసినపని లేదని బల్కుచు వీధితలుపు బిగించి తాళమువైచి యిప్పుడే వచ్చెదనని చివాలున వెడలిపోయెను.

సందుగొందులం బడి యన్నపూర్ణ నడచి, నడచి జనార్దనరావుగారి యింటికిం జని తలుపుం దట్టెను. వెంటనే శారద వచ్చి తలుపుం దెఱచి యెదుటనున్న క్రొత్త యువతిం గాంచి “అమ్మా! ఎవరు మీరని యడిగెను. అన్నపూర్ణయు దన్నెఱింగించుకొని యామెతో మాటలాడవలయుననియు, సమయమిమ్మనియు గోరెను.

అమ్మా! మావారిపై వచ్చిన నేరంబంతయు మీ భర్తగారు మీకెఱింగించియే యుందురు. నా ప్రారబ్ధముచే వారి యనుమానమునకుం దగినట్లు నిదర్శనములు గూడ మా యింటలభించినవి. కాని నిక్కముగా నా భర్త యిట్టి దారుణము కొడిగట్టినట్టి దుస్స్వభావుండు గాండు. ఈయన పరస్త్రీపరాన్ముఖుండు. అందున వేశ్యలనిన మొదలే గిట్టరు. విస్తారంబగు పని యున్నదనియు, బూర్తిగావించి మీ సెలవు మీరు పనొసంగింపుడనియు, పై యధికారులు సెలవొసంగుటచే నేఁటిరాత్రి యాఫీసునకుం బోయిరి. ఇది యొకదోషమా? పరుండినవెంటనే నిదురవచ్చుట స్వభావమా? రాత్రింబవళ్ళేకదీక్షతోం బనిచేసి, యలసిసొలసియున్న

ప్రాణికోటికి నిదురవచ్చుట కెంతసేపుగావలయును ? ఎంతనిదు రవచ్చినను జీవుచిటుకుమనినలేచెడి వారుండరా ? అట్లెందుకు లేచితివనునది యొకప్రశ్నయా ? పదితొందఱలోని యల్లరివిన కపోవుటొక దోషమా ? నిర్మలముగా నిద్దురబట్టినపుడు నిశ్శ బ్దముగా నున్నసమయమున వచ్చినయార్తనాదమేలవింటివని బలవంతమా ? ఈదారుణమెవ్వరో మాపై మోపఁదలచివ్రా సినయుత్తరముఁగాంచి మాపైననుమానింపఁదగునా ? అసత్య వర్తనమే ప్రాధాన్యముగాఁ గలవేశ్యసాక్ష్యమేపథ్యమా ? పైన కాసించి కొంపలకు కొంపలఁగూల్చు కొఱవిదయ్యంబగుసాధ నాంగనసాక్ష్యమేయాథార్థ్యమా ? కొంచమాలోచింపవలదా ? ఎవ్వరెటువంటివారలో యెంచవలదా ?

అమ్మా ! శవమెట్లార్చినదని ప్రశ్నించిరి. ఇదియసం భవమే. కానికొంచము విమర్శింపుడు. ఇట్టిదారుణకృత్యమున కుఁబాల్పడినవారివెంటఁ జచ్చుటకొడంబడి యేకాంతయును రాదు. అప్పటికో కానొక వేళనా మెకాహంతకులపై ననుమాన ముదయింప లేదందురేమో ? దానికిని సమాధానమిచ్చెదను. తెలిసియెవ్వతెయురాదుగదా ? అందుచే వైద్యుఁడభిప్రాయ మిచ్చినట్లువిషమెక్కించి చైతన్యవిహీనయైన పిమ్మటామెన య్యెడకుఁ దోడ్కొనిపోయియుందురు. అట్లయినయార్తనాదమ బద్ధమేగదా ? తెలియకవచ్చిన దనుకొందము. అట్లువచ్చిన వెంటనే దమనినిర్వర్తించుకొనుటకై వాడిఖడ్గముతో నొక్క మారుచక్కన నఱకితీరుదురుగాని విషమెక్కింపవలసినయగ

త్యములేదు. అప్పుడట్టివిషమెక్కించుటయే దటస్థించినచో నామెరకుణకొలక్కై యార్వకమూనదు. ఆయార్తనాదమునువిని మిక్కిలిసమీపములో గలవారయ్యెడకు వెళలునప్పటికన్ని పనులును బూర్తియగుటకవకాశములేదు. కావున నిందువలననేమి తేలినది ? ఆమెయెచ్చటనో విషప్రయోగమునఁ జైతన్యవిహీనమైనబిమ్మటియ్యెడకు తోడ్కొనిరాబడినదని దేలుచున్నదిగదా ? అట్లయిన నార్తనాదమెట్లువచ్చినది ? హంతకులేయార్చిరాయని యడుగవచ్చును ? హంతకులెన్నఁడును నార్తనాదమొనరింపరు. కానియార్తనాదము మాత్రమసత్యము. వినుఁడు.

ఆయాఫీసునకు వెనుకభాగమునఁగదా యీదారుణము జరిగినది. దీనికి ముందుభాగమున రాజబాట యున్నదిగదా? ఆబాటవెంట వచ్చెడివారినోఁ పోయెడివారినో, చోరులడ్డుకొని యుండవచ్చును. గ్రామమునకు మిక్కిలి సమీపములో నిట్లుచోరులు గొట్టుచుండిరిగావున సహాయమునకెవ్వరైన జనుదెంతురేమో యనెడి యాశచే వారార్చియుండవచ్చును. నిశ్శబ్దముగా నుండుటయార్తరవము వీరికి వినంబడియుండవచ్చును. ఆర్తారవము నిద్దురలో వినబడుటచే యేదిక్కునుండి వచ్చునదియో యెఱుంగరాక యొకప్రక్కనుండి పిలచిన,యింకొకప్రక్కనుండి పిలచినట్లగుట స్వాభావికముగాన పెరటివైపుననుండి వచ్చినదని భావించి పెరటిలోని కరిగియుందురు. ఇంతలో వీరియలుకుడుగాంచి యాసమీపమునున్న హంతకులు పాఁపోయియుందురు. ఇందేదియు ననందర్భములేదు. వీరి

యలుకుఁడుగాంచి వీధిలోని చోరులనుఁ బరుగువారియుం దురు. పెరటిలోని కరిగినవెంటనే గాన్పించిన మంటలఁగాంచి యింకను గృహముగియలేదనుకొని రక్షించుటకై బోయియుం దురు. ఎట్టయెదుట నీదారుణముండుటచే వీధిలోనింకొక దారుణముండి యుండునని వీరనుకొనక పోవచ్చును. ఇదిదోషము గాని, యన్యాయముగాని, యెంతమాత్రమును గాదు.

తమయాఫీసునకంత సామీప్యముగా నిట్టిదారుణవధ జరిగియుండుటచేతను, అర్ధరాత్రింబున నిట్టిభయంకర ప్రదర్శనము గాంచియుండుట చేతను, భయభ్రాంతులై తద్విషయము బురరక్షకుల కెఱుఁగఁజేయ వలయునని యేని—హృదయము చెదరియుంటచే నేమిప్రాయవలయునో సరిగానాలోచింపక యుందురు. తమయందు దోషము లేదు. గావున వారాలోచింపవలసిన యగత్యము లేకయుండును. అమ్మా! నేనేదియో సోదెజెప్పుచుంటినని భావింపకుము. అబలను. నిస్సహాయను. పరేంగిత జ్ఞానమిసుమంతయు లేనిదానను. పుట్టుదుఃఖములో నున్నదానను. నా వాక్యములను శ్రద్ధతో వినుము.

అమ్మా! నాభర్త హంతకుఁడని రక్తసిక్తంబగు ఖడ్గమును, విరిగిన పిడిచుఱికయు, బంగరుపట్టెడయు, దానికిజుట్టిన కాగితంబులును, వేశ్యలొసఁగిన సాక్ష్యంబులును, నిరూపించుచున్నవి. తల్లీ! బాగుగా నాలోచింపుము. హత్యయొనరించిన వాడెవ్వఁడైన హత్యకుపయోగించిన వస్తువులు భద్రముగా నింటఁదాచుకొను నిర్భాగ్యుఁడుండునా? ఎప్పటికైనఁ బ్ర

మాదంబువచ్చునని యూహింపఁడా! ఒకానొకవేళ మొదటిది నంబున ''కంగారుచే నట్లుంచెననుకొందము. తరువాత నైదా రుదినములు గడచినవే. వానినే తటాకంబునఁ బారవై చినఁజె ల్లదు? అట్లానర్పకుండుటకేమి హేతువ? అతినిపుణతతో బో లీసువారికి చిక్కకుండుటకై యొక్కగ్గిపుల్లతో వస్త్రంబులు ను, శిరంబును దహనపరచిన ప్రతిభాశాలియగు హంతకుఁడిట్టి స్వల్పవిషయంబున నప్రమత్తుఁడై యుండునా? అట్లుండున నుటసంభవముగాదా? ఒకానొకవేళ వానిబారవై వనిష్టంబు లేనివాఁడు వానిని శుభ్రముగా బాగుచేసుకొని, యానవాళ్లేమి యు లేకుండఁ జేసికొని బహిరంగముగా నుంచుకునుట గాని యిట్లురహస్యముగా నుంచుట కేమికారణము? పోలీసు వారరు దెంచి గృహపరిశోధనకుఁ గడంగిరచో దొరికిపోదు నేమోయ నియునుకొనడా? అదిగాక స్వర్ణచూళికయేనక్కడ బారవై చిన వాఁడీయినుప ముక్కలదాచుకొనునా? అపురూపంగు స్వర్ణ చూళికపై యభిమానము బరిశీలించుటను లభ్యంపగు నినుప ముక్కలపైనుండునా? విరిగిపోయిన విషచ్ఛురిక నేమిచేసికొ నవలయునని భద్రముగా దాచుకొనును. ఇది నమ్మనర్హమైన విషయమేనా? ఇంకవస్తువులు. తెచ్చిన వెంటనే రూపునుగాని యాకురాయితో వానిపైనున్న నామములను రాచివైచి బహి రంగమునకుఁ దోడ్కొనివచ్చునా? గజ్జలకనకరత్నముచుఁ దల్లి యుఁజెప్పిన యటులావస్తువులు మావారే యొసంగి రనుకొ నుము.

అట్లొసంగదలచుకొనినవారు వానినిరూపుమాపి క్రొత్తవస్తువులు జేయించి యిచ్చునుగాని, మజూరికి లోభించి ప్రాణములపైకిఁ దెచ్చుకొనుమూర్ఖుండుండునా? అమ్మా! ఈ విషయంబులన్నియు సంపుటీకరణమొనర్చిచూడుము. ఇట్టి యద్భుత సంఘటనమెట్లువచ్చినదో నేనుబ్రయత్నించి తెలుసుకొందును. అంతవఱకు నన్నురక్షింపుము. ఈమాటలను మీరు నవ్వవలదు. నావాక్యముల సత్యములని మీరనుకొనవలదు. నేనబద్ధమాడను. శుక్రనీతితో నాకునిమిత్తములేదు. ఈవిషయంబులన్నియు మీరుమీజీవితేశ్వరునకుఁ దెల్పినన్నను గ్రహింపుఁడు, తల్లీ! మానవతియగు యువతీమణియవస్థ మానవతికేగాని తదితరులకు తెలియదు. పతిలేనిసతి జీవితమువ్యర్థము. అమ్మా! నీవెఱుంగనదిలేదు. నాకాఱుమాసములు గడువిప్పించుటకు వారుసమర్థులు. ఆఱుమాసములు గడచునప్పటికి నానాథుఁడు నిర్దోషియని తగినసాక్ష్యముతో ఋజువుజేసికొందును. అమ్మా! నేనువచ్చి తడవైనది. నన్నురక్షించుభారము నీచేతిలోనున్నది. నాకుసెలవసంగుమని చివాలునలేచి సంధించివిడచిన బాణమువోలె చిప్పునవెడలిపోయెను. శారదనిర్ఘాంతపడిపోయెను.

———:o:———

పదమూడవ ప్రకరణము.



రజ్జు—సర్పభ్రాంతి.

శారదా! స్థితిగతులు, చాలసందిగ్ధావస్థలో నున్నవి. నేను నిశ్చయముగా తొందరపడి సూర్యనారాయణ మూర్తిని బంధించితిని. ఇంకాతనిని విడిపించుట గూడ కష్టము. హంతకుఁడు దొరకవలయును. ఈయనకు విడుదల గావలయును. అన్నపూర్ణకు ధైర్యముఁ జెప్పి వచ్చితిని. నిజముగా నామెవాగ్ధోరణికి నాశ్చర్యముగా నున్నది. ఆమె ఖండన మంతయు సమంజసముగా నున్నది. ఎంత సమంజసముగా నున్నమాత్ర మిప్పుడేమి చేయగలను. ఆమెకెవ్వరిపైనైనను మానము న్నదేమోయని యడిగితిని. శారదా! అప్పుడామె యేమి సమాధాన మిచ్చినదో వింటివా? ఆమెసమాధానమును విని నేను తల వాల్చుకొనవలసి వచ్చినది. స్త్రీయయిననేమి? చక్కని యాలోచనముతోఁ గూడిన సమాధాన మిచ్చినది.

అయ్యో! నేను మిూనవలె త్వరపడి యనుమాన మున్నవారినెల్ల బయటఁ బెట్టను. అది పత్తేదారుల లక్షణము గాదు. నాకనుమానముగా నున్నవారిపై నెల్ల నొకకన్నుంచి ప్రయత్నించి నిజస్థితి నెఱుంగునవరకు నేరినిఁ గూడ స్థిరపరుపఁ జాలనన్నది. నిజమే. యామె చెప్పినటుల నేను త్వరపడితిని. కాని యేమి చేయఁగలను. నాకు వచ్చిన సాక్ష్యమంతయు సూర్యనారాయణమూర్తిగారికి వ్యతిరేకముగానే వచ్చినది. బంధిం

పకతప్పనిసరివచ్చి బంధించితిని. ఇప్పుడన్నపూర్ణ నన్నడిగిన ప్రశ్నల కొక్కదానికిని సమాధాన మీయ లేక పోయితిని.

శార—ఇంకిప్పుడేమి చేయఁదలంచితిని.

జనా—చేయుట కేమున్నది. కమలవిషయ మన్నపూర్ణ కేమైనఁ దెలియునేమోయని యడిగితిని. ఆమెయు సావుగంటవఱకాలోచించి, యుత్తరములో వ్రాయబడిన వాక్యసందర్భమునుఁజూచి పెదవివిఱచి నాకీమెయెవ్వతియో తెలియదు. అన్నది. రేవువచ్చెదనని యామెతో నేననుసరికి మీరింకనిక్కడకురావలదు. అవసరమైనచో నేనేమీయింటికివచ్చి మాటలాడెదనని చెప్పినది. పిమ్మటయ్యెడనుండి చూళికావృత్తాంతమెఱుంగుటకై లింగరాజింటికి బోయితిని.

శార—వెళ్లలితిరా? పర్యవసానమేమి తెలియదు.

జనా—ఈ చూళికమాదిరి చూళిక జేయవలయునని కోరితిని. ఆతఁడెంతయో బ్రియత్నించి, మీరుమాతఁదీసి చూపిన చేయుదునవెను. దీనిమూతయాతనికి గూడరాలేదు. ఈచిక్కు విడదీయు వారెవరైనమందురా యనియడుగ కొన్నిపేరులును, వారుండుగ్రామములును, నిచ్చెను. ఇంకవారిదగ్గఱకుబోయి యీవిషయమై బ్రియత్నింపవలయును. ఇదిగో లింగరాజిచ్చిన పేరులు.

గున్నాబత్తుల భోగరాజు=పాతబొబ్బిలి.
లక్కరాజు రామబ్రహ్మము=చినగంజాము.
పెందుర్తి సోమలింగము=చోడవరము.

కడియాల బద్ధరాజు=కళింగపట్టణము.

వీరిలోఁగున్నా బత్తుల భోగరాజున్నూ, లక్కరాజు రామబ్రహ్మమున్నూ, గొప్పపనివాండ్రట. కావున తొలిదొల్త బొబ్బిలి వెళ్ళవలెననియున్నది.

శార—ఈప్రయాణమాతఁడే స్థిరపరచెనా?

జనా—లేదు. ఆతఁడుపేర్లు మాత్రమిచ్చెను. నేనేబొబ్బిలి వెడలవలయు ననుకొంటిని.

శార—అగునుగాని నన్నొకసందేహము బాధించుచున్న దేమికారణము?

జనా—ఏమది?

శార—అన్నపూర్ణ యిట్లువాదించుట కేమికారణము?

జనా—భర్తృనిష్కారణమపఖ్యాతిఁ పొలగుటయేగాక బలవన్మరణముపకుఁ బాల్పడవలసి వచ్చినప్పుడేమిచేయను. ఆమెన్యాయముగా వాదించినది. అదిసమంజసముగా నున్నది.

శారద—సమంజస మెక్కడకులెండు. హంతకుని యుత్తరముఁనుగాంచినపిమ్మట మీకునిశ్చయముగా మతిభ్రమణము గలిగినది. ముల్లోకకంటకులని ప్రసిద్ధిగన్న ద్వారపూడిదొంగలను బట్టుకొనునప్పుడున్న చాకచక్యమిప్పుడేది. అప్పుడుగూడ నింతకశ్రద్ధ వహించుటచేతనేగదా దొంగలనాయకుడు మాత్రము సకుటుంబముగాఁ బారిపోగలిగెను. ఇప్పుడును నశ్రద్ధయేనా? మావిమర్శనాచాతుర్య మెక్కడకుఁబోయినది. మీ

రుచాల చురుకుగానుండకుండిన నీహంతకుండు మనలను న
ట్టుంబెట్టి మానడు. నాకుదయించిన సంశయమువినుండు.

అన్నపూర్ణ వాక్యములు వినినపిమ్మట సూర్యనారా
మూర్తి నాటిరాత్రి యాఫీసుపనికే బోయినట్లుతోపదు. స్త్రీ
వాంఛతోం బోయియుండును. ఆతనిమరణమీమెకుం దెలిసి
యుండును. అప్పుడీమె యెవ్వరచేతనో యాకాంతను వధించి
యుండును. ఇంతటి వాగ్ధోరణిగలిగిన యువతియెంతకైనను
సమర్థురాలై యుండును. కావుననీమె వాక్యములంగూడనమ్ము
టకు వీలులేదు. సరిగదా తనచాతుర్యముంజూపి యీమహానే
రమెవ్వరిపైననో స్థిరపరచునని దోచుచున్నది. కనుక మనమా
మె విషయమునంగూడ శ్రద్ధతో నుండవలయును. ఇందులకేరి
నైనంగూఢచారి నామెకొఱకు నియమించుచున్నాము.

జనా—శారదా! నీవురజ్జుసర్పభ్రాంతిని జెందుచు
న్నావని తలంచెదను. అన్నపూర్ణవదనములో నట్టికృత్రిమ
మార్గమున్నట్లు బొడకట్టుటలేదు. ఆమెసాధుశీలయని యామె
వాక్యములవలనం బొడగట్టుచున్నది. నీవుచెప్పిన విషయంబులు
నాకంతతృప్తికరముగాలేవు. గానియామెపై నొకగూఢచారిని
నియమించుట మంచిదనియే నేంభిప్రాయపడుచున్నాను. యే
మందువా? తనభర్త హంతకుండుగాడని రుజువుచేసుకొనుటకని
యన్నదిగాదా? అందులకామె ప్రయత్నింపకమానునా? మా
నదు. అట్టిసందర్భమున నామెచేయు ప్రయత్నములను—దా
నికిఁదగిన ప్రతిఫలమును నెప్పటికప్పుడు మనకెఱింగించుటకు

క గూఢచారి తప్పకగావలయును. ఇందువలన మనయిరువురి యనుమానములలో నేదినిజమైనను మనకాతనివలన దెలియును. అప్పుడు హంతకుని బట్టుకొనుట మిక్కిలిసులభము. ఈవిషయంబున మనపద్మనాభమును నియమింపవలయునని యున్నది. ఆతనికార్యమునకు నియోగించి నేనీస్వర్ణకారులయొద్దకు బోనోదను. నాలుగైదు దినములలో దిరిగివచ్చెద. నంతవఱకు నీవుభద్రముగానుండుము. అనివెంటనే పద్మనాభమునుబిలచి యాతనికి చెప్పవలసిన సంగతులన్నియుఁజెప్పి అన్నపూర్ణగృహంబుజూపించెదనని దోడ్కొనిపోయి యాగృహముఁజూపించెను. పద్మనాభమీకార్య ముత్సాహముతోఁ జేయుదునని యొప్పుకొనెను. తరువాత జనార్దనుఁడు గృహమునకరుదెంచి భోజనాదికముల నిర్వర్తించి ప్రాతఃకాలముననే బొబ్బిలిపోవుటకు నిశ్చయించుకొని పరుండెను...............ఉదయముననే జనార్దనుఁడు వెడలెను.

పదునాలుగవ ప్రకరణము.



కథఅడ్డముగాదిరిగిపోయినది.

నేఁటి ప్రభాతకాలవర్ణనము జేయవలయునని మాకల మెంతయో యుబలాట బహుగున్నది. స్వర్ణకిరణజాలముల

యొక్క చాతుర్యమున కెంతయో సంతసించినది. వర్ణింపవల యునని యుత్సాహపడియు నేకారణముననో వెనుకంజవేసి నది. పాఠకమహాశయు లిదివఱకనేక గ్రంధరాజంబుల మిక్కిలిసొగసువర్ణనలఁగాంచి ముదమంది యుందురుగాన వారిమ కంబులకెక్కునట్లు వర్ణింపజాలనని శంకించినదో; లేకవిన్నటి యుదయముననే బొబ్బిలికరిగిన జనార్దనుని యుదంతమెఱుంగుటకై పాఠకులుదత్తర పడుచుందురనియోదలంచి, తద్వర్ణనము నకు స్వస్తివాచకమొసంగి, కధాకదనములోనికిఁ దిగినది గాని లేకున్నచో స్వభావసిద్ధమగు సూర్యోదయవర్ణన మొన రించియుండును.

ప్రభాతసమయంబుననే ముళ్ళపూడి కేశవరావరుదెంచి యామెతో. బ్రసంగింపవలయునని గోరనామెయునాతని కించుకదూరములో నిలువంబడి :: సోదరా? విశేషములేమైనఁ దెలిసినవా? అనియడిగెను.

కేశ—అమ్మా! మనముమిక్కిలి దుర్ఘటమగు వాక్యములో బ్రవేశించితిమి. ఇదమిద్ధమని నిర్ణయించుట కవకాశము లేమియు లేనికార్యములు జరిగిపోవుచున్నవి. ఈహంతకుని కనుచరులెంతమంది యుండిరో తెలియుటలేదు. తెలిసికొందమని బ్రయత్నించినను దగినయవకాశములు లేమియులేవు. హంతకుడని సూర్యనారాయణమూర్తిని బంధించితిమి. ఇప్పుడుమనయవస్థ బెదరింపఁబోయి బెదరినట్లయినది.

శార—ఏమది? అట్టియవస్థ యేమివచ్చినది?

కేశ—అమ్మా? చెప్పుటకు నోరాడకున్నది. హంతకు నియభిప్రాయమేమియో తెలియుటలేదు. ఉత్తరమెట్లువచ్చినదో? ఎప్పుడు వచ్చినదో? ఎఱుంగను. నేనులేచి చూచుకొనప్పటికి నాపక్కపైనొక కవరుగాన్పించినది. ఇదియేమియాయని చూచుదును. సోదరీ? ఏమిచెప్పుదును. గుండెబద్దలైనట్లయినది. వెంటనే నీతోనాలోచింప వలయునని వచ్చితిని. నీవుబుద్ధిమంతురాలవు. ఆయుత్తరమునుజూచి మతిఱచుకొనక ధైర్యమువహించి యేమిచేయవలయునో యాలోచింపుము.

శార—కష్టములువచ్చుట ప్రాణికోటికి సహజము. ఆకష్టములపాయములేని యుపాయముచే దొలంగించుకొనుట ధీమంతులలక్షణము. వుత్తరముజూచి విచారింపను. ఆయుత్తరమిటులుండెను. అనియడిగిపుచ్చుకొని యిట్లుచదివెను.

※ ※ ※ నోరుమూసుకొని పడియుండుమని నొక్కినొక్కిచెప్పితిని, వినక నీహత్యాపరాధకునిం బట్టుకొందుమనిప్రగల్భవాక్యములు బలికిన జనార్దనుడిప్పుడు మాచేజిక్కబందియై యున్నాడు. ఇట్టిపత్తేదారులు వేయిమందియైనను నాకు—కాదుకాదు—మాకులక్ష్యములేదు. కావుననే వానినీప్రపంచమునుండి సాగనంపదలంచియు, మరల నాయభిప్రాయమును నేనుమార్చుకొంటిని. అదియునుగాక మాయజమానుడీతనిని మన్నింపవలదని యాజ్ఞాపించెను. ఈమారు శారదాన్నపూర్ణలనొకరి కొకరూరడించుకొనుమని నియోగింపుడు. మీరీహంతకాన్వేష గోద్యోగముమండితి రోహంతుబుగందు. మీరిప్పు

డేమేమి చేయుచున్నదియు, చేయదలంచు కొనుచున్నదియు, నేనె ఱుంగుదును. ఎఱుంగఁగలను. నాకడపట్టి శక్తి కలదు. ఒక్కమాట:—

మీరిప్పుడేమి చేయఁదలంచిరో దెల్పనా? రిచ్చపడకుఁడు. పేత్రవాసుదేవరావు నీకార్యములోఁ బ్రవేశపెట్టదలంచిరి. కాని నిజముచెప్పనా? అదియు లాభకారికాదు. ఆతఁడు చిక్కనేనిప్రాణములు దక్కించుకొని పోవుననుమాట బద్ధము. నా వాక్యములను వినకుంటిరేనిమీకాపదలుతప్పవు. శారదకీవిషయంబు లన్నియుదెల్పుడు. ఆమెనుగూడనీవిషయమై బ్రయత్నింపవలదని నొక్కినొక్కి చెప్పెను. ఆమెయసాధ్యురాలు. ప్రాణంబులకుఁదెగించును. ఆమెయెంతటిదైన నీవిషయంబున మాత్రమసమర్థురాలు. ఆమెనోరుమూసికొని మూఁడుసంవత్సరములూరకున్నచో—అంతవఱకుఁబోలీసువారుఁ గూడ శారదతోఁబాటూరకొనినచో జనార్దనుని యప్పుడువిడచివైచెదను. లేదేనినేఁజెప్పవలసినదేమున్నదా? ఆమూఁడుసంవత్సరములును శారదకుభరణముగా సంవత్సరమునకు వేయిరూపాయిల నొసంగఁదలంచితిమి. చూచెదరావింత. పట్టెదరానన్ను మీకంతటిసమర్థతయేయున్న సంశిద్ధులై యుండుడు. వచ్చెడియాదివారమునాఁడు మధ్యాహ్నము నాల్గుగంటలపదునైదు నిమిషములకాసామాన్యశారదకు మాకుమిక్కిలి నమ్మకమైనవా

నిచే బంపించుకొంటిమి. అతఁడాసొమ్మాతకు నిశ్చయముగా నందఁజేయును. ఇదినిశ్చయము.

"హంతకమిత్రుఁడు."

ఇట్లున్న నాయుత్తరమొకటి, రెండుమారులుజదివికొని "సోదరా! ఈయుత్తరమును జూచుటవలన నాకొకసందియము దయించుచున్నది. ఎవ్వడో మనలో నున్నట్లుండ మనరహస్యము లాహంతకునకుఁ జెప్పుచున్నట్లున్నాఁడు. లేకున్న నిదియెట్లుసంభవించును. వాఁడెవ్వఁడో గనిపెట్టినగాని లాభములేదు.

కేశ—సోదరీ! నిశ్చయమెఱింగితివి. మనలోనున్నయా మిత్రద్రోహియెవ్వఁడో గ్రహించి యాతనినిబంధించువఱకు మనహంతకుఁడుచిక్కఁడు.

శార—హంతకుఁడో; హంతకునిమిత్రుఁడో; ఎవరైననేమి? ముందుమనమీరహస్యాచ్ఛేదనమాచరింపవలయును. అప్పుడావారికైప్రయత్నింపవలయును.


కేశ—అగును. ఈసంగతిమనకుఁ గుడిభుజమువలె బనిచేయుచున్న వాసుదేవరావుగారితో సంప్రదించి, యట్లుచేయుదము.

శార—అట్లుచేయుఁడు.

కేశ—అమ్మాయీ! నీభర్తకువచ్చిన భయమేమియు లేదు. ఎట్లయిననాతని యీఁగఁడగనిపెట్టి యాతనినీదోడితెచ్చెదము. నీవుమాత్రము నిష్కారణముగా బెంగపెట్టుకొనకుము. నేనువెడలెదనని కేశవరావు వెడలిపోయెను.

ఇంతవఱకుఁ గనుఁగొలకులమాటునఁ డాగియున్న కన్నీటిబిందువులాతఁడు వెడలెనేమోయని తొంగితొంగిచూచుచున్న వోయనునట్లొక్కటియే యీవలకురాదొడంగినవి. శారదాకన్నీటిబిందువులఁ దుడిచికొనుచు విచారించిన లాభములేదని మనమునకు ధైర్యముపదేశించుకొనియెను. కాని శోకదేవత తనకున్నబలమంతయుఁ జూపియొక్కగెంటుగెంటి శారదనుశయ్యపైఁబడవైచెను.


ప్రథమఖండము.



శ్రీ

సువర్ణచూళిక.

ద్వితీయఖండము.



మొదటిప్రకరణము.

మూఁడవపెండ్లిముచ్చట.

శ్రీరామ రామ. మూఁడుదినంబులనుండి ముద్దలేక మలమలమాడి పోవుచున్నాను. చేతనొక రాఁగిదమ్మిడి లేకుండ బోయె. ఆహాహా! లక్షాధికారినెంతలో భిక్షాధికారినై పోతిని. నాతృతీయ వివాహమెంతవఱకు వచ్చినది. అఱువది యేండ్లు గడచిన పిమ్మట పెండ్లికొడుకునై నందుల కీపాటి సౌఖ్యమైన ననుభవింపవలదా? తృతీయ వివాహంబొనరించు కొనుమని చెవినిల్లుఁగట్టుకొనిపోరిన బంధువుల మాటకుఁదలసూచిన పాప ఫలంబనుభవింపవలదా? యవ్వనం బంతయు జవ్వనులతో బాలొనరించి యంత్యదశ యందైనను దురీయాశ్రమ ప్రవేశ మొనరించి హాయిగా రామా! కృష్ణా!! యని జపంబొనరించు కొనుచు భవబంధ విమోచనుండగు నప్పరమేశ్వర భజనా

నందరసపాన మత్తచిత్తుండనై దినములు బుచ్చక యీదిక్కు
మాలిన వివాహంబేల యొనర్చుకొంటిని. సుతులు లేకున్న దు
ర్గతుల పాలంబడి పున్నామ నరక బాధలనుభవింపవలయు
ననియు, నీజాతకమునందు నీకు తృతీయవివాహ యోగమున్న
దనియు, నీకామె వలన సకలసౌఖ్యంబు లొనగూడుననియు,
వంశోద్ధారకులగు కుమారు లిరువురు దయింతురనియు, వారి
వలన నీవంశమున కధికవిఖ్యాతి గలుగుననియు బలుమారు
పలువురు జ్యోస్యులు నొక్కి వక్కాణించి, నన్నంధకార కూపం
బునఁ బడవైచి, నామెడలు విఱిచి ప్రతినిమిషంబును, నహర్ని
రాత్రింబులు లేక దీక్షతో బోధించిబోధించి, తుదకారు మాస
ముల కీదిక్కుమాలిన వివాహము నాకొనరించిరి.

షష్టిపూర్తియైనమాట మరచిపోయి, వారివాక్యముల
కుబ్బిపోయి, నిక్కువముగా నేను నవమన్మథుండను కొంటిని.
వీరెల్లరు నామేలుఁగోరియే యిట్లుపదేశించు చుండిరని దలంచి
యుత్సాహపడితిని. జ్యోస్యులు కేవల ధనాపేక్షతో నిట్లుజెప్పు
చుండిరని దలంపక మందమతినై నిక్కముగానే పద్రృష్టవంతుఁ
డనే యనుకొని చంకలెగురవైచితిని. నవనవాంగశోభితయై
కేవలము రతీదేవి కన్నమిన్నయగు భార్యతో సంసారంబొన
రించుచు, సుఖించెడి భాగ్యమ్మునాకుఁ గాఁగాఁగల్గుచున్నదని
యెంతయో గర్వించితిని. మోసపోయితిని. చెడితిని. వ్యర్థుండ
నైతిని. మందబుద్ధినై గర్జితింటిని.

ఈదిక్కుమాలిన పెండ్లికే యెనిమిదివేలు ఖర్చుపెట్టితిని. పెండ్లిజేసిన మంచిరాజు నారాయణమూర్తిగారికి పదునేనువంద లిచ్చితిని. పెండ్లియోగమున్నదని బల్కిన ప్రతిదైవజ్ఞునకును వెలలేని కానుక లర్పించితిని. గొప్పకై గొరిగించుకొంటిని. తడిగుడ్డలతో నాకంఠముం దఱుగుకొంటిని........... అక్కడా! ఎంతపనిజరిగినది? ....ముసలిముప్పునఁ బాపరోగమనినటుల నాకిప్పుడీ పెండ్లియెందుకని యనఁ జాలనైతిని. జవసత్త్వములుడిగినను జలజాక్షులపై మోహంబుడుగక యడుగిడఁజాలని ముసలిబడుగునయ్యు, ముప్పిరిగొని మదించిన నేనుగువలెనున్న మదవతినిఁ బెండ్లియాడఁ దలఁచిన నాచెడు బుద్ధిని నేను నిందించుకొనవలయును గాని బరుల నిందించిన నేమిలాభము? కుమారు లుదయింతురనియే సంతసించితినిగాని నవయౌవనులగు పెండ్లికుమారు లాతన్వంగిని నాకుదక్క నీ యరని దలంపఁజాలనైతిని. చిక్కిసగమై, కృశించి, శల్యావశిష్టుడనైయున్న నన్నుఁగాంచి యాబిబ్బోకవతి యేవగించుకొను నేమోయనియైన ననుకొనక నిల్లుచెడితిని. నాద్వితీయ భార్య పుత్రియైన భ్రమరాంబనే చక్కఁజేరదీసి పుట్టింటిభాగ్య మింతదానికిఁబెట్టి నేనింతఁదిని హాయిగా నాకాలముగడుపు కొనక నాచేతులతో నేనుస్వయముగా బలవంతముగా నా గొంతుక నేనుఁగోసుకొంటిని అయ్యయ్యో యెంతనిర్భాగ్యుండ నైపోతిని?

వలపుఁగొలుపుమాటలు కాకుండుటచే వలసినవస్తువు లడుగుటయే దడవుగాఁ జేయించియొసంగితినే. ఏమిలాభము ? ఉప్పులేనికూరవలె నీశృంగారమింత రసవిహీనమై యున్నదేమి నినన్నా చెడిపెయధిక్షేపించినప్పుడు నాపైప్రాణముపైకెగసిపోయినదే. వెన్నయప్పములను మూతికిఁగట్టినను దిగజాలనిచిన్న ధిక్షేపింపవలయునా ? ననుఁబోలుముసలి ముండకొడుకులుంబున ర్వివాహంబొనరించుకొనకుండ నహ్లాదర్శకముగా మూతిపైఁదన్నవలయునా ? నామగతనము మంటిగడ్డలపాలుఁగాను: “డాబుకొఱకు, దానినొక్కమాఱైన సంతోషపెట్టుటకొఱకు గాఢాలింగనంబొనరించుకొనబోదును ? ఊహూఁ, చేతులలో బలము దగ్గినప్పుడు కౌఁగిలికిబిగిపెట్టవచ్చును ? సకలాంగంబులును నురాగరసంబునఁ దడిసివిద్యుల్లతవోలెపరుగువారి తనతోలాఁడు చునాపైకిరాగ:— అనురాగరసంబుడిగిపోయినవాఁడనగుకతంబున శుష్కసంభాషణముల కాలముబుచ్చితిని. ఛీ! ఛీ! పంచదార చిలుకను నోటవేసినను జప్పరింపలేని వానికి మధుమేహారోగమున్నట్లేగదా ? కాగి చల్లారిన పాలఁజూచియు మృణ్మయపాత్రిజుట్టును ముమ్మాఱుప్రదక్షిణం బాచరించిపోయినది లక్కపిల్లియనుట కేమైనసందియమా ? నేనుమధుమేహారోగము గలాఁడనని దెలిసియు, లక్కపిల్లివంటివాఁడనని యెఱింగియు, ననురాగరసంచికిపోయిన వట్టిపాడుమాయివంటివాఁడనను న మ్మకముండియు, హాస్తపటుత్వము దగ్గినవాఁడనను జ్ఞానముండి

యు దురాత్ములమాయమాటల కుబ్బియూడవ పెండ్లికిసిద్ధపడి ననాయవివేకమును నేనునిందించుకొనుటుత్తమము.

నావయస్సుబూర్ణముగా నెఱింగియు గుమార్తెసౌఖ్యమునైననుదలపక "ముండయనుమాటయుఁగూడ దక్కునవెడి యాసతో నాకుబిడ్డనిచ్చుట కనుమతించినవారి ననవలయును. విధవమైనకూతురు వంటయింటిపంచను పైటఁజెంగునేవళిక్కగానమర్చుకొని, మోచేయినే తలగడగానమర్చుకొని, తనయ వస్త్రమువదలఁచుకొని లోలోపలనే గుళ్ళికుతమా "అలోక్ష్మగా!" యని యేడ్చుచుఁబండుకొన; సిగ్గుబిడియమునులేక, యుచ్చనీచంబులులేక, దయాంతఃకరుణలులేక కూతునమ్మినధనముతో గొప్పపందిరిపట్టిమంచముపై, యడుగునొకపీచుపరుపు, పైనరెండుదూదిపరుపులు, ఆపైనకలంకారుదుప్పటి, కాళ్ళవైపునదిండు, తలవైపున మొఖమల్ పట్టుతోగుట్టించిన రెండుబెకొట్టలు నమర్చుకొని, బరుండి, రెండవబిడ్డనెంతకమ్మెదమా యని యాలోచించుచు నాధనమేమిచేయుదమాయని యూహించుచు, తమకుకాగాని నిట్టిమైశ్వర్యము గలిగినదని యుప్పొంగుతల్లిదండ్రుల నేమిచేయవలయును ?........ .... తవ్విపాతరవేయవలదా ?—

ఓదిక్కుమాలిన ముసలిబడుగులారా! మీరుపునర్వివాహమునకనుమతింపకుండు. మనబోటి చవటదద్దమ్మలిట్లువివాహమాడుటచేతనే పరిపంచంబు నవ్యభిచారమురంత మంతమంతకుఁ బరిబలిపోవుచున్నది. వ్యభిచారమహార్ణవముచు బూడ్చ

వలయుననిన మనబోటిముసలిబఱుగులు, వివాహవాంఛమొద లంటవిడువవలయును. ‘‘బాబుకుఁబెండ్లియగునన్న సంతసమే గాని కన్నతల్లికిసవతివచ్చుననియెడి విచారమెఱుంగడ’’ న్నట్లు లమనముబెండ్లియాడుచుంటిమని కులుకుటయేగాని వ్యభిచార మునువృద్ధిసేయుదద్దమ్మలము మనమేయని తలంపకుండుటెంత యుశోచనీయము. ఎండమోడ్రికులుచిగిర్చినప్పుడు పోయినయౌ వనముమరలవచ్చును.

అయ్యయ్యో! ఇప్పుడు నాగతియేమి? ఇంతకును మూ లము నాభార్యయును, బిడ్డయును, నేమైపోయిరో యెఱుకపడ కుండ నున్నయది. ప్రాణపదంబుగాఁ బెంచుకొనిన నాభ్రమ రాంబ యేమైనదోగదా? ఈజన్మమున మరలనేనామెను జూ చుభాగ్యమున్నదో లేదోగదా? నాభావిదశ భగవంతుండె ట్లువ్రాసి యుంచెనోగదా?............

ఇట్లనుకొనుచు నొకవృద్ధుఁడొక యరుగుపై కూర్చుం డివిచారించు చుండెను. ఈతఁడిట్లు తనలోఁదాను విచారించు చుండఁగా నెవ్వరో గుమ్మమెక్కుచున్న ధ్వనివినుటచే మన ముసలివాని దుఃఖప్రవాహమున కంతరాయమువచ్చినది. అం తటాతఁడు తలనెత్తి గుమ్మమెక్కువానినిగాంచి:—

వృద్ధు—నాయనా? మనవీయూరేనా?

‘‘ప్రస్తుత మీయూరేనండి.’’

వృద్ధు—నీనామమెయ్యది!

‘‘పద్మనాభ మందురు.’’

వృద్ధు—ఇంటిపేరెయ్యది బాబూ!

పద్మ—బంధకవివారు.

వృద్ధు—అట్లనా? మీతండ్రిగారి పేరేమి?

పద్మ—జనార్దనరావుగారు.

వృద్ధు—నాయనా! నీవేనా వారిమొలకవు. మీయమ్మగారిపేరు శారదాంబగదా?

పద్మ—అగును. తమరుమమ్మెఱుంగుదురా? తమదేయూరు.

వృద్ధు—నాయనా! నీవునన్నెఱుంగుదువా? మీబసతెలియక చిక్కులుపడుచు నడువలేక ఇక్కడ చదికిలబడితిని. నన్ను మీయింటిదోడ్కొనిపొమ్ము. మీయమ్మగారికి నేనొకవేలువిడచిన మేనమామను.

పద్మ—అట్లనా? నమస్కారము. దయసేయుఁడు.

వెంటనే ముసలివానిని దోడ్కొని పద్మనాభము వెడలిపోయెను.



రెండవ ప్రకరణము.



కలగాదమ్మా! ప్రారబ్ధము.

* * * * శారదా! మాజనార్దనుఁడెచ్చట?

ఇట్లుప్రశ్నించిన యాతఁడేవృద్ధుఁడు. ఆతఁడేశారదకొకవేలువిడచినమేనమామ. ఆతడట్లడుగగనే యిదివఱకు నడచిన

వృత్తాంతమంతయు నెఱిగించి "మామయ్యా! నీవొక్కరుఁడవే వచ్చితివేమి?" అనియడిగెను. ఈవృద్ధునిపేరు మాధవరావు.

మాధ—అమ్మాయీ! నీకొకపెద్దకథ చెప్పవలసియున్నది. నాబ్రదుకు నవ్వెడివారికి నవ్వసంబును, దెప్పెడివారికిఁ దెప్పసంబునునైనది. నాతృతీయవివాహ మెఱుంగుదువుగదా?

మాధవరావిట్లనుటకుఁ గారణమేమున్నది. సుమారైదారుసంవత్సరములనుండి వీరికెవ్వరికిని రాకపోకలులేవు. సరిగదా యుత్తర ప్రత్యుత్తరములుగూడలేవు. మాధవరావు కాశీప్రయాణము దలపెట్టినపుడు కోటీశ్వరరావు (శారదతండ్రి) నాకుమార్తెయు, నల్లుడును, విజయనగరములో నున్నారు. అక్కడకుఁబోయి వారినిఁజూచి రావలసినదిగా, గోరెను. ఆకారణముననే నీతడిక్కడకువచ్చెను.

శార—ఆహా తెలియును.

మాధ—నాపెండ్లికను సంధానకర్త యెవ్వఁడో యెఱుఁగుదువుగదా?

శార—మంచిరాజు నారాయణమూర్తి యటకాదా?

మాధ—అమ్మా! అగునదుగును. ఆదుర్మార్గుఁడే నాకొంప తుదకీవిధముగా ముంచినాఁడు. అమ్మాయీ! పెండ్లియైనయాఱుమాసలకే వీరాయత్త కాపురమునకువచ్చినది. తరువాతనే నాలుగుమాసములలో సుఖముగాఁ గాలము వెళ్ళబుచ్చితిని. అక్కడనుండి నాకష్టదశలు ప్రారంభమైనది. ఆదిక్కుమాలిన నారాయణమూర్తిగాఁడుగూడ వైద్యుడను మిషమీ

దమాయూరువచ్చి కాపురమును బెట్టినాఁడు. ఆదినములలో నాకుబ్బురోగ మొకటి సంప్రాప్తించినది. మనదిదివఱకు జాల డబ్బుతిన్నవాఁడుగదా? ఆమాత్రపు మొగమాటముండదా యనుకొనియాముండకొడుకునే వైద్యునిగా బెట్టుకొంటిని. అమ్మాయీ! తరువాతఁ జెప్పవలసినదేమున్నది? గ్రామములో వదంతులు బయలుదేఱినవి. గ్రామములోని చిన్నపెద్దలందఱకును, దెలిసినను భార్య గుక్క దుర్వృత్తి భర్తకుమాత్రము దెలియదు. అట్టియెడ నిల్లుదాటి యెవ్వఁడునుఁ బైకి బోనియాదుశ్చారిణి దుర్వృత్తి యెట్లు తెలియును? అదిగాక పనిలేనప్పుడెల్లను మీయత్తనా చెంతనేయుండెడిది. మరియీదుర్వార్త యెట్లుబుట్టినదో నేనెఱుంగ. ఈగోలపుట్టువఱకును నారోగముకొంచెముకొంచెము పశమించుచుండెడిది. గోలప్రబలినది. గోలతో బాటు రోగమువృద్ధియైనది. మాభ్రమరాంబ యీసంగతిగని పెట్టి సవతితల్లిదగ్గఱలేనప్పుడు నాకెఱిఁగించినది. కానిభార్యపైగల మమకారమా వాక్యముల సమ్మనిచ్చినదిగాదు. రెండుమూఁడు మార్లట్లే నాబిడ్డప్రబోధించినది.

ఆమెవాక్యములను నేనునమ్మలేమసరిగదా? నాకన్నతల్లిపనరానిమాటలాడి నొవ్వఁజేసితిని. అమ్మాయీ! ఎందఱుపరమదౌర్భాగ్యులు నూతనభార్యపైగల మక్కువచే గన్నబిడ్డల నధోగతిపాలొనరించిరి. వారికెల్లరకిట్టిగతియే పట్టుగాక! ఇంతటనాభార్యకును సవతిబిడ్డకును నెడతెగనిపోరాట ముద్భవించినది. దానినత్తవారింటికి బంపివేయవలయునని దలంచితిని.

ఇంతలో నాయల్లుఁడు కాశీవెడలెనని దెలిసినది. అతఁడెవ్వరితోడను జెప్పకుండబోయెనట. నాకుగుండెకత్తెరవచ్చినది. నాబాధనేను బడలేక కృశించిపోవుచు దినములు లెక్కించుకొనుచున్ననేను వారి తగవులుదీర్పగలనా? ఇంతటనారోగ్యస్థితి యెక్కువైనది. మీయత్త నాజబ్బున కడ్డైర్యపడి దత్తతాధికారమొసంగుడని నిర్బంధించెను. అమ్మాయీ! ఒకమూలనారోగబాధ ఇంకొకమూల భార్యకూఁతుండ్రతగవులాట. వేఱొకమూల నాపుత్రికతనభర్త కాశికిపోయెననియును, సవతితల్లిపోరుభరింపలేకను, కన్నతండ్రి యేమైపోవునోయను విచారంతోడను, కృశించిపోవుచున్నదను విచారము. మరియొకమూల మీచిన్నత్త దత్తకార మొసంగుమని నిర్బంధించుట. తెల్లవారినదిమొదలు సాయంత్రమువఱకిదియేగోల. సాయంత్రమైనదిమొదలు తెల్లవారువఱకిదియేబెంగ. తల్లీ! ఇట్టితరుణంబున నాయవస్థయెట్లుండునో విచారించుము. మీయత్త పోరుపడలేక — భ్రమర దుఃఖముజూడలేక — ఒకనాఁడు "భ్రమరకంతములో జీవములుండగాదత్తతాధికారమీయ" నని నిష్కర్షగాఁజెప్పితిని. దీనితో మీయత్తవిజృంభించినది. పష్టిగసియలునుపోరే. ఆమహాత్మా డొక్కనాయిల్లేగాక కొన్నిగొంపలలో కూడనిల్చుచుండెనట. ఆకారణంబున గ్రామస్థులేకమైవానిని చానవచ్చిన గ్రామమునుండితరిమివైచిరి.

ఆతఁడా యూరువిడిచిన నాఁటినుండియు మీయత్త వేఱుభంగియయ్యెను. రుసరుసలు హెచ్చెను. క్రోష్టినిము ముసలి

బహుగుణనియు నింకేమియో క్రొత్తక్రొత్త పేరులం బెట్టి నన్నధిక్షే పించుచుండెడిది. నామాటవినుపించుకొనెడిదిగాదు. ఏమిచేయ గలను ? నేనింకొకవైద్యుని చెంతమందుబుచ్చుకొంటిని. క్రి మక్రిమముగా నారోగముపశమించినది. మంచిరక్తముజేరినది. ఇట్లుండగా వీధిలోనొకయల్లరిబయలుదేరినది, ఎవ్వఁడోముష్టి వాఁడొకయుత్తరము యత్తకిచ్చెనట. అదిభ్రమరచూచెనట. ఇంకెవ్వరెవ్వరోజూంచిరట. చూచినవారెల్ల నాముష్టివానిని నిర్బంధించియడుగగా నేనేమియు నెఱుఁగనని వాఁడనుటయు వీఁడామంచిరాజు నారాయణమూర్తిగాడి శిష్యుఁడనుననుమా నముమీఁద వానినిజావదన్నిపొమ్మనిరి. ఈవార్తనాకుఁదెలిసి మీయత్త నడిగితిని. తనదుష్టవర్తనము తననోటితోనొప్పుకొను వారుండరుగదా ?

ఇట్లుండ నోరుచుట్టుపెరొకలిపోటుచందంబున నాయ ల్లుఁడు కాశిలోమరణించినట్లొకలేఖవచ్చినది. అదిచూచిగోలు గోలునవేడ్చితిని. నాయవస్థకుఁదోడు నాకుమారికీకష్టము దాపు రించినది. దానియవస్థచూచి భరింపగలనా? దానితోనామతిపో యినది. తినుటయు నిద్రపోవుటయుదక్క తదన్యంబేమియులే దు. ఇట్లురెండుమాసములు గడచినవి. మీయత్తదుర్బుద్ధియం తకంతకతిశయించినది. స్థలముమార్పవలయునని యూహించి తిని. ఇట్లొకవారముదినములాలోచించి కాశీవెడలవలయునని నిశ్చయించితిని. నాబిడ్డకుఁదెల్పితిని. ఆమెయుదప్పకకాశీవెడ లుదమని నన్నుఁబ్రేరేపించినది. నాబిడ్డయునేనుజెప్పకొనఁగూ

డదుగాని దానింబోలు నుత్తమకాంతను నేనెందునుం జూచియెఱుంగను. వయోవృద్ధుండనగు నేను దుఃఖించిపోవుదునను భయంబున, దనదుఃఖమంతయు దిగమ్రింగి, లేనిసంతోషమును దెచ్చిపెట్టుకొని నాచెంతకరుదెంచి, ముద్దులొలుకుబలుకులతో నాకు వేదాంతోపదేశమొనరించెడిది. కాటికి కాళ్లు, జాపుకొని యున్ననేను మోక్షదేవతను గాళ్ళతో దన్నిదూరముగాం గెంటివైచి, కామదేవతకు వశ్యుండనై యింకసుఖపడవలయునని ముబలాటపడుచుండ—పదునైదేండ్లయినను లేక, ప్రపంచస్వభావమొక్కమారైనం జవిజూడక మున్నే ప్రపంచముపై విరక్తిం గల్గి నాకు జ్ఞానోపదేశమొనరించెడి నాబిడ్డను జూచి విచారింపవలయునో, సంతసింపవలయునో యెఱుంగని మందబుద్ధినైతిని. ఆహాహా! అట్టిసుజ్ఞానియగు బిడ్డనాకెట్లు దక్కును?—

అమ్మాయీ! నాభూములన్నియుం గూడ నొకరికిచ్చి నాయుత్తరమందినప్పుడా శిస్తుబంపునట్లేర్పాటుం గావించుకొని యొకశుభముహూర్తంబున నిల్లు విడచితిమి.

ఒక్కొక్కపుణ్యక్షేత్రముం జూచుకొనుచు, గ్రమ్మర బ్రయాణము సాగించుచు తుదకు బదిదినములక్రిందట సింహాచలము జేరితిమి. వచ్చిననాండు కొండకు బోలేదు. మఱునాండుదయమున మీయత్తకడ్డువచ్చినది. అందుచే మూడుదినంబు లాగవలసి వచ్చినది. ఆదినమున మీవదినయు నేనునుం గలసి కొండనెక్కి స్వామిదర్శనం బొనరించుకొని తిరిగివచ్చుచుండగా నొకదుష్టగ్రహము నాకంట్లబడియెను. అతండే నారాయణ

మూర్తి. వాఁడు మాకు ముందు చాలదూరమునడచుచుండె ను. ఆకారణంబున వాఁడు నన్నుఁ జూచెనో లేదో చెప్పఁజాల ను. మరునాఁడును మూఁడవనాఁడునుగూడ మేమిరువురమేఁ బోయితిమి. తెల్లవారినచో మీయత్త కుమారుఁనీళ్ళు. ఇంకే మున్నది? ఇట్లింతవరకునుఁ జెప్పనప్పటి కాముసలివాని కంఠ మురుద్ధమయ్యెను. కనులవెంట నొకటిరెండు కన్నీటిబొట్లు గూడ జాఱిక్రిందబడినది. అంతవఱకుఁజెప్పి యూరకుండుటచే ‘‘మామయ్యా! ఊరకుంటివేమి? తరువాతనేమి జరిగినదిచెప్పు’ మనియెను.

మాధ—అమ్మా! చెప్పుటకేమున్నది? ఏమిజరిగినదో నేనేరుంగను. నేనుకండ్లు తెఱచిజూచుసరికి నేనొక్కరుఁడనే పరుండియుంటిని. అని తలవాల్చి యూరకొనేను.

ఈవాక్యములనువిని శారదకొయ్యబారిపోయెను ఆమెకేమియు నర్థముగాలేదు. ఎట్టకేలకామె మెల్లగాశిరమెత్తి ‘‘మామయ్యా! ఇది యంతయుఁ గలయా?’’ అని ప్రశ్నించెను. మాధవరావుపొరలివచ్చుదుఃఖమాపుకొనలేక బిగ్గఱగా నొక్క మారేడ్చి కొంచ మూరడిలి........కలకాదమ్మా! ప్రార బ్ధము. అనియెను.

* * * పొరలిపొరలివచ్చు దుఃఖమంతయు నిగమిగ్రింగి మరల మాధవరావిట్లుజెప్పదొడగెను. అమ్మాయీ! అదికలయేయైనచో నాకీవిచారమేమిటికి? ఉదయమున నేను లేచి చూచుకొనుసరి కెవ్వరునులేరు. వారకొఱకై గ్రామంబంతయు వెదకితిని.

లాభములేకపోయినది. పిమ్మటాగదినంతయు, బరిశీలించితిని. ఏమున్నది? డొల్లపెట్టెలుమాత్రముండెను. ఏమిచేయుటకును బాలుపోయినది గాదు. దుశ్చారిణియనుకొన్న భార్యయులేదు. సుగుణరాశియనుకొనిన కూతురునులేదు. తలగొట్టుకేడ్చితిని. ఓదార్చుదిక్కైనను లేదు. చేతనొక్కరాగిపైసయైనలేదు. నా డెల్ల నాగదిదాటి యీవలకురాలేదు. మరల తెల్లవారినది. అంతనటకు భోజనములేదు. ఇంకలాభములేదని మరునాడా పెట్టెలమ్మకముజూపి యొకరడిగినదద్రవ్యమున కిచ్చివైచితిని. అప్పుడాపెట్టెకు వెనుకనొక రవికెలగుడ్డ క్రొత్తది యున్నది. దానిని దీసిచూచితిని. దానియందు బదునైదు కాగితపుముక్కలుం న్నవి. అవి సాంకేతాక్షరములని నాయభిప్రాయము. ఆసాంకేతకేమియో నాకేట్లుదెలియును. ఇంకవిచారించిన లాభము లేదని దలంచి, యొకచోనింతవండుకొనితిని. నీతండ్రిజెప్పిన మాటలు జ్ఞాపకమునకువచ్చి మిమ్ముజూచినచో నాకష్టము దొలంగుననియు, మనవాండు పోలీసుద్యోగస్థుండుగదా, మా వాళ్ళజాడతీయకబోవునాయనియుదలంచి నిచ్చటకురావలయు ననిబయలుదేరితిని. త్రోవలో దొంగలు నాల్గువన్ని నాదగ్గర నున్న నాస్వల్పద్రవ్యము దోచుకొనిపోయిరి. మధ్య, మధ్య బాటలోనాకుం గల్గినకష్టములుదెల్పి నీకు విచారము దెప్పింప దలచుకొనలేదు. కావున నాకష్టములు దెలుపను. కాని నేను సింహాచలములో నాల్గుదినములక్రింద తిన్నతిండి. నీవిప్పుడు బెట్టితివి. ఇంతవఱ కుపవాసములకోర్చుకొనుచు నాకష్టముగట్టె

క్కనను నాసతో బాధలకోర్చి వచ్చితిని. కాని యేమిలాభము. నాకంటెముందుగా నామరదు ప్రిష్టదేవత యిక్కడ సాక్షాత్కరించి మాజనార్దనుని మాయముజేసినది. నేనింకేమిచేయను. అని యూరకుండెను. తమతమకష్టనిష్ఠురంబులొరులతోఁ జెప్పికొనుటమానవస్వభావము. అట్లు జెప్పికొనినచో గొంతదుఃఖముపశమించును. కాని మనము జెప్పుకొనుచుండ వినియెడివారుగూడ మిక్కిలియోపికతో వినవలయును. అట్లువినకున్నవారి కెంత నాదుఃఖము వెళ్ళఁబోసుకొనుటవ్యర్థము. ప్రపంచంబు నగష్టంబులంబడని వారుండరు. జన్మమందుటయే కష్టము కొఱకు. ఎవరికిదగిన కష్టములు వారికుండును. అట్టియెడల నొకరికష్టములొకరువినుట గష్టము. విని మాటివిఱచుకొనకుండ ముక్కువిరచికొనకుండ ఎదుటవారి కష్టనివారణ మొనర్చుటకై బ్రియత్నించు టెంతకష్టము?

చదువరీ! మనశారద యిప్పుడెట్టి కష్టములకులోనయి నవయుచున్నదో యెఱుంగుదువుగదా? అట్టికష్టదశలో నుండియు, దన బంధుగుని కష్టముముందరదనకష్టము కొద్దిపాటిదని భావించినట్లున్నది. లేకున్నచో జేతనైన నుపకారమొనర్చుట కేలసమ్మతించును. అందులకే యామునలివాని నోదార్చి యిట్లనియెను.

మామయ్యా! ఇప్పుడు నేనుఁగూడ వెనుకదిక్కు లేకుండ నున్నదానను. నీవుగూడ నొకసహాయముగా నిక్కడనే యుండుము. మీ యబ్బాయిగారియుదంతమారయుచున్న కేశవరా

వుగారితోడను, వాసుదేవరావువారితోడను, నీవ్యవహారము గూడఁ జెప్పి యిందువిషయమైగూడ బ్రియత్నించునటుల బ్రోత్సహించెదను. విచారింపకుము. వారిరువురును గూడ నన్ను సోదరీభావమున జూచుకొనుచున్నారు. వారు నాప్రార్థనమునుదోసి రాజనరు. దైవసహాయముండెనేని నచిరకాలములోన నీరెండుకార్యములును నిర్వహింప బడగలవు. నీకా వంతయు నొప్పిగలుగకుండ గాపాడుభారము నాది అగును గాని చెంతనెవ్వియో కాగితపు పేలికలున్నవిగదా? వానిని నాకిమ్ము. వానితత్వమారసినగాని వారి యుదంతమెఱుంగుట కవకాశముండదు. అనియెను.

వెంటనే మాధవరావా కాగితపుముక్కలను లెక్కించి యొక్కొక్కటియె శారద కందిచ్చెను.

మూఁడవ ప్రకరణము.

---:o:---

అగమ్యగోచరము.

శారద మాధవరావు చెంతనుండి దీసికొనిన కాగితపు ఖండములనుఁ బరిశీలించుచుండెను? ఒక్కఖండమెత్తి చూచినది. ఏమియు నర్థమగుటలేదు. అందిట్లున్నది.

మానసలేసి సంసగుల్లిన శీలచ్చురుట్లు

పదునై దునిమిషముల వఱకామిక్కనే బరిశోధించిన మాత్రమేమిలాభము; ఆముక్కయొక్క తత్వమిదియని బోధ పఱచుకొనుట కాధారమేమియు దొరకుటలేదు. అక్షరములు మార్చుటకు వీలైన యన్నివిధముల మార్చిచూచినది. ఏమి యు లాభకారికాలేదు. ఏవిధంబునను ముక్కయొక్క భావ ము స్పష్టపడకుండుటకే నిదియొక భాషనైయుండునేమోయని తలంచినది. ఆమెకు హిందూస్థానియుఁ గొలఁదిగా నోడ్రియు వచ్చును. కానియీముక్క యాభాషలకుఁ గూడసంబధించిన ట్లులేదు. దానినొకచో భద్రపరచి రెండవముక్కదీసినది.

కకానుకిచ్చునవనురాగామునచ్చు ర్యాలుం.

ఇదియును వెనుకటిదానియట్లు నిరర్థకమైనది. మొదటి ముక్కయు నీముక్కయుఁ గల్పిచూచినది. లాభమేమియుగా నరాలేదు. అంతయు నవగమ్యగోచరముగానున్నది. ఈరెంటి ననొకచోనుంచి యింకొకముక్కదీసినది.

9మునఆమనయింర్పింసునాణంహాననును

సెబాస్. ఇదిముక్కలి చిత్రముగు సాంకేతకము. నా నాథుని యనుగ్రహమున నిదివఱకిట్టివెన్నియో నిగూఢంపు

టుత్తరములు భావమెఱింగితిని. కానిదీనిరహస్యంబేమియో దెలియుటలేదు. ఇప్పటికి మూఁడుముక్కలనుజూచితిని. ఒక దానికొకటి సంబంధమున్నటుల గన్పడమసరిగదా. మొదటి రెండుముక్కలందునులేని యంకెయొకటి దీనియందున్నది. ఈముక్కలోనున్న నీతొమ్మిదివలన నుపయోగమేమియో? ఇట్టి యుత్తరములలో నుపయోగములేకుండ నొకకమ్మయైన నుండునా? ఉండదు. దీనివలన నేదియో యర్థముండును. దానిని గనిపెట్టవలయును. ఈముక్కలన్నియు నొక్కటియే యుత్తరమా? దేనికదిలేరా? లేక రెండుమూఁడుత్తరములా? ఏమియు స్ఫురింపకుండనున్నది. నానాథునకుఁ దొఱకినసువర్ణమాలికవ విచిత్రంబుగానున్నదే. ఒకదానికొకటీమదీయ కతిని గూఢంబులగు రహస్యంబుల దమయందిడుకొని తమయజమానులకు శాత్రవులమగు మమ్మనేకవిధంబుల నాడించుచున్నవి. నిర్జీవములయ్యును జీవముగలవారికంటె మమ్మెక్కువజిక్కుల బాలుబఱచుచున్నవే. ఈరహస్యపుటఛేదన మొనర్చుటెట్లు? ఇట్లనుచు నింకొకఖండమును బైకెత్తిచూచెను.

రచుచుచెకుం వేసుచిరిక్ష్ణనిసింనెజిమ

ఒకదానికంటె నొకటిగోలగానున్నది. ఈరహస్యోద్భేదనము నావలఁగాదు. నావలననేగాదుగదా? మిక్కిలి నిగూఢములగు రహస్యములు నవలీలభేదింపఁ గలవారని జగత్ప్ర

సిద్ధిఁగన్న వారుఁగూడ దీనిఁగనిపెట్టఁజాలరని దలంచెను. దీనికొక దోషియు, దెప్పును, నుష్టులగాప్పింపదు. కానిమ్ము. వాసుదేవ కేశవరావుగార్లతో బ్రసంగించి వారికీముక్కలనిచ్చి దీనికిసరియైన మార్గముగనిపెట్టుఁడని కోరెదను. ఇట్లనుచు నింకొకముక్కఁజూచెను.

రోర్య్యముమెఆరయుయింనీట్టుకునునితోగు

బాగు. ప్రపంచమున నెంతెంత వారైననుఁగలరు. లేకున్న నిట్టివిపరీతము లెట్లుద్భవింపఁగలవు?

కానిమ్ము మిగిలినముక్కలన్నియు జూచెదగాక. అని యొకొక్కటయేదీసి యిట్లుజదివెను.

ధులిగింనోము మైకుకనచ్చిమపుపగావ
ననా మెనవపపుటిముణమః స్థైకూ
థముషయూవివేసచికకోంజేప్రిఁశ్చనుంగా
5 మేచురిన్నదడమికత్రింకమునిహోఅగిన
కగించున్సంలేసీకావికోయొగకు. నిజము
1 మగలిలోకమునీయొరుయినీపించమున్గె...
12 వశ్చనికానుక్కలజేతిప్రిబెనమను. ముడ
ర్గనిరేదా? కోశమువనరప్రిముకొనన
15 ముగముటంపదు. నితి. దిమరేవియును.
సిడెది. ను. జేయుగాబచెద్దుకాచపేతీప

ఒకదానిని మించి యొకటున్నదిగాని యొక్కటయినను నలోని రహస్యమును వెడలఁ గ్రకుచటలేదు. ఇంద్రేదుముద క్కలకు మాత్రమే యంకెలు వేయంబడి యున్నవి. ఇట్లుండు టకేమికారణము? ఈముక్క లన్నియుఁ బదునైదుమాత్రము న్నవి. ఈయంకెలలోఁ గడపటియంకెయుఁ బదునైదవదియే. అనగా నీయుత్తరమున నీయంకెలుగల ముక్క కడపటిదయి యుండును. అటులయిన నేయంకెలుగలముక్క నాయాస్థలం బులందునిచి మధ్యమధ్య నీముక్కలు కొంచ మోపికతో న మర్చిన నీలేఖాభావము దెలియునేమో? వెంటనే యనుకొని నటులఁ జేరిచి చూచినది. గోల గోల. క్రమముఁదప్పితినేమో యని యిక్కడ వక్కడ నక్కడి విక్కడ పెట్టి చూచినది. సరిపడ లేదు. మరల మరల నటులనె మారుచుట కనువగు నన్నివిధముల మార్చినది. మరల మరల మార్చినది. సరియ యినమార్గముద్యోతకముగాకపుడెన్నివిధములఁ బ్రయత్నించిన నేమిలాభము? ఇంకను నటులనే చూచుచున్నది. ఇంతలో ,,అమ్మా! శారదా! ,,అని పిలిచి నటులయి వెడలి కవాటము, దెరచి చూచినది. ఎట్టయెదుట ముళ్ళపూడి కేశవరా వగు పించెను. శారద యావచ్చినవాని వయిపొక్కమారు చూచి ,, అగ్రజా! ఇటుల విన్నఁబోయి యుంటి రేమి? విపరీతము లేమియు లేవుగదా?,, అని మిక్కిలి తొందరగాఁ బ్రశ్నించె ను. శారద మనసులోని యారాటమును గ్రహించి ,,అవిష యమయి యేవిధమయిన తొందరలును లేవు. నీవావిషయ

మయి బెంగ పెట్టుకొన వలసిన యగత్యము లేద నెను, క్రిమ క్రిమముగా యిరువురును లోనికరిగిరి. కేశవరా వచటనున్న క్కాగితపు పీలికలం జూచి ' సోదరీ! ఈకాగితపు పీలికలేమి?,, అ నియడుగుచు నొకచోట కూరుచుండి యాముక్కల నెత్తి చూచుచుండెను.

వెంటనే శారద మాధవరావు చరిత్ర నంతయు సం క్షేపముగా చెప్పి, యీకాగితపు ఖండములను గూరిచి చెప్పి తానిదివఱ కాపీలికల భావమును గ్రహించుట కయి చేసిన యత్నములును తత్ఫలమును తెలిపెను. తరువాత మీారును వాసుదేవరావుగారును కలిసి యీరహస్యమును, భేదనమును చేయుటను, గూడం బ్రియత్నింపుడు. అని శారద కోరగా కేశవరా విటులనియెను. సోదరీ ! పాపము. 'మనవాసుదేవరా వుగారికిగొప్పయాపదవచ్చినది. పాపమాతనియర్ధాంగియగురా జ్యలక్ష్మమ్మగారు పోయినమంగళవారముదయమున నామె పుట్టింటపాముకరచుటచేగతించినదట.

శార—ఆ,. ఆ,. వాసుదేవరావు గారిభార్యయే. అయ్యయ్యో! ఎంతప్టమెంతకష్టము అని నిర్ఘాంత పడిపోయి యొక్కనిముషమాగిమరలనిట్లనియెను.

నేడు గురువారము గదా? నేడే దశాహ మన్నమాట. ఇంతవఱకు వీరి కావార్త తెలుపక కాలవిలంబన మేల చేసి తిరో?

కేశ—మునగపాకయను గ్రామమునుండి వార్తరావలయును. ఆమెగతించిన నాఁటివనాఁడక్కడ బయలుదేరి నేఁటి యుదయమునకిక్కడకు వార్తానహుఁడరుదెంచెను. అప్పుడునేనక్కడనేయుంటిని. కర్మకాండయిక్కడనేయొనర్చుకొమ్మని యా మెజవనివార్త బంపుచు, పుట్టినింటివారి సొమ్ముకొంత గొంత కలియవలయును గనుక నేఁబది రూపాయలను గూడబంపించిరి. నేను సమీపముననే యుంటినిగావున వారినూఱడించి, నలువురను నాలుగుదిక్కులకును బంపించి, వలయు సామగ్రి నంతయుఁదెప్పించి, పురోహితుని బిలిపించి, యెట్లోపండ్రెండు గంటలకంతయు నైవదనిపించితిమి. ఆయనచాల బెంగపెట్టుకొనిరి. పాపమా బ్రాహ్మణుని కొంపఁగూలిపోయినది. ఇంతవఱకాతని సమక్షముననేయుండి, యీదుర్వార్త నీకెఱింగింపవలయునవియు, నేనింతవఱకు స్నానంధులకే మనుకొనుచుంటివోయనియు, క్రొత్తవిశేషములేమైనఁ దెలిసినవేమోయనియు వచ్చితిని. రేపును, నెల్లుండియును, నక్కడనేయుండి తనొక్క దరిజేర్పవలసినదని యాయనగోరెను. యిట్టియవస్థ తటస్థమైనప్పుడాయన గోరకున్నను, మనముజేయవలయును. అటువంటిదిగోరినప్పుడుగూడ నావలనగాదందునా? అట్లేయంటిని. ఈ తొందఱలన్నియు దీరినతరువాత నీకాగితపుపీలికలవిషయమై బ్రయత్నించెదను. వలయునేని వాసుదేవరావు సహాయము గూడ దీసికొనెదను. పాపమాయన పుట్టెడుదుఃఖములో నుం

డియు నీవిషయమే మరవలేదు. నిన్నుఁజూచి నీవిషయమై దెలిసికొనవలసినదని నాకుఁజెప్పెను.

శార—అభిమానమనిన నిట్టిదేగదా? అట్లేజేయనచ్చు ను. ఆవలెల్లుండియే ఆదివారము. హంతకుఁడు సొమ్మబంపె డిదినము. మరచిపోకుఁడు.

కేశ—మరచిపోము. ఆవిషయమై బ్రయత్నము చే యుదుము. నేనువెడలెద. 'అని కేశవరావు వెడలెను.

నాలుగవ ప్రకరణము.



ఇందలి రహస్యములేమి.

రాత్రిసుమారు పండ్రెండు గంటలైనట్లున్నది. జనసం చార మెక్కడనులేదు. అక్కడక్కడొకటిరెండు దీపములు మినుకుమినుకు మనుచుండెను. గాఢాంధకార మెల్లయెడలని రాఘాటముగాఁ బరిపాలన మొనరించుచుండెను.

సూచికాభేద్యంబగు నాకాఱుచీకటిని బడియొకయువ తండనవతి బోవుచుండెను. అమెకావీధులన్నియుఁ బరిచయ ములైనట్లున్నవి, కానున్న నట్టియర్ధరాత్రింబుల నిస్సహాయ యయ్యె విసవిసనెట్లు నడచిపోవగలదు? అట్లుపోవుచు మధ్య మధ్య నామెయేమేమియో యనుకొనుచుండెను. అదిగో! ఏదియో యనుకొనుచున్నది. వినుఁడు.

ఈయకార్య మీామెయే జేసినది......ధనాపేక్ష యుండకుండునా?......ధనమగత్యము లేదన్నవేదిదారి...... కన్నీటినిజూచి కరిగించునా?......ఈమోసమెట్లు ?యటంబ డును......కమలను కొంతమ్మయెఱుంగునేమో?...... ఈమెగుణమెట్టిదియో......ఈమెరహస్యము దెలుపకున్న.... భయటపెట్టుటలాభమా?......కష్టము... ..ఈరహస్యమీా మెవలన......బ్రతిమాలుటతప్పను......

ఇట్లనుకొనుచు నామెరాచబాటను విడచి గిరుకు్కనొ కసందులోనికి మరలినది. పాఠకమహాశయులారా! బాగుగా బరిశీలించిచూడుడు. ఈమెకేంబదిగజముల దూరమునందొక వ్యక్తియెవ్వరో కాళరాత్రి నీసడించెడి వస్త్రధారణము సరించుకొని, యేమాత్రిమును ధ్వనిగానీయకుండ మెల్లగావచ్చు చుండెను. ఈవ్యక్తియెవ్వరో? ఎందులకీమెను వెంటాడెనో తె లియుటలేదు. ఇంతకును మూాలమీాస్త్రీరత్న మెవ్వతియో? ఎక్కడకు బోవుచున్నదో మాత్రిముం దెలియునా? ఈయంశ ములు దెలిసికొనుట కవకాశమున్నదేమో వీరినేవెంబడించి, చూతము.

అట్లాయువతి కొంతదూరముపోయి పోయి యింకొక సందులోనికిమరలి కొంతదూరముపోయి యొకతాటియాకుల యింటిముంగలనాగెను. ఈమెననుసరించివచ్చుచున్న వ్యక్తియం దుమొగనే యాగిపోయెను. చదువరీ! కొంచము సూక్ష్మదృ ష్టితోం బరీక్షింపుము. ఆతాటియాకుల యింటిదక్షిణపుగోడ

నాకుఁగొని యింకొకరెవ్వరో తొంగితొంగి జూచుచున్నట్లున్నారు. అగుసగును. ఇచ్చటనిశ్చయముగా నొకరున్నారు. ఆచాటుననున్న వారెవ్వరో యెందుకట్లుండెనోగదా ? అట్లునిలచిన యాస్త్రీయొక్క నిమిషమాగిగుమ్మమెక్కి తలుపుఁదట్టుచు ,,కాంతమ్మా ! కాంతమ్మా ! అనిబిలచెను. లోపలనుండి జవాబులేదు. మరలమరలబిలచెను. కొంతసేపటికెవ్వరో లోపలనుండి వచ్చితలుపుదెఱచి యెవరువారని బ్రశ్నించెను. గుమ్మములోని స్త్రీయుమాటలాడకుండ లోపలకుఁ బోయినిలచెను. సందుమొగనునిలువంబడిన వ్యక్తియు క్రమక్రమముగా ముందునకువచ్చుచుండెను. కాంతమ్మలోపలకు వచ్చినస్త్రీనిజూచి బోల్చికొని ,,ఏమమ్మా ! ఇట్లువచ్చితిరి" అనిప్రశ్నించెను. నీతోమాటలాడవలయునని వచ్చితిని. తలుపుమూయుము" అని నూతనస్త్రీ చెలుపుటయు కాంతమ్మ తలుపుబిగించెను. కాంతమ్మ తలుపుబిగింపఁగనే గోడచాటుననున్న పురుషుఁడు చడిచప్పుడులేకుండ నీవలకువచ్చి బిగించిన యాపీనితలుపునకు డాళము బిగించిమరల చాటునకుఁబోయెను.

ఇంతటాస్త్రీనివెన్నాడి వచ్చుచున్నవ్యక్తియా యింటి గుమ్మములోనికి వచ్చితలుపుసందులోనుండి తొంగిచూచెను. ఎవ్వరును గాన్పించుటలేదు. ప్రక్కగదిలో గుసగుసలువినఁబడుచున్నవి. తలుపుగెంటిచూచెను. లోపలగడియవేసియుందురనుకొనెను. లోపలి సంభాషణము వినవలయునని యీవ్యక్తి మిక్కిలి యుబలాటపడుచుండెను. కానిలోపలకు బోవుమార్గ

ముగానరాదు. ఇంటిచుట్టును బ్రదక్షిణమొనరించిచూచెను. లాభింపలేదు. ఎట్టకేలకుగోడనానుకొనియే యాసంభాషణవి నఁదలఁచెను. అట్లేజేయుచుండెను. ఇంతలోగోడ చాటునఁడాగిన యాతఁడు మెల్లమెల్లగా నీవలకువచ్చి మాటుచాటుగాన నవ్యక్తినిసమీపించి యెదుపుజూచుకొని బలవంతముగానాతనిపైబడి నోటగుడ్డలుకుక్కి కంఠకోకముదుకువస్త్రమునుగట్టిబలవంతముగా ఱెక్కలువెనుకకు విఱచియొకస్తంభమునకుఁ గట్టి పక్కలోకొక్కపోటు పొడచిమాటాడకుండ వెడలిపోయెను. పాపమీవ్యక్తిపరధ్యానముగానుండి యిట్టికష్టమునకు లొంగిపోయెను. ఇంతలో యాతాటియాకుల కుటీరమంటుకొనెను. లోపలనాయువతులిర్వురును నుండిపోయిరి. వీధిలో నీవ్యక్తిస్తంభమునకు కట్టుబడిపోయెను. పాపమీయుర్వురును గూడ నీప్రళయకాలాగ్నికాహుతులై పోదురుగావలయును... ....

ఆహాహా! ఎంతకష్టము. లోపలనున్నయువతులిరువురును గృహమంటుకొనెనని గ్రహించి పాఱిపోవలయునని బ్రయత్నించిరి. కానివీధితలుపును, పెరటితలుపునుగూడ బైటఁగొళ్ళెముపెట్టినట్లున్నవి. రాలేదు. గబగబగుజాయించిరి. లాభములేకపోయినది. అంతకంతకు మంటలెక్కువగుచున్నవి. రక్షణకొఱకార్చిరి. ఇంకనునార్చుచుండిరి. వీధిలోనికి జాలమందిజనము వచ్చిరి. ఆవెలుతురున స్తంభముననున్న యాతనినిరక్షించుటకు దుర్లభమైనది. కృత్యాద్యవస్థమీద నాతనిని రక్షించిరి. రక్షణపొందినయాతఁడొకయువకుఁడు. రక్షణపొందినవెంటనే

యాయువతుఁ దూరుకొనక యూపిరిబిగబట్టి యాతలువుపై బలముగాఁదన్నెను.

అట్లార్చిన యాయువతులిర్వురును నిస్పృహావహించి రోధనధ్వనులొనర్చి యొనర్చి మూర్ఛిల్లిరి. అట్లుమూర్ఛిల్లియున్న యువతులలో నొకతెనువ్వెత్తుగనెత్తికొని చటాలున నివలకు వచ్చి యెదుటియరుఁగుపై నామెనుబరుండఁబెట్టి రెండవయామెకొఱకు లోనకుఁబ్రవేశించెను.

ఇంతలో నడికొప్పుగూలినది. వీధిచూరుగూడకూలి గుమ్మముపైఁబడెను. రెండవయువతికొఱకీతఁడు లోనికరుగు సరికామె వస్త్రమంటుకొనెను. పాపమాతఁడా వస్త్రమార్పి తనవస్త్రమామెకుఁజుట్టి యామెనుగూడ రెండవయామె వలెనే యానిప్పులుదొక్కుచు నెట్లోయీవలబడి మొదటియువతితోఁజేర్చి చుట్టుప్రక్కలకరిగి యొకబండిని దోడ్తెచ్చివారి నందుపైఁగూర్చుండఁబెట్టి యాతడాబండివాని కేమేమొ జెప్పి వెడలిపోయెను.

దైవకృపవలన నీయొక్క గృహముతోఁడనే స్వాహావధూవల్లభుఁడు సంతృప్తివహించి శాంతివహించెను.

ఆయువతులున్న బండి క్రమక్రమముగా నడచిపోవుచుండెను. వారిరువురును మూర్ఛతేలిరిగాని యేమియుమాట్లాడుకొనుటలేదు. ఆబండి కొంతదూరమరిగి యొకసందు మరలు

నప్పటికొక పురుషుఁడెవ్వఁడో యాబండిప్రక్కనే మా
టాడకుండ నడుగుల చప్పుడైనఁజేయకుండ నడచుచుండెను.
బండిలోని స్త్రీయేమియో యనుకొనుచునేయుండెను. బండి
యట్లనేనడచుచుండెను.

శత్రువెప్పుడును సమయముకొరకే నిరీక్షించియుందు
రు. కావుననే బండిప్రక్కననుసరించి వచ్చుచున్నవానికి దూ
రముగా నొకపురుషుఁడుగూడ వచ్చుచుండెను. ఇంతలో బండి
యాగినది. బండిలోని యువతులిరువురుసుదిగి గృహములోనికి
బోవుచుండఁగా బండిప్రకనుండివచ్చుచున్నపురుషుఁడు ,,కాం
తమ్మ! గుట్టువెల్లడించితివేని గుండెలలో నిదురబోయెద. జాగ్రి
త,, అనియెను.

ఇంతలో వెనుకనుండి వచ్చుచున్న పురుషుఁడు చాటు
చాటుగా నీతనిని సమీపించి యజాగ్రత్తగానున్న వీనిచేయి
హఠంబుగా నొడిసిపట్టెను.

యువతులిరువురును నీయల్లరినివినియు మాటాడకుండ
లోనికిబోయి తలుపు బిగించుకొనిరి.

హఠంబుగా జేయిపట్టుకొనుటచే మొదటివాఁడు భయ
పడి యాభయమును పైకిదోపనీయక ,,ఎవరు వారు,,
అనియెను.

దురాత్మా! నేనెవ్వఁడనైననేమి? నీపాపపు తలంపులకు
భరతవాక్యముజెప్పి ప్రాణాకుసడుపుము.,, అనిరెండవవాడని
చేయిపట్టుకొనియె నడచుట ప్రారంభించెను. మొదటివాఁడును

రెండడుగులువైచి మిక్కిలి చాకచక్యముతో గుఫీమని చేయి విదళించుకొని వెన్నుపై బలముగుద్ది పారిపోవుచుండెను.

రెండవవాఁడును నాతీవ్రఘాతమునకు నేలవ్రాలివెంట నేలేచి వానిని వెన్నంటిబోయెను.

అయిదవ ప్రకరణము.

—(o)—

వీ డె వ్వఁ డు

అమ్మా! నేనునిశ్చయముగామందమతినైపోతిని. తిన్న యింటివాసములు లెక్కించితిని. పాపిష్టిద్రవ్యమున కాసించితిని. పావనహృదయుండగు నీప్రాణేశ్వరున కపఖ్యాతిఁగూర్చితిని. సచ్చరిత్రవగు నిన్ననంతదుఃఖసాగరమునఁబడద్రోసితిని. నాకుఁగానివారునావారని గర్వించితిని. ఆదిక్కుమాలిన నరసయ్య మాయమాటలుకుబ్బిపోతిని. ఆతఁడేనా కేడుగడయనుకొంటిని. మనసాయాతనినినమ్మినందులకు నన్నుభస్మీపటలము జేయందలంచినాడు. నాగృహదహనమొనరించినవాఁడా పాతకుడేగాని మరియొకడుగ్గాడు. ఇదినిశ్చయము. నేను నీకపకారంబొనరించితిని. నీయధంపతనమాకాంక్షించితిని. నేనెవ్వరినధఃపాతాళమునకణచివేయ వలయునని జూచితినో వారివలన నేప్రాణాపాయదశనుండి రక్షింపబడితిని. ఇదినాకెంతయు తల

వంపుగానున్నది. తల్లీ! నీమొగమును జూడజాలకయున్నాను. ఈనీయనాథకుమారిని రక్షింపుము. ఇదివఱకు నేను నీయెడల నొనర్చినదోహములన్నియు క్షమింపుము. ఇంక నాకంఠము నఁబ్రాణముండగా నీకపకారము మొనర్పను సరిగదా? నాచేత నైనయుపకారము నేను నీకుఁజేయసంకల్పించుకొంటిని. నీవో సంగుదవ్యముతో నాకగత్యములేదు. నన్నుమాత్రము రక్షింపుము. వెనుకదిక్కులేనిదానను. నీయాజ్ఞలేకుండ నింక నీగడపదాటి వీథిలోనికిఁబోను.

ఇంక నీవడిగిన ప్రశ్నలన్నిటికిని సమాధానమిచ్చుచుం టివినుము. మనములోనికివచ్చుచుండగా ,, కాంతమ్మా! సుట్టువెల్లడించినచో గుండెలలో నిదబోయెద,,ననిన వాడే నరసయ్య. అమ్మా! నేను వంటలిక్కను. పతితురాలను. అం తకంటె యీపాపిష్టినోటితో విశేషము జెప్పజాలను. అతఁడు ప్రతిరాత్రియు మాయింటికి వచ్చెనువాఁడు క్రిందటిగురువార మునాఁడాతఁడు మీయింటి యటకపై దొరకిన మారగోపకర ణములతోనున్నపొట్లము నాకొసంగి రెండువందలరూప్యములు నేనడుగకుండగనే నాచేతియందుంచి చేయవలసిన పనినెల్ల భోధించెను. అమ్మా! దుష్టురాలను. ద్రవ్యమున కాసజెంతిని అట్లు జెందుటలో నాశ్చర్యమేమియులేదు. నెలదినములు రెక్కలుముక్కలుజేసికొనినచో పదునొకండు రూపాయలు సంపాదించుటకుగూడ దుర్ఘటముగా నున్నది. అట్టియెడ నా యట్టి బీదదానికి అందునఁబతితురాలికి — ఒక్కమారుగా

ఒక్కమారుగా రెండువందల రూప్యము లుచితముగా దొరకుచుండగా వలదనగలనా? అదిగాక నాకిష్టుఁడైనవాఁడు చెప్పుచుండెను. చేయుట కింకేమియభ్యంతరము? పౌర్వాపర్యము లాలోచింపకయే జేసితిని. ఈవస్తువులు నీకెక్కడివనిగాని, నీకెవ్వరిచ్చిరనిగాని, నీకును వీనికిని నెట్టి సంబంధముగలదనిగాని నేను ప్రశ్నింపలేదు. ప్రాణప్రియుఁడు చెప్పినపని చేయుటయే పరమార్థిగాఁజూచుకొంటినిగాని యిట్టిప్రశ్నలతో నాకగత్యములేదనుకొంటిని. నేనొనర్చిన యీయకార్యమువలన నీవు దుఃఖభాగినివై పోయితివి. ఇందులకు నేను దండ్యురాలను.

ఆదిక్కుమాలిన ముండాకొడుకు గడచిననాఁటి రాత్రి నా గృహంబునకువచ్చి నీవీరహస్య మెవరికినిజెప్పవలదు. ఈరహస్యమును గాపాడితివేని వేయిరూపాయీలిచ్చెదనని నాకాసగొల్పెను. అమ్మా! ద్రవ్యాపేక్ష నెట్టివారినైన దుష్ప్రవర్తనులనుగాఁ జేసివైచెను. అట్టియెడ ప్రథమముననే దుష్టురాలినైన నాసంగతి చెప్పవలయునా? ఇంకను ద్రవ్యమెక్కువ-రాబట్టుకొందమను బుద్ధిపొడమినది. అందుచే యాతనిని బెదరింపఁదలంచి యిట్లంటిని. నీవువెయ్యిరూప్యములే యిచ్చెదనంటివిగాని యీరహస్యమెఱింగించినచో రెండువేలరూప్యంబులిచ్చెదని యన్నపూర్ణమ్మగారనిరి. అనుటయేగాదు సొమ్ముదెచ్చి నాకాళ్ళముందరబోసిరి. కాని నేనారహస్యమామెకు జెప్పఁబోనీకేమైనఁ బ్రమాదము వచ్చునేమోయనిజంకి యేమైననుసరియే రేపురాత్రి రమ్మనమని యామెకుదెల్పితిని, ఆమెయాద్రవ్య

ముతో రేపురాత్రివచ్చును. నీవీలోపుననాకు రెండువేల మైదువందలిచ్చినచో యారహస్యమామెకు దెల్పెదననియంటిని. అమ్మాయిదియంతయు నాతనిని బెదరించుటకనినదే జుమా? నామాటలాలించి సరే ఆలోచించి తెల్పెదననియు, నేనువచ్చువరకైన నీరహస్యమును గాపాడుమనియు నన్నుగోరి యాతఁడు వెడలిపోయెను. నిశ్చయముగా నీరహస్యము పదివేలు నీవొసంగినను తెల్పదలఁచుకొనలేదు. కాని నామాటల నాతఁడునమ్మెను. అనినంతయుజేసి తీరుదునని యనుకొనెనుకాఁబోలు, ఏమైననేమి? తుదకిట్లయినది.

దైవికముగా నేననినట్లునీవు మాయింటికివచ్చితివి. ఆ దుర్మార్గుఁడే చాయిననోయుండి నిన్నుఁగనిపెట్టియుండును. దైవికముగా నేననినదానికిని. నీవువచ్చినదానికిని సరిపోయినది. నేనీరహస్యము జెప్పకమాననియు, చెప్పనిచో దన్నుబట్టుకొందురనియు దలంచి గావలయు నాముండకొడుకు భయపడియెను. ఇట్టిసమయంబున మనమిద్దరమును జచ్చినచో యాతని ప్రాణము సుఖించుననిదలపోసి యాపాపాత్ముఁడే కొంపసంటించియుండును. చూచితివిగాదా యిప్పుడుగూడ నాతఁడు మనలను ననుసరించివచ్చెను. పాపమేపుణ్యాత్ముఁడో... ... ...

వీరిట్లుమాట్లాడుచుండఁగా దీర్ఘకాయుఁడొకఁడువచ్చి యెట్టయెదుటను నిలచెను. ఆతనినిఁగాంచి యాయువతులిర్వురును మ్రాన్పడిపోయిరి.

అంతటా దీర్ఘకాయుఁడిట్లనియెను.

కాంతమ్మా! రహస్యమంతయు నీమెకు దెల్పితివా? కానిమ్ము. మీరిరువురునునాకుఁజిక్కితిరి. ఇకప్రాణములతో నెందుఁబోగలరు. మాటాడినచో మీయిరువురెనుఁగూడ నా కత్తికెరయయ్యెదరు. నోరెత్తకుండ నా వెంటరండు. అట్లువచ్చినచో మీప్రాణములకేమియు నపాయమురాదు. లెండు. లెండు. అనికాంతమ్మ చేయిబట్టుకొనెను.

పాపమా యువతులేమిచేయఁగలరు. గ్రుడ్లప్పగించి చూచుచుండిరి. అతఁడును వీరిరువురి చేతులకును సంకెలలు దగిలించి నోట గుడ్డలుకుక్కి నడువుడని యాజ్ఞాపించెను. వారిరువురును నడచుచుండిరి. వీరివెనుక మనదీర్ఘకాయుఁడునువాని యనుచరుఁడును నడచుచుండిరి.

ఆఱవ ప్రకరణము.

మోసము—దానిఫలితము.

శారదా!

నాకొఱకు నీవు బెంగపెట్టుకొనవలసిన పనిలేదు. నేనీ హంతకులచేతులఁబడియు వీరిగుట్టుమట్టులన్నియు దెలిసికొనుచున్నాను. హంతకునిపేరుమాత్రమీకును దెలియలేదు. తెలియగనే నీకువ్రాసెదను. ముందునేను వ్రాయఁబోవు నుత్తర

ములోనున్నట్లు చేయుము. అట్లుచేసితివేని నాకు విడుదలయు గుటయెగాక హంతకుఁడుగూడదొరకును. ఇక్కడవీరిమాటల వలన నీమేనమామయగు మాధవరావు వచ్చినట్లువింటిని. ఆర హస్యమంతయు నాకుదెలిసినది. ఆతఁడుదొంగ. కాని నీనిజమగు మేనమామగాదు. నీగుట్టుమట్టులు దెలిసికొనుటకై దొంగలలో నొకనినట్లు నీచెంతకుబంపిరి. నీవువాని నాదరింపకుము. ఈర హస్యము కేశవరావునకెఱింగించి యాదొంగను బంధింపఁజే యుము. లేకున్న ప్రమాదమువచ్చును. ఈయుత్తరముదెచ్చిన వాఁడు దొంగలలోనివాఁడయ్యును మనకు విశ్వసనీయుఁడు.

ఇట్లు

నీక్షేమంకరుఁడు.

"జనార్దనరావు."

ఇట్లున్నయుత్తరమనేకమారులు శారద చదువుకొన్నది. ఇంకను సట్లేచదువుచున్నది. ఆయుత్తరము దెచ్చినవానివైపు జూచినది. అట్లుజూచిచూచి "ఓయీ! నీపేరెయ్యది?

దొంగ—అమ్మా! వీరఁడు.

శార—మంచిది. నీవిషయమైగూడ బాబుగారువ్రా సిరి. నీవుచేయవలసినపనిని మిక్కిలిజాగ్రత్తతో జేసితివి. నాకు చాల సంతోషమైనది. వారింకేమైననుఁజెప్పిరా?

వీర—అమ్మా! చెప్పటకేముంది. వుత్తరంలో వున్న ట్లు సందేహింపకుండ జేయమన్నారు.

శార—ఓయీ! నీవాగుంపులోనివాడవుగదా? వాని నిటు పించెదను. పోల్పగలవా?

వీర—ఎందుకు పోల్పలేనండి. పోల్చగలనుగాని యింకొకసంగతి. వీడిక్కడనుండి తప్పించుకొనిపోయి దొంగలతో నా సంగతి చెప్పాడంటె చిక్కొస్తుంది.

ఇంతలో పద్మనాభమక్కడకువచ్చెను. శారదవానిని గాంచి కుమారా! విశేషములేమేని దెలిసినవా?

పద్మ—అమ్మా! ఈపట్టణములోని వైద్యాలయము లన్నింటికిని బోయితిని. వాడాచేతికి మందువేయించుకొనికట్టు గట్టించుకొనుటకు రాలేదు. కుడిచేతిమీద కత్తితో బడిన గాయమునకు కట్టుగట్టించుకొనుటకెవ్వడువచ్చినను బంధించుమాకు అందజేయవలసినదని పోలీసువారి యధికారపత్రిమును ప్రతి వైద్యాలయాధికారికిని జూపి వారిచే సంతకములు జేయించుకొని వచ్చితిని.

శార—చేతికి దొరకినవానిని విడచితివి. ఇంకాతడు దొరకునా? నీపిచ్చిగాని కట్టుగట్టించుకొనుట కాతడువైద్యాలయములకెన్నిటికిని రాడు. సరి. ఆవిషయమటుంచుము. కాంతమ్మయు నన్నపూర్ణయు నేమిమాటలాడుకొనిరో నీవు వింటివా?

పద్మ—వినుట తటస్థింపలేదు. వాడుపాటిపోయిన వెంటనే నేనన్నపూర్ణగృహమునకరిగితిని. తలుపులన్నియు దెఱచి యున్నవి. అన్నిగదులును బరిశీలించిచూచితిని. అందాయిరువ

రునుఁగూడలేరు. వారేమైపోయిరోయని జాలవఱకు జూచితిని? నాశ్రిమ వ్యర్థమైనది.

శార—వారిరువురును నెక్కడనుండినో గనిపెట్టవలయును. వారివలన మనకు చాలాభయముగలదు.

వీర—అమ్మా! జట్టుకుపనాయకుడగు నారాయణమూర్తియొక సువాసినిని, యొకపూర్వసునినిఁబట్టుకొని కూడె మునకింకను చీకటియుండగనే దీసికొని పోవుచున్నాడు. ఒకనేళ వారే వీరేమో?

పద్మ—(వెనుకకుదిరిగిచూచి) నీవు దొంగలలోనివాఁడవా? ఇక్కడకెందులకు వచ్చితివి?

శార—కుమారా! వీనినేమియుచేయకుము. వాఁడుమనక్షేమముగోరినవాఁడే. ఇదిగో మీనాన్నగారు వ్రాసినయుత్తరము. ఈతఁడే పాపమీయుత్తరము దెచ్చినాఁడు.

పద్మనాభమా యుత్తరమందుకొని మొదలంట చదివికొని మంచిది. నేను పోలీసుస్టేషనుకరిగి కొందఱు భటులను దోడ్కొని వచ్చిమాధవరావును బంధించెదనని యనుటతోడనే వెడలిపోయెను. శారదపిలచెనుగాని వానికా పలుకందలేదు. పద్మనాభము వెడలుటతోడనే వీరడిట్లనియె.

అమ్మా! ఇప్పుడేదొంగను మీరుబంధించినను వీడెట్లైనఁదప్పించుకొనిపోవునేమో? కావున బంధించితిమని సంతుష్టిబడి యూరకుండక వీనికైదిట్టమగు పహారాయుంచవలసినదని

శ్రీవారు మనవిచేయమనిరి. ఆపైన చిత్తము. అనియూర కుండెను.

శార—అట్లేచేయించెదను.

ఇంతలో కేశవరావును. మరిగొందరు పోలీసువారిని వెంటబెట్టుకొని పద్మనాభమరుదెంచెను. వెంటనే శారద కేశవరావును. బద్మనాభమును లోనికి బిలచియే మేమియోగాని గుసగుసలాడెను.

కేశవరావా వాక్యములాలించి వీధిలోనికి కరిగి బోలీసువారికేమేమియో జెప్పి వారిని లోపలకుబంపి తానింకొక భటుని సహాయంబున వీధిగుమ్మమున కడ్డముగా నిలువంబడెను. పద్మనాభము పెరటిగుమ్మములో నిలువంబడెను.

పోలీసుభటు లమాంతముగా వీరని మీాదబడిరి. వీరడిందులకు సిద్ధముగానుండ మిదభాలున క్రిందబడియెను. వీరండింకను, బోలీసువారికిని యాచిన్నహాలులో దొమ్మియుద్ధముజరుగుచున్నది. పోలీసువారు నలుగురుండిరి. ఒకవీరండికి చాలకుండిరి, వీరండు వీరభద్రావతారము దాల్చెను. ఇంతట కేశవరావుతోనున్న భటుండుగూడ తనవారికి సహాయమరిగెను. అయిదుగురుకలసి నొక్కనిని బంధింపలేకపోవుచుండిరి... ... ఎంతసిగ్గుచేటు.........ఎట్టకేలకు కేశవరావును, పద్మనాభమునుంగూడ చేయిజేసుకొని చంపి చావులమీాద నాతనినిశృంఖలా బద్ధునిగావించిరి.

పక్కగదిలో బరుండిన మాధవరావీయల్లరివిని లేచి యీవలకువచ్చెను. వీరందరనుగాంచి చకితుఁడై పోయెను. కొంతవడి కట్లనేయుండి వీరని బాగుగా బరిశీలించెను. ఏమిజ్ఞప్తికి వచ్చినదోయేమో? తనముసలిదేహము కంపించుచుండ పద్మని నొడుగఱచి దురాత్మ! నాఁడు మాయూర నాభార్యకు స్త్రర మిచ్చినవాఁడవునీవే. నాభార్యయేది? చెప్పుము చెప్పుము. అనియాతనిపైఁ బడియెను.

కేశవరావాతనిని నీవలకుఁతీసి అయ్యా! ఆగ్రహింపకుఁడు వీఁడుదొరకెనుగదా? ఇంకతక్కిన విషయంబులన్నియు వాటంతటవి బయలుఁబడును. ఇంకచాల జాగ్రత్తగానుండవలెను. వీనిని విడిపింపవలయునని వీనిజట్టులోనివారు రాకమానరు. అప్పుడన్న దెంత చర్యయైనను, ఇప్పుడీయల్లరెందుకని వానిక్రోధముడిపి వీరని తోడను పోలీసువారితోడను తానాకు బోయెను.

అందరును వెడలినతరువాత పద్మనాభము తల్లిని జూచియిట్లనియెను.

అమ్మా! ఈహంతకునకు జాలమంది యనుచరులున్నట్లున్నారు. మనము క్రొత్తవానినెవ్వనిని నమ్మరాదు. చూచితివా? ఈదురాత్ముఁడెంత మోసముజేయనెంచెనో? మానాన్నగారిట్టియుత్తరమును వ్రాయుదురా? నిశ్చయముగా నిదిదొంగయుత్తరము. వీనికిదగినశిక్షయైనది.

శార—కుమారా? అగును. వీనిమాటకేమిగాని రేపటియుదంతము జూతుము. రేపాదివారము. హంతకుఁడు నాన కు వేయిరూపాయీల నంపెదనని పెట్టినగడువు రేపే. దీనికిదగినప్రతిక్రియయేమైన కేశవరావుగారితో నాలోచించితివా?

పద్మ—అమ్మా! అందులకు,దగిన కట్టుబాటులన్నియు జేసితిమి. రేపటి విచిత్రనాటకము జూచి యానందింపవలసినదే. హంతకుఁడుగానిమ్మ. వానియనుచరుఁడుగానిమ్మ. ఎవ్వడైనను గానిమ్మ. సొమ్మునీకిచ్చుచున్నప్పుడే బంధించుటకుఁ దగిన యత్నములన్నియు జేసితిమి. మరేమిభయములేదు.

ఏడవ ప్రకరణము.



ఆదివారపుముచ్చట్లు

నేఁడాదివారము జనార్దనుని నిర్బంధించినంములకుఁగాను వేయిరూపాయలు శారదకు భరణముగా నొసంగెదనని హంతకుఁడు తెలియజేసిన గడువుదినమియ్యదియె.

ఆవీధినిగల సందుగొందులయందును, మాఱుమూలలయందును వీధిమొగలయందును, మరిగొన్నిరహస్యప్రదేశములయందునుఁ బురరక్షకభటులుగూఢచారులై యుండిరి. ప్రతిగూఢచారియొద్దను, సీలలును, ఖడ్గములును గుప్తముగా భద్రపరుపబడియున్నవి. గూఢచారులని బ్రజలకైనను దెలి

కుండునట్లుగా నటియించుచు, వారిలో వారే గుర్తించుకొనం జాలనంతటి నేర్పుతో సందడము మెలంగుచుండిరి.

కేశవరావుగారు దొరతనమువారి కార్యార్థమయి శృంగవరపుకోట వెడలిరనియు, వాసుదేవరావుగారుభార్యావియోగమునకుంగుంది శారదాపద్మనాభునెంతప్రార్థించినను వినక కడచిన నాటి రాత్రియె యత్తవారిగ్రామమున కపాక వెడలిపోయినవనియు, నాకారణముచే శారదనిస్సహాయమై యున్నదనియు, సౌమ్యసంగుటకై హంతకుడు రాకమానడనియు వచ్చినతరువాత నేమివిపరీతములుద్భవించునోయనియు ప్రజలు దమలోదాముగుసగుసలాడుచుండిరి.

ప్రాదఃకాలమైనది మొదలు గూఢచారులందఱును నప్రమత్తులై యుండిరి.

నలువురైదుగురు గూఢచారులుండి, వచ్చుచు బోవుచు నుండువారలను, వారికేవిధమైన ననుమానమును గలుగకుండు నంతటినేర్పుతో వారియుదంతమారయుచుండిరి. కాని యొక్కరును నోరు మెదల్చుటలేదు. ఎవరికిని యనుమానముంగలుగకుండుటకై గూఢచారులు క్షణక్షణమునకును మారుచుండిరి. ఎంతయో విశ్వప్రయత్నంబొనర్చుచుచుండిరి. తుదకేమగునో యెవ్వరుచెప్ప గలరు? దైవనిర్ణయమెట్లున్నదో యెవ్వరెఱుంగుదురు?............హంతకుడేరూపమున నుండునో? ఎట్టివస్త్రములు ధరించుకొని వచ్చునో? ఏమార్గముననుండి వచ్చునో? వాడెంతటి లావుపాటివాడో? వాడుపొట్టియో?

పొడమో? వానికెంతబలమున్నదియో? వాడెంతటిధైర్యవం తుడో? వానికెంతబలమెంతయున్నదో? దానికి తోడాయుధ బలమెంతయుండునో? గుప్తముగా నాయుధమును దాచుకొని యెవచ్చునేమో? అనుకున్నట్లాయుధముతో వచ్చినా బరి మాడముపచ్చునేమో?... ఇవివానికి నివియేయాలోచనలు పట్టపవలు నిలువంబడి యుండియేగూఢచారులు భావనాతగం గములలోబడి యూదుచుండిరి. హంతకుడు శారదయింటి కినచ్చి రూప్యములిచ్చుచుండగా జేరువనున్న గూఢచారున కు శారద సౌజ్ఞ యొనరిచినట్లును, వాడభాగ్యుడై, హం తకుని మరచినట్లున్ను. హంతకుడంతట సమయము దప్పివచ్చి నదని గ్రహించి మొలలో రహస్యముగా దాచియుంచిన కై దువు, దీసి ఝళిపించుచు నడ్డముగా వచ్చిన నొకరిద్దరను బరి మార్చి యాహంతకుడు తనవైపునకే బరుగిడి వచ్చుచున్నట్లు ను, వానిచేరువ కెవ్వరును రాకుండుటకై సాముచేయుచున్నద న్ను సమీపించుచున్నట్లును. వెంటనే తానుభయప డి పరుగిడుచున్నట్లు నటించుచు నొడుపు జూచు కొని ధైర్యముతో వాని కాళ్ళకడ్డముగాబడి వానికాళ్ళనుబట్టు కొనునట్లును,—అప్పుడాతడు ముందున కడుగిడలేక బోరగిల బడియు లేచి తన్ను నణకుటకై ఖడ్గమెత్తుచుండగా దనతో డివారరుదెంచి యాతనిని బంధించినట్లును, తానీ సాహసకా ర్యమొనరించినందులకై దొరతనమువారైదువందల రూప్య ములు బహుమానమిచ్చినట్లును, మాసలేతనము గూడనభివృద్ధి

జేసినట్లును తనకు సహాయము బంపు దెంచినవారికి కొలదిగా బహుమానములొసంగినట్లును, చిన్న చిన్న బిరుదులొసంగినట్లును నిం క నీకేమి మోదలంచుచు, నుప్పొంగుచు, నువ్విళ్లూరుచుం గొందలును, హంతకుండు నను కేకలనువినియుం బట్టుకొనుటలో నశ్రద్ధవహించినందులకై దొరతనమువారుద్యోగమూడం బెఱికుదురేమోయని దలంచి; చింతించి, తమకట్టియాపద రాకుండంగా పాడి హంతకునింగను చేబట్టించినచో "నూకాలమ్మ"కు వేట పోతును వేయుదుననియు, "పోలేరమ్మ"కు బూరెల రాశిపోయింతుననియు, "గ్రామదేవతకుత్సవమునాండు దున్నపోతును బలియొసంగెదననియు, "పోతురాజు"నకు కోడిపుంజులను బలియిత్తుననియు మనసులోననే మొక్కుకొని లోలోపలే నమస్కరించి కనులు దెరిచి చూచివచ్చెడి వాండే హంతకుండేమో యనుకొని వానివై పెగాదిగా జూచిజూచి వాండు తన్నుం గడచి పోంగనే నిట్టూర్పువిడచి యూరకుసు స్తట్లు గొందలును భావించుకొనుచుండిరి"

ఇట్టి భావనాతరంగములలో నీదులాడుచుండంగ నేమూడు యామములు ముగిసినవి. ఇంతవఱకేమియు లాభకారికాంలేదు. ముందేమగునో? ఏమో?............

ఇంతలో నెవ్వండో యొక వృద్ధుండరుదెంచి "సోదరీ! శారదా!" అని బిలచెను.

శారదవచ్చి తలుపుం దెఱచి తనయెదుటనున్న వృద్ధునిం గాంచి "యెవరుమీరు" అనియడిగెను. "సోదరీ! నీవునన్ను

గుర్తింపలేదా ?" యట్లనుచునావృద్ధుఁడు లోనికింజని తనకృత్రి మగడ్డమును, మీసమునుదీసి, కోటుఁగూడ తొలగించెను.

శార—కేశవరావుగారూ ! మిమ్ముఁబోల్పఁజాలక పోయితిని. సోదరా ! విశేషములేమి ? అదివాఁడు మూచ్చటీవిధముగా సంచరించి పోవునా ? ఏమి ?

కేశ—సోదరీ ! నేనుమాత్రి మేమిచెప్పగలను ? ఇంతవఱకాతని యాగడమేమియు తెలియలేదు. ఇట్లనుచు నాతడొకచోఁ గూర్చుండెను.

శార—వాసుదేవరావుగారెచ్చట?

కేశ—అతఁడును నావలెనే మాఱురూపమున సంచారముజేయుచున్నాఁడు.

శార—సోదరా ? అతఁడింతవఱకును రాకుండుటచూడఁగా మనమిట్టి యట్టహాసమొనరించితిమని యాతఁడెఱింగియుండు నేమోయని నాకనుమానముగానున్నది? ఏమందురు.

కేశ—ఏమిజెప్పుటకును నవకాశముజాలదు.

ఇట్లనుచు నాతఁడొక చుట్టగాల్చుకొనవలయునని తానువిడచిన కోటులోనున్న నగ్గిపెట్టెయు జుట్టలపెట్టెయు దీసికొని మరల దనయాసనముపైఁగూర్చుండిచుట్టనోటిలోబెట్టుకొని—

"సోదరీ ! అతఁడిప్పుడుగాదెప్పుడు వచ్చినను పట్టుబడితీరును. అట్టియేర్పాటులన్నియుఁజేసితిమి. భయములేదు. ఈమారు హంతకుఁడు బాఱిపోవుటకు వీలులేదు." ఇట్లనుచునగ్గిపెట్టిలోని పుల్లదీయఁబోయెను. అందగ్గిపుల్లలున్నట్లు గానబడ

లేదు. అగ్గిపెట్టెవైపు దేటిబాటిచూచెను. అందేదియో కాగిత
ముగనఁబడినది. ఆగాగితమేమియోయని బైకిదీసెను. దానిక్రిం
దనింకొక కాగితమున్నది. అదియునుదీసెను.........ఆకాగి
తములనుగాంచి కేశవరావు చకితుఁడై పోయెను. ఆగాగితపుమ
డతవిప్పిజూచెను. అదివెయ్యిరూపాయిలనోటు
.... కాలసర్పమునుఁ గాంచినవాని
వోలె భయంపడుచు రెండవకాగితమునుజూచెను. అదియొ
కయుత్తరము చేతులు గజగజ వణకిపోవుచున్నవి.
మాటలాడవలయునని జూచెను. కంఠమవరుద్ధమయ్యెను. నోటి
లోని చుట్టయు చేతిలోని కాగితములును జాఱి క్రిందబడినవి.
కూర్చున్నయాసనమునకుఁ జేరగిలఁబడి "ఉస్సు"రని యొక్క
నిట్టూర్పువిడచెను. శారద యీతని యవస్థయుఁగాంచి "సోద
రా! ఇట్లయితిరేమి? అని క్రిందనుజూచెను. విప్పివేయఁబడి
క్రిందబడియున్న **1000** రూపాయిలనోటు గాన్పించినది.
శారదానోటు నట్లనేయొక్క క్షణముజూచి శిరఃకంపన మాచ
రించుచు రెండవకాగిత మెత్తి విప్పిజూచి సోదరా!... ......
నీకునాయెడల నిక్కమగు ననురాగము గలదనుకొంటిని. ఆ
హా! నీవెంత మోసగాఁడవు. సోదరీ! సోదరీ!! యనిముద్దుముద్దు
గా బిల్చెడి నీవే యిట్టియకార్యకరణ మొనరించితివా? నీకే శ
త్రుమధ్యముఁడవైనచో నాకిఁకేదిదారి?

ఉ. ఇట్లుభుజంగమైనఁ దన ♦ కిష్టుఁడు వైరికి మర్మమిచ్చినన్
గల్లనిజంబులెంచకయ ♦ క్ష్మాపతి నిర్దయఁజంపఁజూచినన్
దల్లివిషంబు పెట్టినను ♦ తండ్రి ధనార్థ్యులకమ్మఁజూపినన్
వల్లభుఁడొల్లకున్న మరి ♦ వారలకెవ్వరు దిక్కు భూవరా!

[చాటువు]

ఇంతదారుణమా? ఇంతదౌర్జన్యమా? ఇంతఘోరమా! ఇంతనమ్మికస్వామిద్రోహమా?

సోదరీ! కొంచము శాంతింపుము. నీవాఁడుదానవైనను వివేకము గలదానవుగాని సామాన్యురాలవుగావు అట్టినీవే త్వరపడిన నేనేమనఁగలవాఁడను. ఇందేదియో యూహించుట కవకాశములేని మోసము జరిగిపోయినది. ఈహంతకుఁడెవ్వఁడో మిక్కిలిచతురుఁడు. కాదేని నీకాప్తుండన గునాజేతనేయాతఁడు సొమ్మెట్లుబంపఁగలఁడు. ఈమోసమెట్లు జరిగినదో యూహించుటకైన నవకాశములేదు. నేనింటియొద్ద బయలుదేరునప్పుడున్న యగ్గిపెట్టి పూర్తియైపోవుటచే బాజారులో క్రొత్తపెట్టినిగాని యక్కడనే చుట్టఁగాల్చుకొంటిని ఇదిగో చూడుము. ఈక్రొత్తపెట్టిపై పుల్లరావుఁ డొక్కటియేయున్నది. అప్పుడు దీనినిండఁ బుల్లలున్నవి. నాకంగారఁ జూచితిని చుట్టగాల్చుకొని యగ్గిపెట్టిజేబులో పెట్టితిని. ఆపెట్టియెప్పుడెట్లుపోయినదో? ఇదియెప్పుడెట్లు నాజేబులోనికి వచ్చినదో భగవంతునిపాదములాననే నేనెరుగను. ఈరహస్యమెల్లను గనిపెట్టెదను. ఆయుత్తరమందేమి యున్నదో జూడనిచ్చెదవా?

ఆవాక్యములాలించి శారదయొక్క నిట్టూర్పువిడచి యుత్తర మాతనిపై బడవేసినది. కేశవరావా యుత్తరమందుకొని కంపితస్వరముతో నిట్లు జదివెను.

శారదా!

నేను పురరక్షకాధికారులకు బంపిన యుత్తరమునుగాంచినిన్నుఎటులైనను బంధింప వలయునని విశ్వప్రయత్నమొనరించుచుండిరని వింటిని. వారెట్టిప్రయత్నమొనరించి నదియు నేను స్వయముగా జూచితిని. నేను గనుక వారి హస్తంబుల నుండి దాటితినిగాని మఱియొకరైనచో బోలీసువారికి జిక్కియే యుందురు. నాయట్టివాడు మెచ్చుకొనుటయే వారికధిక గౌరవమని దలంపుడు. అందుచే నేను స్వయముగా నీదర్శనమున కురాక:—భయపడిగాదుసుమా? నేను వచ్చినచో నన్ను బట్టుటకు నా చెంతకు రాకమానరు. అట్లువచ్చినవారెల్ల జావవలసినదే. నిష్కారణముగా రక్తపాత మొనరించుట కిష్టములేక నేను స్వయముగా నీదర్శనమునకు రాక యీనీసోదరతుల్యుండగు కేశవరావుచే నేను నీకు భరణముగా నొసంగెదననిన వేయి రూపాయలును (ఒక్క లేనోటు) నామాటప్రకారము నేను బంపించుకొని యున్నాడను. ప్రవేశము గనవలయును.

నీనాథునకు నావలనగాని నాయనుచరులవలనగాని ప్రాణాపాయమెన్నటికిని రాదు.

"హంతకుడు,,

ఇట్లున్న యుత్తరమును కేశవరావుచదివి,, అమ్మా! నేను మాతృద్రోహినై పోయితిని. దుర్మార్గుడనైతిని. మందభాగ్యుడనైతిని లేఖావాహకుఁడను నేనగుటచే యనుమానింపవలసినవాఁడనైతిని. కాని నిజమునకు నేనేమియు నెఱుంగను. నామాట నమ్ముము. నేనట్టి యను మానమునకుఁ గుఱిగావలసినవాడనుగా నని నిరూపించుకొనుటకాధారములేదు.

ఎనిమిదవ ప్రకరణము.

శారదయభిప్రాయమేమి?

శార—మీరీ వృద్ధవేషముతో . నెక్కడకెక్కడకు బోయితిరి?

కేశ—ఈచుట్టుప్రక్కల నేసంచరించితినిగాని వేరెక్కడకును బోలేదు.

శార—మీరగ్గిపెట్టెఁగొన్న దుకాణదారునిపై మీకేమైన ననుమానముగానున్నదా?

కేశ—అక్కడగ్గిపెట్టెదీసికొని చుట్టఁగాల్చి యగ్గిపెట్టె జేబులో బెట్టుకొంటిని. ఇంకక్క డనుమానమేమి యుండును.

శార—అగ్గిపుల్లఁగీసి చుట్టఁగాల్చినపిమ్మట యగ్గిపెట్టె దుకాణముపైఁబెట్టితిరా? జేబులోబెట్టితిరా? బాగుగా జ్ఞప్తికి దెచ్చుకొనుడు.

కేశ—(ఆలోచించుచుండెను.)

శార—ఆదుకాణముపై నగ్గిపెట్టి యొక్కటియే గొంటిరా? ఇంకేమైనఁగొంటిరా?

కేశ—ఒకఅణాచుట్టలును, రెండుకిళ్లీలను దీసికొంటిని.

శార—చుట్టలన్నియు జేబులో పెట్టుకొని చుట్టకాల్చితిరా? చుట్టకాల్చుకొని తక్కినవి జేబులో పెట్టుకొంటిరా?

కేశ—చుట్టలన్నియు మంచివియిచ్చెనో లేదో, జూచుకొని, యొకటి కాల్చుటకు దీసికొని తక్కినవిదుకాణముపై నుంచి చుట్టముట్టించితిని. ఇంతలో నాతఁడు కిళ్లీలొసంగెను. అప్పుడగ్గిపెట్టెగూడ చుట్టలసమీపముననుంచి యాకిళ్లీలు నలిగిపోకుండుటకై యొకకాగితమునఁజుట్టి యప్పుడన్నియు జేబులో బెట్టుకొంటిని.

శార—సరే. ఆదుకాణదారుని మీరెఱుంగుదురా?

కేశ—నేనొక్కఁడనేగాదందఱును నెఱుంగుదురు. నేనీయూరువచ్చినఁనాటినుండియు వానిదగ్గఱనే నేనువాఁడుకొనుచుంటిని.

శార—ఆతఁడెట్టివాఁడు?

కేశ—చాలమంచివాడని వాడుక.

శార—మీరెప్పుడుగొంటిరీచుట్టలు.

కేశ—భోజనముజేసి వచ్చునప్పుడుగొంటిని. అప్పుడు పండ్రెండుగంటలయియుండును.

శార—అప్పటినుండియు మరల చుట్టగాల్చనేలేదా?

కేశ—కాల్చితివిగాని యది జేబులోని చుట్టగాదు. వాసుదేవరావుగారితో మాట్లాడుచుండగా వారు కాల్చుచునొక చుట్టనిచ్చిరి. అగ్గిపెట్టెగూడ వారిదే.

శార—మీరు దుకాణముద్దగల నున్నప్పు డెవ్వరైన నేమైనఁగొనుటకు వచ్చిరా ?

కేశ—చాలమంది వచ్చుచు, బోవుచునుందురు. అది చాల ప్రసిద్ధికెక్కిన దుకాణము.

శార—అప్పుడు మీతో నెవ్వరైనా మాటాడిరా ?

కేశ—మారురూపముతో నున్న నన్నెవ్వరును బోల్చుకొనలేదు.

శార—దుకాణదారుఁడో

కేశ—పోల్చుకొనలేదు. కావున నేనెవ్వరని యడిగెను

శార—మీరు చెప్పిన విషయంబులను దర్కించిచూడఁగా మీ యీ ఛద్మవేషము హంతకుఁడు బోల్చుకొని, మిమ్మనుసరించుచువచ్చి సమయమునకై నిరీక్షించి చుట్టగాల్చుకొని పైననుంచినయగ్గిపెట్టెను మార్చియుండునని తోఁచుచున్నది. అట్లయిన గావలెను. లేదా దుకాణదారుఁడుగూడ హంతకునకు జేలోపైనవాడైన గావలెను. లేకున్న

ఇంతలో దలుపుఁదోసికొని పద్మనాభుఁడు సంబవురు పోలీసు భటులతో బిరబిర లోనికి వచ్చెను. కేశవరావు తని సంరంభమును గాంచి భయభ్రాంతుఁడయ్యెను.

పద్మ:—అమ్మా ! సొమ్మందినదా?

శార:—ఆహా! అందినది. ఇదిగో సొమ్ము.

పద్మ:—నీకు సొమ్మిచ్చినవానిని బట్టుకొనుటకై మా కేలసాజ్ఞలేదు.

శార:—సొమ్మిచ్చిన వారింక నిక్కడినేయున్నారు?

పద్మ:—ఏడీ? అని యిటునటుంజూచి యడిగెను.

శార:—కేశవరావుగారే సొమ్ముదెచ్చిరి?

పద్మ:—నిజమే.

శారద జరిగినవిషయమంతయు నెఱింగించెను. కేశవరావు వంచినశిరమెత్తలేదు, విషయమంతయు నెఱింగించిన పిమ్మట శారద యిట్లనియెను,

కుమారా! నడచిన విషయములనుంబట్టి కేశవరావుగారిని బంధింపవలసినదేగాని నిజమాలోచించి చూచినచో వీరుమాత్రమా హంతకుని మిత్రులుగారు. ఈసంగతి నీకును నాకును మాత్రము దెలియును. ప్రపంచమందరకును దెలియదుగదా? కావున నీవుతాణాకరిగి హంతకుని యుక్తప్రకారము గాముల్ళపూడి కేశవరావుగారు సొమ్మొసంగిరని దెల్పుము. వానిని బంధింతుమని దొరతనము వారనినచో, నీవు వీరికి జామీనుండి జామీనుపత్రముపై సంతకముజేసినచో వారె ప్పుడు గోరిన నప్పుడు కేశవరావుగారిని జూపింతుమనుము. పోయిరమ్ము. న [illegible] మీఱజాలక వెడలిపోయెను.

శార — సోదరా! ఆదివారపుమచ్చట యీవిధముగా సమాప్తమైనది. మనకడుగడుగునకు విఘాతములువచ్చుచున్నవి. కానిందు ధైర్యస్థైర్యములున్నవారినిట్టి విఘాతము వేమియుఁజేయవు. చేయఁజాలవు. యామేనమామ తెచ్చిన కాగితపు ఖండములలోని రహస్యమును గ్రహింప వలసియున్నదిగదా? కావునశ్రమయని యాలోచింపక భోజనమొనరించి వాసుదేవరావుగారిని వెంటబెట్టుకొని వచ్చెదరా?

కేశ — తప్పకవచ్చెదను. సోదరీ! నీయనూనకరుణా విశేషంబునకుఁ బాత్రుండనగుటచే నెప్పటియట్లు గృహమున కరుగుచున్నాను, లేకున్న బందెకరుగ వలసినదే. నీయుపకారమునకుఁడగిన ప్రత్యుపకారము జేయుటకు భగవంతుఁడనుగ్రహించుఁగాక.

అని కేశవరావు వెడలిపోయెను.

పాఠకమహాశయులారా! కేశవరావు గుణమెట్టిదియో మీరూహించుకొని శారద వానికభయమిచ్చుట మంచిదియో చెడ్డదియో నిర్ణయించుఁడు. చెడ్డదియేయని మీకుదోచినచో శారదా పద్మనాభము లొక్కసారిగా నతఃపాతాళమున కడఁగిపోవు సమయమాసన్నమైనదని యామె తెలివి తక్కువను గూర్చి విచారింపుఁడు. మంచిదియేయని మీకుఁదోచినచో ఖండేముఖులి శారదయగు శారద తెలివితేటల కభినందింపుఁడు. అంతకంటె జెప్పవలసినదేమున్నది?

తొమ్మిదవప్రకరణము



లేఖలోని మర్మము.

మాధవరావు తెచ్చిన కాగితపు బీలికలను బ్రతిపీలికలు నాలుగు రచియుంచిరి. వాసుదేవరావు. కేశవరావు, పద్మనాభము, శారద వీరునల్వురును, దలొకప్రతియుదీసికొని దాని మర్మమును గనిపెట్టవలయునని బ్రయత్నించుచుండిరి. రాత్రి సుమారు పదిగంటలు కావచ్చినది. ఇంతవఱకేమియు లాభకారికాలేదు. అప్పుడు వాసుదేవరావు, కేశవరావున్నగదిలోనికివచ్చి,, సోదరా! ఈరహస్యమింతట తెలియదు, ఒకటిరెండు దినములైన నాలోచింపవలయునేమో? మనము గృహములకుబోయి రేపుమరల బరీక్షించుదము. పోవుదమా? అని యడిగెను. ఇరువురును గలసి శారద కడకరిగిరి. అప్పుడే తల్లితో మాటలాడవలయునని పద్మనాభము శారద గదిలో బ్రవేశించెను. సోదరీ! యని బిల్చుచు కేశవరావు, వాసుదేవరావుగారుగూడ గదిలోనికివచ్చిరి. పద్మనాభము వారినిగాంచి:—

పద్మ:—మహాశయులారా! లేఖలోని మర్మమేమైన దెలిసినదా?

కేశ:—ఇది సామాన్యమగు లేఖకాదు ఈరహస్యమునుగనిపెట్టుటకు నాలుగైదు దినములైన గావలెను.

పద్మ:—నిజమేగాని యాలోచనాపద్ధతియు, లేఖలోని మర్మమునుగూడ నాకవగతమైనది. కాని యీలేఖావిధానము మాత్రము మిక్కిలికొత్తది.

కేశ:—కావుననే మేమెంత కష్టపడినను నీయుదంతము దెలిసినదగాదు.

వాసు:—పద్మనాభమూ! ఆలేఖలోని మర్మమునీవు గనిపెట్టితివా? దానిరహస్యమెట్లెఱింగితివో విశదీకరించి యందలి భావమేమో చెప్పుము.

పద్మ:—ఇదిగోజూడుము. ఇప్పుడీ ముక్కలన్నియు, యెడమనుండికుడికి వ్రాయంబడియున్నవిగదా? మనమిప్పుడింకొక పదునైదుతెల్లని కాగితపు పీలికలను గైకొని వానిపై నిలువుగానే ముక్కకాముక్క విస్పష్టముగా పైనుండి క్రిందకు వ్రాయవలయును. అట్లువ్రాసినచో మనమిదివఱకు జదివిన యట్లుగాక పైనుండి క్రిందకుం జదువవలసివచ్చును. ఇంతివఱ కర్థమైనదా?

వాసు:—నీవట్లు వ్రాసియున్నచో మాకొకమారుజూపుము.

15

ఇదిగో జూడుడని పద్మనాభమాముక్కలను జూపెను. ఆముక్కలీక్రిందవిధముగా నున్నవి.

				12	11			5						
	[illegible]	[illegible]	మ	[illegible]	ము	[illegible]	[illegible]	మే	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
	[illegible]	హా	లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	మం	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ం
	మ	మి	ం	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
	వి	వ	రా	[illegible]	టం	[illegible]	[illegible]	వ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
	కుం	వ	ము	[illegible]	వ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
యా	మే	[illegible]	[illegible]	[illegible]	ము.	[illegible]	[illegible]	వి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	మ	వ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	వ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
యె	వి	వ్ర	[illegible]	[illegible]	[illegible]	[illegible]	వ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	లి
మ	[illegible]	తె	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
యి	[illegible]	ము	[illegible]	[illegible]	ము.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
సి	వి	[illegible]	మ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
పిం	పిం	మ.	ప్ర	మ	[illegible]	మ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
న	వె	ప	[illegible]	[illegible]	మ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ము	[illegible]	[illegible]	గా	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	నం	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	మ	కూ	వ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ము

ఆముక్కలన్నియుఁ బాగుగాఁ జాలసేపు బరిశోధించిరి. వారికేమియు బోధపడలేనట్లున్నది. అందుచే “పద్మనాభముగారూ! ఈముక్కలుమాత్ర మేమియర్థముం జూపుచున్నవి? అనివాసుదేవరావనియెను.

పద్మ:—బాగుగా గమనించితిమా? ... 1, 5, 9. 1? 15, అనునంకెలున్నవి జూచితిరా? ఒకకాగితముపై బన్ను దునగడుగీచి యాగళ్ళలో నీయైదుముక్కలను యాయాయంకెలుగల గడులలో నుంచుము. ఇంకపదిముక్కలు మిగిలిపోవును. ఆమిగిలినముక్కలామిగిలిన గడులలో క్రమక్రమముగా నర్థముజూచుకొనుచు నమర్చుము. ఇంతకంటెను సులభమగు మార్గమింకొకటున్నది. ఇప్పుడిట్లు వ్రాసినవానిలో నాఖరువరుసలోని యక్షరములన్నియు యెడమనుండి కుడికి దీసికొనుము. అట్లుదీసినయక్షరములుకూడ పదునైదేగదా? దానివలన నేదైననొక వాక్యమేర్పడుచున్నదేమో జూడుము. వెంటనే చెరియొకపీలికపైనను నిట్లు వ్రాసికొనిరి.

12 15 5 19 ,,

“దైమకూవడకగునన ట్లగాలు ... ము,,

శోధించిరి. అట్లు చాలవరకుజూచి పద్మనాభముగారూ! కొంతవరకువచ్చి నైదక్షరములు మిగిలిపోయినవి. అని వాసుదేవరావనియెను.

పద్మ:—వచ్చినవాక్యమేమి? మిగిలిన యక్షరములేమి?

వాసు:—దైవమునుకూలుండగుగాక. అనువాక్యము

వచ్చి ''ననట్లపము,, అను నక్షరములు మిగిలిపోయినవి. కాని నివికూడ నిందు జొనుపవచ్చునని జూచుచున్నాను.

కేశ:—ఆహా! అట్లక్షరములు మిగులవు నేను చేర్చితిని దిగో జూడుడు.

1 5 9 13ను 15

దైవము మనపట్లనను కూలుండఁగాక,,

అనువాక్యమువచ్చినది. ఇప్పుడిదియెట్లు చేర్చవలసినదో తెలిసినది.

వాసు:—ఏదియట్లుబోధపడినదో జెప్పుము.

ఆకాగితపు ఖండములలోని యర్థములేని యక్షరములను మిగులశ్రమతో నిల్లు తగులబెట్టిన పద్మనాభముయొక్క తెలివితేటలకు వాసుదేవరావును కేశవరావును మిగులనభినందించిరి. ఆ యుత్తరమింత చమత్కారముగా వ్రాసినవానినెంతయో పొగడిరి. వాని తెలివితేటలు కలరని. కాని యేమిలాభము? కొండనుద్రవ్వి యెలుకను బట్టినట్లు అయినది విశ్వప్రయత్నముమీద నాలేఖలోని మర్మమెఱింగినగాని దానిని సృష్టించిన మహానుభావుఁడెవ్వఁడో యెరుంగుటకుందగినయాధారమేమియు దొరకలేదు. వ్రాసినవాని సంతకములేదు ఎవ్వరెవ్వరికి వ్రాసిరో యెరుంగుట కవకాశమేమియులేదు.

పదియవ ప్రకరణము.

అనుసంధానము.

ఇంతవరకు మౌనముగానున్న శారద యీయుత్తరము విని యిట్లనియెను.

ఈయుత్తరము నిక్కముగా మంచిరాజు నారాయణమూర్తియే మా మేనత్తయగు సుభద్రకు వ్రాసియున్నాడు. ఈయుత్తరమే నాను భిక్షుకుఁడామెకొసంగిన యుత్తరము. ఇది నిశ్చయము. ఆతఁడెక్కడనుండెనో గట్టిగా పట్టుకొంటిమేని సర్వమును బయటఁబడును.

కేశ:—అమ్మాయీ! మనమింతవఱ కంధకారకూపంబునఁబడి మార్గమెఱుంగక తబ్బిబ్బు బడుచుంటిమి. ఇప్పుడా యంధకారమును నశింపజేయు సూర్యోదయమైనది. ఇకఁ భయములేదు. ఇప్పుడు నేను నాస్వల్పబుద్ధితో నీయంశవిషయములకును ననుసంధానముజేసికొంటిని. అదియప్రస్తుతమై యుండనచ్చును. శ్రద్ధగా వినుము.

ఇందు మాధురమనియున్నదే యీమధురమే భద్రమాంబ. నీవనినట్లీ యుత్తరమా మంచిరాజు నారాయణమూర్తి మీయత్తకువ్రాసినదే. సుభద్రా నారాయణమూర్తిగార్ల పుత్త్రికయే భద్రమాంబ యిప్పుడుగానున్నది. ఆమె వించియుండుటవలన వారిస్వేచ్ఛకు భంగమువచ్చునన్నమాట, కావుననే

“ఆమెయాటంకము లేకుండఁ జేసికొనవచ్చును.” అనివ్రాసి యున్నాఁడు. ఇందుకుఁ దగిన మార్గములు రెండే.

1. ఆమెనెచ్చటనో నిర్బంధించి యుంచుట.

2. అంతలో నామెయాటంకము దీరదని తోఁచినచోఁ జంపివైచుట.

ఇంతకన్న నామెయడ్డు లేకుండఁజేసికొనుట కనువగు మార్గములేవియులేవు. ఆమె యేమైనదియు నిమర్శింతము. ఆ విషయమైయుంచి యీక్రిందిపంక్తులను జూడుము.

“నీకు కానుకగా సమర్పింప వలయునని
యొక విచిత్రంబగు వస్తువును జేయించితి
మనకోరిక చెల్లిన నాటిరాత్రి నీకది
యిచ్చి యొక్కముద్దు కరణముగా బెట్టుకొందు”

ఇందువలన నేమితేలుచున్నది? భ్రమరాంబ యడ్డులేకుండఁజేసికొని వారు సుఖముగానున్న రాత్రి యీవింతవస్తువు నామెకు బహుమతిగా నీయఁదలఁచినాఁడని తెలినదిగదా? ఇంక నీపంక్తులుజూడుము.

“నీమగనిని కాశీప్రయాణమునకు బేరే
పింపుము. సింహాచలమున నుంచుకొని
నపని నెఱవేర్చుకొనవచ్చును. నిశ్చయ
ముగా జరిగి తీరును నైరణ్యముతో నుందు”

వీని కాశీప్రయాణమొందులకుఁ గల్గెనో యిప్పుడు తెలిసినదిగదా? “సింహాచలమున నుంచుకొని నపని నెఱవేర్చుకొన

వచ్చును" వీరనుకొనిన కార్యమేదియో యిప్పుడు తెలిసినదిగదా? ఇంకసందియ మెందులకు?

వాసు—అగునగును చక్కగా నాలోచించితిరి.

పద్మ—ఇంకొక గొప్పరహస్యమీాకమ్మదెల్పుచున్నది. అదిగూడ చూడుడు.

సుభద్రికు నారాయణమూర్తితో బోవుట యిష్టమే గదా? అందుచే వీరనుకొనిన నాటిరేయి యెందులకో మెల్లగా తనసవతి బిడ్డనీవలకు దోడ్కొనివచ్చి నారాయణమూర్తికివప్పగించియుండును. ఆమె మెలకువగా నున్నచో మార్గమధ్యము నందమ్మల్లరిబెట్టునని దలంచి యామెను చైతన్యవిహీనంగా నొనరించుటకై విషచ్ఛురికద్వారా విషమెక్కించి యుందురు. వారి నివాసమీా విజయనగరమునకు సమీాపమ్మునసనే యుండును. అందుచే వారివైపునకే వచ్చియుందురు. మాతాతగారుచెప్పినట్లు శనివారమురాత్రిగదా యీాదొంగతనము జరిగినది సోమవారమురాత్రికి డి. పి. డబ్లియు ఆఫీసుప్రాంతమునకు వచ్చియుందురు. అప్పుడు భ్రమరాంబకు మత్తుదిగి యల్లరిబెట్టి యుండును. ఎట్లయిన నామెయడ్డములేకుండ జేసికొనదలంచిరి గావున నక్కడామెను వధించియుందురు. ఏదిమోమొక విచిత్రింబగు వస్తువును జేయించితిననియు, మనకోర్కె చెల్లిననాటిరాత్రి నీకది యరణముగా నిచ్చెదననియు వ్రాసియున్నాడుగదా? ఆవస్తువులే "సువర్ణచూళిక" యై యుండును. సందేహములేదు. మంచిరాజు నారాయణమూర్తియే హంతకుడు.

హత్యగావింపఁబడిన యువతి మాభ్రమరాంబ, భ్రమరాంబ జీవించియున్నప్పుడుకంటె చచ్చినప్పు డింకొక లాభమున్నది. అదియేమందురా? మాతాత యాస్తికింక సుభద్రకంటె యుత్తరాధికారులెవ్వరును లేరుగదా? వీనినికూడ యెక్కడనో మట్టుబెట్టినచో యాస్తియంతయు నామెకువచ్చును. ఆమెయు హంతకుఁడును నొక్కటియే గావున నామెయాస్తి యాతనిదే. ఇట్టి లాభమాతఁడూరక పోనిచ్చునా?

వాసు—ఓయీ! నీవుచెప్పినది బాగున్నదిగాని, విరిగిన విషచ్ఛురికయు, కత్తియు సూర్యనారాయణమూర్తిగారి యింటదొరికినవిగదా? గజ్జల కనకరత్నమిచ్చినవస్తువులుసాక్ష్యమిచ్చుచున్నవిగదా దీనికేమందువు?

పద్మ—వీరిరువురకును వైరముండవచ్చును. కాంతమ్మ ద్రవ్యమునకాసించి నరసయ్య కోరికపైనా మారణోపకరణములటకుపైనుంచి యుండినవని యన్నపూర్ణ యనుమానముఁ నరసయ్యహంతకునకు మిత్రుఁడై యుఁడవచ్చును.

వాసు—బాగున్నది. ఇదివఱకు హంతకుఁడెవ్వఁడో తెలిసికొనుటకై విశ్వప్రయత్నము జేసితిమి. తెలిసికొంటిమి. ఇంకవీనిని బట్టుకొని యురికంబమెక్కింపవలయును.

ఇంతవఱకు మంచముపై మేలుకొనియే బరుండి వీరి సంభాషణ మాలించుచున్న మాధవరావు దగ్గునలేచి ,,వధింపఁబడిన యువతి యురముపైగాల్చిన మచ్చయొకటున్నదని

మీరు ప్రకటన జేయించితిరిగాదా ? అనియడిగెను.

ఆహా ఉన్నది.

అని యందఱును యేకగ్రీవముగా ననిరి.

నా చిట్టితల్లికట్టి మచ్చయేమియులేదే. ఆమెయీమెయెట్లగును. అని మాధవరావనియెను.

ఆవాక్యములాలించి యందఱును నిశ్చేష్టులై పోయిరి.

పదునొకండవ ప్రకరణము.

ముందేమివిశేషము జరుగునో?

కుమారా! తుదకు మన యవస్థయెట్లువచ్చినదో జూచితివా? నానాటికీ రహస్యము గభీరమైపోవుచున్నది. మనమొక్క విషయమును బూర్ణముగా బరిచేయజాలకున్నాము. ఒకదానికై బ్రయత్నించుచుండ నింకొకటివచ్చి పడుచున్నది. ఇట్టియవాంతరములెన్నియో గల్పించుచుండ నింకొకటివచ్చి పడుచున్నది. ఇట్టి యవాంతరములెన్నియో గల్పించి యొకదానియందును మనము బూర్ణముగా నాలోచించుకొనుటకుందగినయవకాశము గలుగనీయకుండ నాహంతకుడు మనల నల్లరిబెట్టుచున్నాడు. మనముగూడ నొకదానియందును స్థిరచిత్తము లేక వాడేత్రోవజూపించిన నాత్రోవననుబడి పోవుచుంటిమి. మనమిట్లుపోవుచున్నంతకాలమును నాహంతకునకు క్షేమమే

నిజముగా మన తలకుమించిన వ్యవహారమిది. కేశవరావు వాసుదేవరావుగార్లుగూడ మనయట్టివారేగాని యంతగా బ్రజ్ఞా విశేషంబులున్నవారుగా గాన్పింపరు. వీరిసహాయమున మనకీ యాపదగడచుట కష్టము. ఇంక కాలహరణముచేయుటవలనఁ గూడ లాభములేదు. నీవు రహస్యముగా విశాఖపట్టణము నకుఁబోయి పోలీసుకమీషనరుకీ యావద్వృత్తాంతమును నెఱింగించి, ప్రస్తుతపరిస్థితులన్నియు వివరముగాఁ దెల్పి, మనకీ విషయమున సహాయము జేయవలసినదిగా గోరుము. వారిని సహాయముగా వేసికొనకున్నచో మన ప్రతినిధులిరువురు విపరీతము గామారిపోవుదురు. మనము స్వరూపనాశనము పొందుదుమను భయముదయించుచున్నది. నీకు నేను జెప్పవలసినదేమియున్నది. ఉత్తరములన్నియు దోడ్కొనిపోయి వారికి జూపింపుము. నీవు వెడలిరమ్ము. నీవెచ్చుటకు వెడలినదియు నీకును, నాకును, దక్క మూడవవాఁడెఱుంగరాదుసుమా? నీవు వెడలుము.

వెంటనే వలయుసన్నాహముఁ గావించుకొని వెడలుటకు సిద్ధముగానుండగా కేశవరావరుదెంచి పోవకే! హంతకుఁడెవ్వఁడాయని మనము బుఱ్ఱబద్దలు కొట్టుకొనుచుంటిమి. ఆతఁడు మనలను తోలుబొమ్మలనాడించుచున్నాఁడు. ఎంతమాయకాఁడు.

శార:—సోదరా! మఱలనేమేని నూతన విశేషమున్నదా?

కేశ:—వీరఁడు కారాగారమునుండి తప్పించుకొని పోయినాఁడు.

శార:—ఎప్పుడు? అని యాశ్చర్యముతో ననెను.

కేశ:—నిన్నటిరాత్రియే.

శార:—పహరావాండ్రేమైరి.

కేశ:—వారు మెలకువగానే యున్నారు. వాని స్నేహితులెవ్వరో జనుదెంచి యర్ధరాత్రియున రెండవకంటివాఁడెరుంగకుండ కారాగారపు నడికప్పుగోసి యందుండి యాతనిని దప్పించివేసివాఁడు. వాఁడు పోవునప్పు కొక యుత్తరముదుంచి పోయినాఁడు.

శార:—బాగు. వారు జేయవలసిన కార్యములయందుశ్రద్ధనుంచరు. ఆయుత్తరమేది?

కేశ:—ఇదిగో అని యిచ్చెను.

శారదా యుత్తరమిట్లు జదివెను.

* * మరలనన్నుఁ బట్టుకొనినచో మీాప్రజ్ఞావిశేషంబులగపడును. శారద కెంతతెలివితేటలున్నవియో బరీక్షింపవలయునని యే నీదొంగయుత్తరము దెచ్చితిని. శారద నిజముగా వివేకశాలిని. కావున యామెనుగూడ నెప్పుడో హారంబుగా బంధించివైచెదను. మాకపజయమెన్నటికిని లేదు. కారాగారగృహప్రవేశ మొనరించుటకై శారదను సిద్ధముగానుండుమనుఁడు. ఇంతతో మాకు వైరి నిశ్శేషమగుచు. శారద

నుబంధించిన నాటిరాత్రి హాయిగా నిద్రపోయెదము.

హంతకునిసమ్మతిని

„వీరన్న,,

కేశ—సోదరీ! ఎందులకైనను మంచిది. నీవుకొంతకాలము గూఢముగానుంట మంచిదని నాయభిప్రాయము. నాగృహమునందున్న బోనీయునికి యెవ్వరికిని దెలియదు.

శార—ఆలోచించి రేపు దెల్పెదను.

కేశ—ఈ త్రియే వారనుకొనిన దారుణమునకు కుపక్రమింతురేమో?

శార—కానిండు. వారునన్ను పట్టుకొనజాలరు.

కేశ—ఎందుచేత?

శార—దానికొక రహస్యమున్నది. దానినేరికిని దెలుపను.

మారుమాటాడక కేశవరావు వెడలిపోయెను.

శారదయాయుత్తరముగూడ పద్మనాభమున కొసంగి వెంటనే విశాఖపట్టణము బంపించెను.

వెంటనే శారద వీధిగుమ్మమునకు లోపల నొక గజమువరకును, పెరటిగుమ్మమునకు లోపలనొక గజమువరకును నిదివరకు పనిలేకపోయిన పాతయెలక్ట్రిక్ బాటరీ భద్రపరచి తనగదిలోనున్న మంచముల కామరతగిలించినది. బాటరీ పనిచేయుచున్నదో లేదోయని చూచినది. చక్కగాపనిచేయుచున్నది. వెంటనే కాళ్ళకును చేతులకును రబ్బరుతొడుగులను

ధరించి? నిశ్చింతతో నుండెను. ముందేమి విశేషములుజరుగ దలచియున్నవో యేమో యెవ్వరెరుంగుదురు.

పంచత్రింశత్ప్రకరణము.

కాలకాక్రోదరకూటము.

సూచికాభేద్యంబగు కారుచీకటి పలుదెసల యంద లుముకొనియుండెను. తెల్లవారుట కింకెంత కాలములేదు. మూడుగంటలయినదో లేక పావుగంటయో, అరగంటయో తక్కువయుండునో సరిగజెప్పుటకు వీలు లేకుండగా నిచీకటిమాత్ర మింకను బూర్తిగానుండెను. అట్టితరుణంబున, కలిసినస్త్రధార జేయుగు నొకయువతి శిరముపై గంపబెట్టుకొని విసవిస నడచి వచ్చుచుండెను.

మార్గమున కిరుపార్శ్వములయందును గొంచెము దూరములో గొండలున్నవి. అట్లువచ్చుచున్న నా యువతికొక "సన్నని యీల" వినంబడినది. ఆ యీలవిని యామె తటాలున నాగిపోయినది. ఇటునటుజూచుచుండెను. మరలనట్టి యీలయే వినంబడినది. ఆమె చకితయై యట్లే యాగిపోయెను. ఆప్రాంతములయందుం జోరుల కాటపట్టుగా నుండునాయనీ చెప్పుచుందురని యామెయెఱుంగును. అందుచే నేదియోయపస్వ

దళమాపాత్రింతముసందప్పుచుండెనని యామెగ్రహించి యిటు నటుఁజూచినది. కాని యాఘోరాంధకారమున నేమిగన్పడును? ఇంతలో మరల నొకయీలవినఁబడినది. ఆమెమరి కదలలేదు. ఇంతలో దనకీరువదిగజముల దూరములోఁగల పల్లపుబాట లోనికెవరో దిగుచుని మోన్నతంబగు సచ్చోటకూలఁబడిన ధ్వనివిని యామెమరింత నిశ్చేష్టమైపోయెను. ఆవెంటనే "దెబ్బతగిలినదా?"

"లేదు. లేదు"

"జాగ్రత్తగారమ్మా"

ఈవాక్యములుగూడ నామెకు వినంబడెను. ఆమెయాలోచించుకొనియెనోగాని, యక్కడినుండియే క్రిందకుదిగి మిక్కిలి మెల్లగా వారిని సమీపింపనయునని బోవుచుండెను.

ఎంతసాహసము? ఎంతధైర్యము? సూచికాభేద్యంబగునట్టి రాత్రిసమయంబున — తోడెవ్వరును లేనితరుణమున సరియైనబాటలేక — కంటకయుతంబగు స్థలంబున — నెత్తిపైబరువుతో — దొంగలగుంపెంచినచోఁ దన్నేమిజేయుదురో యను భయమైననులేక — మిక్కిలిచురుకుగా — కాలుజారకుండ — ఒక్కముల్లయినఁగుచ్చుకొనకుండ — రాజబాటంబట్టి పోవువారికంటెవేగముగ — పట్టణపుల నేడులవాడికంటె చాకచక్యముతోనడచి — వారికి నిరువదిగజముల దూరములో నేనిలిచెను. ఆమెవారినిబూర్తిగా కలిసికొనఁగలదు. కాని యింకను ముందునకుబోయినచో బ్రమాదమువచ్చునని భయపడి నామా

టలువినఁగలిగినంత దూరములో నాఁగిపోయెను. ఆమెకీదిగువ రీతిగా వినంబడెను.

ఒకఁడు—ఇంతాలస్యంబైనదేమి ?

రెండు—ఆలస్యమునకేమిగాని చాలవఱకు మనరహాస్యము వారికి దెలిసినది.

ఒక—ఎట్లు తెలిసినది ?

రెండు—ముసలివాఁడిచ్చిన కాగితపుఁజీలికలవలన

ఒక—ఆయుత్తరమును వారు తర్జుమాజేయగలిగిరా ?

రెండు—ఆహా !

ఒక—అట్లయిన మనపైనొక కన్నుంతురనిన మాటయే. సరే. చచ్చినది భ్రమరాంబయని స్థిరపఱచిరా ?

రెండు—చచ్చినదాని యురముపైఁగాల్చిన మచ్చయున్నదనియు, తనకూతునకట్టి మచ్చలేదనియు, ముసలివాఁడు వాదించుచున్నాఁడట.

ఒక—మగలను పట్టుకొనుటకు వారేమైన మార్గమూహించిరా ?

రెండు—ఇంకను వారేదియు స్థిరపరుపలేదు.

ఒక—సరే. ఆసంగతి యట్లుంచుము. అన్నపూర్ణయు కాంతమ్మయు నాచేతులనుండి దప్పించుకొనిపోయిరి. వారేమి చేయుదురో ? ఎక్కడనుండిరో ? విజయనగరమువచ్చిరా ?

రెండు—తప్పించుకొనిపోయిరా ? అట్లయినవారిని బట్టుకొనుటకు మనముచాల జాగ్రత్తగా నుండవలయును.

ఒక—ఆమెకీరహస్యములన్నియు దెలియునా ?

రెండ—తెలియవుగాని నరసయ్యబంధెలోనున్నాడా ?

ఒకడు—ఉన్నాడు.

రెండ—కాంతమ్మ నన్నెఱుంగదు. అందుచే భయములేదు. నరసయ్యనుమాత్రము భద్రముగా జూచుచుండుము.

ఒక—మనకాతని భయములేదు. ఇప్పుడేమి చేయుదము.

రెండ—అన్నపూర్ణను, కాంతమ్మను వెదకి బంధించుట. తరువాత శారదను, పద్మనాభమును కత్తికెఱజేయుట.

ఒక—చంపివైచుటయే

రెండ—ఇదివఱకు వారిజోలి మనకెందుకని యనుకొంటినిగాని వారిరువురును నీకు మేకగునురు. ఇంక నూరకొనరాదు.

ఒక—దీనికి నాసహాయ మగత్యమా ?

రెండ—అగత్యమే.

ఒక—వేయిరూపాయీల నిచ్చినచో వారిరువురి శిరములును నీకు గానుకగా నిచ్చెదను. అందర్ధభాగ మిప్పుడును, కార్యానంతరమున మిగిలినదియు నీయవలయును.

రెండ—ఇదిగో తీసికొనుము. రేపురాత్రి యేబనిపూర్తిగావలయును.

ఒక—సరే. రేపురాత్రి రెండుయామముల వేళకు వచ్చెదను.

రెండ—తప్పకరమ్మా. పోలీసువారందఱును మనకు సహాయులే. రమ్మి. రమ్మి. ఇంక నేబోయెద. అని యాతఁడు వెనుదిరిగెను. అంతకంటె ముందుగా మన మలినవస్త్ర ధారిణి యు వడివడి రాజబాటపై కిఁబోయి యేమియు నెఱుంగనిదాని వోలె నడచుచుండెను. కొంతనేపటికా రెండవవాఁడామెను దాటిపోవుచు నామెనుజూచి "ఎవరునీవు" అని ప్రశ్నించెను.

యువ—బాబూ! గొల్లదానను,

రెండ—ఎక్కడనుండి వచ్చుచుంటివి?

యువ—రామతీర్థములనుండి.

రెండ—ఎక్కడకు బోయెదవు?

యువ—పెరుగమ్ముకొనుటకు విజయనగరము బోవు చుంటిని.

రెండ—అట్లనా? అని యాతఁడు కొంతదూరము న డచి మరల వెనుదిరిగి నీపేరెవ్వరే గొల్లా?

యువ—బాబూ! పద్దమ్మండి.

రెండ—నీవు గురచి నెఱుంగుదువా?

యువ—ఎఱుగుదునండి.

రెండ—అదిమాకు వాడుకసరిగా దొరకుటలేదు. మాకు దినమునకు రెండుముంతలు గావలయును. నీవుమాకు వాడుకగా నీయఁగలవా?

యువ—ఇచ్చెదనండి. తమయిల్లెక్కడ బాబా!

రెండ—కమసాలి లింగరాజు నెఱుంగుదువా?

యువ—ఎఱుంగుదునండి.

రెండ—రేపు నన్నక్కడ కలిసికో! నేనులేకున్నచో మంతలక్కడనిమ్ము. డబ్బులాతఁడిచ్చివేయును?

యువ—చిత్తము.

రెండవవాఁడు విసవిస నడచిపోయెను. పాపమీయువతి యెన్నియో విధముల నాతని వదనమును జూడవలయునని జూచినది. చీకటిలో నెట్లామెకోర్కె దీరును.

పదమూఁడవప్రకరణము.



గొల్లది యెవ్వతె?

తెలతెలవారుచున్నది. ఇంకను వీథులలో జనముల సందడిలేదు. ఇట్టితరుణంబున నొకగొల్లది జనార్దనరావు నింటి ముంగలనాగి ,,అమ్మా! అమ్మా!" అనిపిలచెను. ,,ఆఁవచ్చుచున్నాను. ఎవరువారు" అనిశారద తలుపు దెరచుకొని యీవలకువచ్చెను.

,,అమ్మా! నేనుమీతో మాటలాడుటకు వచ్చితిని. కొంచెము రహస్యము. సమయమిచ్చెదరా,,

నీవెవ్వతెవు?

నాయుదంతయు మీకిప్పుడు చెప్పుటకు వలనుగాదు. నన్నన్న పూర్ణమ్మగారు బంపించిరి. ఆలసించుటకు పీలులేదు. వేగబోవలయును.

ఎక్కడకుబోవలయును?

నాకుచాలబనులున్నవి. మీకిప్పుడు చెప్పుటకవకాశము లేదు.

అట్లయిననిన్ను నమ్ముటకు నాకిష్టము లేదు.

అమ్మా? అట్లనకుము. శత్రు మధ్యమునందున్న నీకొక్క వార్త దెలుపవలయునని వచ్చితిని. నీవు న్ను నమ్మనను ట భావ్యముగాదు. ఇట్లందువని భావించుకొని దానికిఁ దగిన యేర్పాటు మీదనేవచ్చితిని. ఇప్పుడుగాకున్న నిన్నింకొకప్పుడైన నమ్మెదవు. కానిండు ఈయుత్తరముజూచుకొనుడు. సర్వమును విశదమగును. అనియొక కాగితమిచ్చి విసవిసనడచి పోవుటకు బారంభించెను.

శార—గొల్లా! మాట మాట.

గొల్ల—నేనువచ్చిన పనియైనది. ఆకాగితమునందున్నది. బాగుగాజూచుకొనుము. నాయెడల నమ్మకమున్నచో నం దున్నట్లుజేయుము. ఇంకనేనాగను. వారముదినములలో హం తకుఁడెవ్వఁడో యన్నపూర్ణ స్వయముగా నీకెరింగింతునన్నది. అనిచెప్పి యాగొల్లది సందుగొందులఁబడిపోయెను.

శారదయు నొకటిరెండు నిమిషముల ల్లెజూచి యింక

నాగొల్లది రాదనుకొని లోపలకుబోయి యాకాగితమును జూచె చెను. అందిట్లున్నది.

> నీకీనమాను తెచ్చిన యుత్తరమువ్రాసిన దుర్మార్గుడు వేయిరూపాయీల లంచమున కాసించినిన్నను, నీకొమరుసని, నేటిరాత్రి రెండుఝాముల వేళ చంపుటకంగీకరించినాడు. నా చెవులారవింటిని. తక్షణము పారిపొమ్మ. లేకున్న ప్రమాదముసిద్ధము.
>
> పోలీసువారి నెన్వరిసమ్మకము. ,,గొల్లది,,

సరే. వీరన్నగారు వ్రాసియేయున్నారు. వారుబంధించెదనని వ్రాసినారు. వీరెవ్వరో? ఎవ్వరోయననేల యీయుత్తరప్రకార మాలోచించిన యీమహానుభావుడు మంచి రాజునారాయణమూర్తి యేగదా? వేయి లంచమున కాసించి నన్నీరాత్రియే రెండుఝాముల వేళ వధింపనున్నాడా? వీడీరాత్రి నాయింటికి వచ్చునా? వచ్చి సంపూర్ణజయముగాంచునా? దుర్మార్గులకే జయమబ్బునా? చూచెదగాక.

ఈగొల్లయువతి యెవ్వతై యుండును. నిక్కముగా నీమె సన్నపూర్ణమ్మయే బంపించియుండునా? లేక యీమెయే యన్నపూర్ణయైనప్పుడుగాని, అన్నపూర్ణ బంపినమనిషియైనప్పుడుగాని ,,నేను నిన్ను నమ్మనన్నంత" మాత్రమున నిట్లు కోపించుకొనునా? శత్రుపక్షమందుండినది యెరుగదా? అట్టియెడ తన నిజవృత్తాంతము నాకెరింగింపకుండ తన్నెట్లు నమ్మెదననుకొన్నది. ఇదికూడ శత్రువుల మోసమేయగునా? అయి

నచో నన్నిట్లు భయపెట్టుటవలన వారికేమిలాభము? ఇదిభయపెట్టుటయగునా? నిశ్చయముగా నీరాత్రివచ్చెదరా? ఒకవేళవారు వచ్చుటయేదటస్థించినచో మరలఁబోవగలరా? ఏమోగాని యన్నియు సందేహములుగానే యున్నవి. పోలీసువారిని నమ్మవలదని యేలవ్రాసెను? కేశవరావు, వాసుదేవరావుగార్లుగూడ నాకుశత్రువర్గములోని వారేనా? విషమావస్థవచ్చినది. నమ్ముటకును, నమ్మకుండుటకునుఁగూడ వీలులేదు. కానిమ్ము భగవంతునిపై భారమువైచి నాప్రయత్నములోనే నుండెదను. పిమ్మట యేమిజరుగునో చూచెదగాక.

ఇట్లనుకొని లోనికరిగి యేమియో సవరణజేయుచుండెను. ఇక్కడ దక్కడ నక్కడదిక్కడ బెట్టుచుండెను, ఎలక్ట్రిక్తీగలు తానుబరుండుగదిగోడలకెల్ల దగిలించెను. నేలపై బాగుగా బఱచెను. వీటెన్నంటిని కలిపి తనమంచమునకిదివరకు దగిలించిన విద్దతీగకు గలిపెను. మరనొక్కి చూచెను విద్యుచ్ఛక్తి బాగుగాబనిచేయుచుండెను. కాలిబ్బరు తొడుగులను దీసివైచి మంచమునకు దగ్గరగానున్న తీగలపై బాదముంచెను. వెంటనే విద్యుచ్ఛక్తి బనిచేయఁబ్రారంభించెను. పిమ్మట మరనొక్కి మరలతొడుగులను దొడిగికొని యింటిలోని పనిచేసుకొనుటకై బోయెను. మాధవరావును బిలచి విషయమంతయు నాతనికెఱింగించి రామయ్యా! నేటరాత్రి మంచిరాజు నారాయణమూర్తి నీ సహాయమునకై వచ్చును. సిద్ధముగా నుండుమని,,యనిచెను.

అమ్మాయీ! అతఁడువచ్చినచో నేనుచచ్చుట సిద్ధము. ఆదుర్మార్గుఁడు నాయాస్తినంతయు నన్నుఁజంపి లాగవలయునని జూచుచున్నాఁడు ఏదిదారి? అనియనెను.

శారద మాధవరావునకుఁ దనయేర్పాట్లులన్నియుఁజెప్పి యాతనిని భయవివర్జితునిజేసెను........

సాయంత్రమూఁరు గంటలయినది. పద్మనాభమరుదెంచెను. తల్లిని గాంచి అమ్మా! రామసింగు మహాశయుని దర్శనమైనది. ఆతనితో మాటలాడితిని. అనెను.

శారదయు కుమారుని లోనికి దోడ్కొనిపోయి భోజనమిడి యాతఁడొక్క నిమిషము విశ్రమించిన పిమ్మటయిట్లనియెను.

కుమారా! ఏమిజరిగినది?

అమ్మా! వారికి నమస్కరించుకొని మనదురవస్థనంతయు జెప్పికొని మమ్మురక్షింపక తప్పదని వేడుకొంటిని. అతఁడును గడచినరేయి యెల్లనన్ను జాలబ్రశ్నించెను. అడిగినదానికెల్ల నాకుదెలిసినంతవరకు సమాధానమిచ్చితిని. నేనుచెప్పినదంతయు దననోటుబుక్కులో వ్రాసుకొనెను. మనకువచ్చిన యుత్తరములన్నియు జూపించితిని. నాయొద్ద నంతయునువిని. యీయుత్తరములన్నియుఁ జూచి యొక్కనిముషమాలోచించి.

నీచెప్పినదంతయుగదవోలె నున్నదిగాని యదార్థచరిత్రమువోలెలేదు. ఇదంతయు నిజమైనయెడల హంతకుని బట్టుకొనుటకొక చక్కనియుపాయమున్నది. అది ప్రయోగించెడి

వాగి నేర్పునుబట్టి పనిచేయును. సరే. నాకు మీజనకునియం దుగల నభిమానంబు పెంపునేనీకార్య మత్యంత శీఘ్రముగా నెఱవేర్చుటకై బ్రయత్నించెదను. కాని నేనిప్పుడు కొండకిర్ల యును, రాయవరమును వెడలివలసియున్నది. నేఁడేప్రయాణ మైపోవలయును. నీవును సమయమునకే వచ్చితివి. వారము దినములలో దిరిగివచ్చి మూఁడుదినములలో గధ ముగించె దను. మీకువచ్చిన భయంబేమియులేదు. ఒకానొకవేళ నేది యైన బ్రమాదము వచ్చునను ననుమానములుదట్టినచో మీ యమ్మగారితో నిక్కడకిప్పటివలెనే రహస్యముగా రమ్ము. ఆరహస్యమును నేనే బ్రయోగింపవలయునుగాని మీరెవ్వరును బ్రయోగింపఁజాలరు. మీరిదివఱకే వ్యవహారమంతయు బాడు చేసితిరి. ఏమైనను యింకనుముదురబెట్టకుండ వచ్చితివంతియే జాలును. పొమ్ము. అని నన్నుఁబంపివేసి తానొకగుఱ్ఱముపై వె డలిపోయెను. రామసింగు మహాయుఁడు చెప్పినమాటలివి. అని పద్మనాభమూరకొనెను.

హంతకునిఁగనిపెట్టుటకు రామసింగునకుఁదట్టినయుపా యమేమియాయని చాలవఱకాలోచించెను. నాటిరాత్రిమంచి రాజు నారాయణమూర్తి తన్నుదర్శింప వచ్చునెడి యాలోచ ములతో మనసు కలవరపడుచుండుటచే యామెకుదగిన యాలోచనముదట్టకుట్టులేదు. ఆమె కొంతవఱకాలోచించి యాలోచించి యెట్టకేల కిట్లనియె.

కుమారా! మనకీనాటిరాత్రి మిక్కుటమగు పనియున్న దని జరిగిన విషయములన్నియు నెరింగించి, దానికి దనయత్న ములన్నియుఁజెప్పి సిద్ధముగా నుండుమని హెచ్చరించెను.

రాత్రిపదిగంటలకైనది. ఒకయువతి విసకినవచ్చి ,,అమ్మా! అమ్మా!!,, అనిపిలచెను. శారద తలుపుదెరచె. వెంటనే యాయువతి ,,అమ్మా! వారువచ్చుచున్నారు. జాగ్రత్త నిన్ను హెచ్చరించుటకై మరల వచ్చితిని. పదిపండ్రెండు మందియున్నవారు? ఎట్లు వారిబారిఁబడకుండ సంరక్షించు కొందువో యని హెచ్చరించు యాచీకటిలో నాయువతి యంతర్ధానమైపోయెను.

శారద యాయువతినికూడ సహాయముగా నుండుమని గోరదలంచినది గానలయును లాభములేకపోయినది. శారద లోనికిఁబోయి కుమారా! వారువచ్చుచున్నారట. పదిపండ్రెండుమందియున్నవారట. ఈబాటరీ యింతమందిపై సరియైన పనిచేయునోలేదో చెప్పఁజాలను. అనుకొనినట్లది పనిచేయజాలకపోయినచో మనము బారిపోవుటకు దగినప్రయత్నములో నుండవలయును. కావుననిదిగో యీద్వారము దెఱచికొని యుంచుకొందము. కార్యముదప్పివచ్చినేని దీనిగుండ నానలబడుదము. టానులోనున్న గుర్రములను యీద్వారసమీపము నఁగట్టుము. మాధవరావునుగూడ నీగదిలోననే బరుండమని గోరుదము అనెను.

వెంటనే పద్మనాభము తల్లియిష్టప్రకార మాచరించె ను. ముప్వురును మంచములపై బరుండిరి. ఎవ్వరును నిద్రించుటలేదు. ఎలక్ట్రిక్ బ్యాటరీ మరబొత్తాము శారద చేతిలోనేయున్నది.

పదునాలుగవ ప్రకరణము.

—(o)—

ఎదురుసన్నాహము.

పండ్రెండుకొట్టి చాలసేపైనది. శారద పనిముషములు లెక్కించుచు మంచముమీదనే బరుండియుండెను. పద్మనాభముసలుదిశలుయందును బరిశోధించుచుండెను. ముప్వురి యొద్దనుగూడ నిశితాయుధములున్నవి. శారదకత్తిబట్టి శత్రువుల నెదుర్కొనగలదు కాబోలు. ముప్వురునుగూడ గట్టిగా నూపిరిగూడ విడచుట మానుకొనిరి. క్షణమొక యుగముగా గడచుచున్నవి. ఈప్రయత్నము తుదకెట్లుఫలించునోయేమో?

* * * * * * * *

పెరటిలో గుసగుసలు వినబడినవి. మగపెండ్లివారు తగ్లివచ్చిరని శారద భావించుకొని సిద్ధముగా గూర్చుండెను. పద్మనాభమును మాధవరావునుగూడ సిద్ధముగానుండిరి. పెరటిలోనివారొక పావుగంటవఱకేమేమియో మాట్లాడుకొనిరి. లోనికిబోవుటకు పలువురేర్పడిరి. తక్కిన వారు యింటిచుట్టును

పహారాయిచ్చుచుండిరి. లోపలకు బోవుటకు మార్గమాలో చించిరి. నలువురును దమయాయుధములను నోటిలనుండి బైటకుఁ దీసిరి. ఇంతలో నొకడు పెరటిగుమ్మమునకుఁ గన్న ముద్రివ్వి తలుపుదెఱచెను. లోపలకు వెడలుటకు నిర్ణయింప బడిన నలువురును మెల్లమెల్లగా లోనికి బ్రవేశించి శారదపడ కగదిని సమీపించిరి. శారదయూ నలువురును నోరచూపునఁ జూచినది. మాటాడలేదు. అంతయు నిశ్శబ్దము. దీపము మాత్రము మినుకుమినుకు మనుచుండెను. పాపమీ మువ్వురు ను నేమైపోదురోగదా? శారద పరున్నగదితలుపులు తెఱచియే యున్నది. వచ్చిననలువురును బిరబిర లోనికింబోయిరి. గుమ్మముదాటి రెండడుగులువైచిరి.————

పాఠకులారా! ఇంక చెప్పెడిదేమి? వీరునలువురును, గూడ శారదచేతిలోని తోలుబొమ్మలై పోయిరి. ఎలక్ట్రిక్ బాటరీ చక్కగా పనిచేయుచున్నది. వీరునల్వురునుఁగూడ నాబాధనోర్చుకొనలేకుండఁ బోయిరి. తల్లడిల్లిపోవుచుండిరి.-- బాధబాధయన్న బాధయా? నవరంధ్రంబులును బట్లుసిగిపోవు చున్నవి. పాపమెంత బలశాలులైనమాత్రమేమిచేయగలరు? భూలోకనరకమనుభవించుచుండిరి.——విరాచేతి గోపిఖడ్గములు క్రిందబాఱవైచెదరా? బాటరీయింకను హెచ్చింపనా? అని శారద యనెను.

తెఱమాటుననున్న నాటకకర్త యీనాతిపుల్లనాధారము గాగొని తెఱమీఁదిబొమ్మల నెల్లాడించిన నల్లాడుచుందును.

అప్లే యీనాల్గుబొమ్మలునుగూడ యలక్ట్రిక్ బాటరీయను తెఱమీదనిలచి శారదయాడించునట్లుల్ల నానుచుండిరి. ఆడకేం కేమిచేయంగలరు. వీరిగర్వపరిహారమైనది. ఈబాధయేభరింప లేకుండిరి. బాటరీయింకను హెచ్చినచో జాలకష్టము. వారిలో ముప్వరు ఖడ్గములు క్రిందబాఱవైచిరి. నాలుగవవాఁడుమా త్రిమా ఖడ్గమును శారదపైకి విసరెను. శారద యావేత్రిటుకా సుకొనెనుగాని లేకున్నచో నింతటితో కథముగియవలసినదే.

బాటరీ కొంచము హెచ్చించినది. నిలువఁజాలక చది కిలబడిరి. శారదా! శారదా!! బాటరీతగ్గించుము, నీకులొంగి పోయెదమని ప్రార్థించిరి. „ తెల్లవారువఱకును బాటరీతగ్గింపఁబ డను. అనిశారదయనియెను.

నారాయణమూర్తీ! బహుకాలదర్శనము. నీకోరికనె ఱవేర్చుకొనక పాపమట్లే నిలువంబడిపోతివేమి? రమ్మ. రమ్ము అని మాధవరావనియెను.

నారాయణమూర్తి మాటాడక తలవంచుకొనియెను.

శార—మామయ్యా! ఇందు నారాయణమూర్తి యెవ్వఁడు?

మాధ—నీపైకి ఖడ్గము విసరిన యీదుష్టుడేయని వ్రే లితో జూపించెను.

శార—నారాయణమూర్తీ! నిన్నుకొన్ని ప్రశ్నలడిగె దను సమాధానమిచ్చెదవా?

నారా—ఇంతగాదింకొకయింత బాధపెట్టినను నావల న సమాధానము బడయఁజాలవు.

శార—అట్లనా? అని బాటరీ కొంచము నొక్కెను.

నారా—ఇంకను బాటరీ హెచ్చించుకొమ్ము. చచ్చెదనుగాని నీకునిజమెఱింగింపను.

శార—చాల ధైర్యశాలివి. అని బాటరీ మరికొంచము హెచ్చించెను.

మరింబాధ ననుభవించుచుండిరిగాని యొక్కఁడునునోరు మెదల్చుటలేదు.

"బాబోయి చచ్చితిని" అనియొక పెద్ద కేకవినంబడెను.

కుమారా! పెరటిలో నేదియో యల్లరి జరుగుచున్నది. నీవును మాధవరావుగారును వెడలి జాగ్రత్తగాచూచి రండు" అని శారద యనియెను.

మాధవరావునకొక తుపాకినిచ్చి తానొకటిధరించి తాము తెఱచియుంచుకొనిన ద్వారముగుండా పెరటిలోనికరిగిరి.

"వెతకుఁడు. వెతకుఁడు. అమ్మదొంగముండ శారదయే గావలయు నింతపని జేసినది. ఏమూలనక్కినదో చూడండి, చూడడి" యని పెరటిలోని దొంగలెల్లరును నలుమూలలును వెదకుచుండిరి. మాధవరావు నక్కినక్కి ముందునకుఁబోయెను. ఇంతలో దొంగయెవ్వఁడో తననై పునకువచ్చుచున్నట్లు గాంచి యామూలనక్కెను. ఆదొంగయు నక్కడకేవచ్చి బరకీలించు

చుండెను. బలముం దెబ్బకొని రెండుపుచూచుకొని తుపాకీమ డమతో యాదొంగమోకాళ్ళపై బలముగా మాధవరావుగొ ట్టెను. కెవ్వునార్చి యాదొంగ యచ్చటనే బడిపోయెను. ఇంతలో దొంగలార్వురా మాధవరావుని జుట్టుకొనిరి. "చం పు. చంపు" అనియాదొంగలనుచు నాతనిపైఁబడిరి. ఇంతవఱ కాసమీపముననే నక్కియున్న వ్యక్తిచరాలున నీవలకువచ్చి తనచేతిలోని బడియతో నాదొంగలను నోడలుదెలియకుండ చావమోదుచుండెను. ఇంతట పద్మనాభముగూడ వీరికి సహా యపడెను. ముప్వురును మూఁడువైపులను నుండి చావమోదు చుండిరి. ఆదెబ్బలకుఁదాళజాలక యొకఁడు తనచేతిఖడ్గముతో పద్మనాభమునుగొట్టెను. పద్మనాభమా వేటుతప్పించుకొను టచే యావేటువృథాగాబోక యాదొంగలలో నొకనిభుజము పైఁబడెను. కత్తికంటు భుజమే ముందుకీ్రందఁబడినదియో రెం డునుగలసియే కీ్రందబడినవో చీకటిలో సరిగా గనబడలేదు. గాని చేయితెగిపోయినమాటమాత్రము సత్యము. ఇవతలను న్న యెనమండుగురిలోనను ముప్వురుమూలబడిరి. తక్కినవా రుమాత్రము సామాన్యులా? అందఱును ఖడ్గములుదీసికొని వీరిమీాద బడవలయునని ప్రయత్నించుచుండిరి.

ఇదివరకు జరిగినయల్లరి నంతయు నిరుగుపొరుగువారు బిలబిల లాడుచు గోడలు దూకి రాదొడంగిరి. ఇంకలాభము లేదనిదలంచి యానల్వురును బాఱిపోయిరి. చాలమంది వెన్నం

టి తరిమిరి. కానిలాభములేకపోయినది. వీధిలోపడిన దొంగ
వెంటనే దొరకునా? తక్కినవారిక్కడబడి యున్నవారలను గ
ట్టిత్రాళ్ళతో బంధించి తీసికొనిపోయి యొకగదిలోబడవేసిరి.

పదునైదవప్రకరణము.

నెం 198 రు.

ఉదయమేమగంటలైనది. ఇక్కడి సమాచారమేమి
యు జెప్పకుండ వాసుదేవరావును, కేశవరావును దొంగ్రనిర
మ్మనమని పద్మనాభమును శారద బంపించెను. ఇంకనువారు
రాలేదు.

ఇంతలో నెవండో యొకండరుదెంచి ,,అమ్మా,, అని
పిలచెను. శారదపోయి తలుపుదెఱచెను. వెంటనే యాసేవకు
డొక యుత్తరమామెచేతికిచ్చెను.

ఈసేవకునిచే నేమజలిల సంకెలలను బంపియున్నాను.
వానిచే దొంగలనలంకరించి విశాఖపట్టణము దొంగ్రని
పోయి యాపోలీసు వారికి వప్పగించుము. ఇక్కడివారందరు
ను దొంగలే. నామాటవినకున్న ప్రమాదము తప్పదు.

,,ఒకస్త్రీ,,

ఆయుత్తరమును జదువుకొని యేమియు నాలోచింప
కుండఁగనే వానిని లోపలకు రమ్మనియెను. ఆభటుడామెను వె

స్నంటిలోనికిఁబోయెను. శారదయొక గదిగొళ్ళెముదీసి లోనికి జూడుమని యాభటునితోఁజెప్పెను. అతఁడును తొంగిచూచె ను. అందేమియున్నది?

భటు—అమ్మా యిందరును నీవొక్కదానవే బట్టు కొంటివా?

శార—పాపమీయుత్తరము నీకిచ్చిన స్త్రీ నాకు చా లగొప్పయుపకారముజేసినది. ఆమెవచ్చి నాకీరహస్యమెఱింగిం పకున్న నాగతియేమి గావలసినదో యెవ్వరెరుంగుదురు. ఇప్పు డు వీరికొరకేయీసంకెలలను బంపించినది. ఓయీ! ఆమె యెవ్వరు?

భటు—అమ్మా! క్షమింపుఁడు నాకామెపేరు తెలి యదు.

ఇంతలో పద్మనాభమును కేశవరావు, వాసుదేవరావు గార్లును జనుదెంచిరి. పాపము వీరికిక్కడ గోలయేమియు దెలి యదు. బిరబిరలోనికివచ్చిరి.

శారద యావచ్చినవారనుగాంచి సోదరులారా! దయ చేయుఁడు, అని వారలకుదగిన యుచితాసనములఁజూపించెను. వారిని గూర్చుండబెట్టి తనకుమారుని దొడ్డికాని పెరటిలోని కరిగి వానికేమేమియో బోధించి, యీవలకువచ్చెను.

శారద క్రిమక్రిమముగా గడిచిన నెల్లసంగతులును వారిరువురకును నెఱిఁగించెను. కాని గొల్లయువతి తన్ను హె చ్చరించుటగాని, యామె యుత్తరమిచ్చునట్లుగాని తెలుపక

వీరన్న వ్రాసిన యుత్తరమువలననే వారి నిట్లు బట్టుకొనుట కేర్పాటులుగావించితిని. అని చెప్పెను. ఆ వాక్యము లాలించిరి:—

కేశ:—సోదరీ! మా యట్టి మగవాండ్రము నూరుమంది యుండియు జేయజాలని, యత్యద్భుత కార్య మబలవయ్యు నీవొక్కదానవు జేసితివి. ఇందుల కెంతయు బ్రశంసనీయురాలవు.

వాసు:—సందేహమా? ఈమె యద్భుతోదంతము విన్న నాకాశ్చర్యమ్ముదయించుచున్నది.

ఇంతలోఁ బద్మనాభ మొగర్చుకొనుచు లోనికి వచ్చి కేశవరావుగారూ! వాసుదేవరావుగారూ పోలీసువారిలో నిటువంటి దురుద్యోగులుండుటచేతనే నిదివరకు మనగుట్టెల్ల నాహంతకునకుఁ దెలిసిపోయెడిది. ఇంకను నిట్టివారెందరుండిరో దెలిసికొనినగాని మనకు క్షేమములేదు. నిక్కముగా పోలీసువారివలననే యాహంతకుడిట్టి యాటలనెల్ల నాడగలిగినాఁడు. ఇదిగో చూచితిరా? ఈసంకెలలు. మాకుపకారముజేయువానివలె నీయేనుజతలును నెం 198 రు పోలీసుభటుడు తెచ్చినాఁడు. లోపలనంతయు సీసము పైపన్ననియినుపరేకుమాత్రముంది. మోసపోయి ఈసంకెలవేవారికిదగిలించితిమేని వీరుపారిపోవుట కేమైన నాటకముండునా? కనిపెట్టితిమి గనుక సరిపోయినది. అయ్యా! వీనియుదంతము గనిపెట్టుము అనెను.

వెంటనే యందరును దొంగలు బంధింపఁబడియున్నగదిలోని కరిగిరి. అందరకును కాళ్ళకును, చేతులకును, నినుపసం

కెలలు దగిలింపబడియుండెను. ఈవచ్చినవారిని జూడగనే దొం గలపై ప్రాణములు బైకిపోయెను. బోనులోజిక్కిన పిమ్మట పెద్దపులిమాత్రమేమి చేయంగలదు; ఎక్కడకు బోవంగలదు?

కేశవరావుగారా నెం 198 రుని జూచి

ఓరీ! నీకీసంకెలలెక్కడివి?

నేనువిశ్వాసముగల సేవకుండను. నాయజమాని రహ స్యము నేనుజెప్పను.

కేశ—వెర్రివాండా! నిష్కారణమేల కష్టముల పాల య్యెదవు? ఇంకనిన్ను నీయజమానిరక్షింపంగలండా? ఎందుకుచె డిపోయెదవు. నీకువిశేష లాభముగలిగించెదను. నిన్నుదొరతన మువారి సాక్షిగా దీసుకొందుము. దొంగలనుబట్టి యిచ్చుట కై వారిలో నున్నట్లుంటివిగాని నిజముగా దొంగలలోనివాండ వుగావని నేనుకమీషనరు వారితోజెప్పి విడుదలకలిగించెదను నీభార్యాబిడ్డలతో నీవు హాయిగా సుఖింపవచ్చును. రహస్య మంతయు వెల్లడిజేయుము.

భటు—నేను నీవలెవిశ్వాస ఘాతకుండనుగాను. సో దరీ! సోదరీ! అనిశారదను బిల్చుచు హంతకుడొసంగిన లం చమునకాసించి వేయిరూపాయీలను బట్టుకొని తెచ్చియిచ్చి తివి. నీపైకినేరముురాకుండ దప్పించుకొంటివి. నేనట్లుచేయను. నన్ను నమ్మినాయజమాని తనరహస్యమంతయు నాకుదెల్పు చుండెను. ఇప్పుడాతనిని గంగలోముంచుటకు నాకిష్టము లేదు.

వాసు—అట్లని నిష్కారణముగా నీవంటివాఁడు జచ్చుటకంగీకరింపజనదు. మరణమనిన బ్రతివానికిని భయముదయించునే. నీకేల భయములేదు.

భటు—నీవంటి పిఱికిపందలకు భయముగాని నావంటి స్వామిభక్తిపరాయణున కిట్టి భయముండదు. మాయట్టివారికి మరణము తృణప్రాయము.

వాసు—ఏమూవదరుబోతుతనము. నోటికి బుద్ధిజెప్పింపవలయునా ?

భటు—నీవు జెప్పించువాఁడవుగు. నేనుజెప్పించుకొనువాఁడను. ఇట్లు మాటలాడుచున్నసీను ముందెట్టిగతి సంప్రాప్తమగునో జూచుకొమ్ము.

కేశ—నోరుమూసెదవా ? లేదా ? చేతిలోని "కొరడా" (Whip)తో నాల్గంటించెను. భటుఁడు మాటాడలేదు. నారాయణమూర్తి యందుండి "తప్పులేనివారిని బెదరించుటయు, చేకదొరికినవారిని గొట్టుటయు" పోలీసువారి చాకచక్యము. అంతే. ముఖాముఖని బోరగలరా ? ఓరీ! నీవింకేమియు మాటాడకుము. నా కిష్టమువచ్చినట్లు జేసుకొందురు. అనెను.

ఈశ్వరాజ్ఞకంటెను గొప్పయాజ్ఞ. తరువాత నెన్నిబ్రియత్నములనైనఁ జేసిరి. ఒక్కఁడును మాటాడలేదు.

అప్పటికి పదిగంటలైనది. మధ్యాహ్న మొంటిగంట

కిక్కడ బయలుదేరి విశాఘపట్టణమీాదొంగలను దీసికొనిపోవుటకేర్పాటులు గావించిరి.

పాపము శారదా పద్మనాభము లెవ్వరని నమ్మెదరు ? ఎవ్వరిని నమ్మిన నేమిముప్పో ? ఎవ్వరిని నమ్మకున్న నేమిప్రమాదమో? పాపము చాలసందిగ్ధావస్థలోనుండిపోయిరి...... ఏదియెట్లున్నను వీరిని విశాఘపట్టణం దీసికొనిపోకతప్పదు.

కేశవరావుగారును, వాసుదేవరావుగారునుగలసియొక పాతికమందిని పోలీసువారిని సహాయులుగా దీసికొనివచ్చిరి. వీరుతమవెంటవచ్చుట కిష్టములేదు. పోమ్మనుట కంతకంటె యిష్టములేదు.

శారదకోర్కె ఫలించినది. శారద యభిప్రాయానుసారముగా పద్మనాభము వెడలిపిలుచుటచే దినమునకు రు 1-8-0 కూలిచొ॥ డెబ్బదియైదుగురు రెడ్డికవాండ్రు (వీరు తూర్పున నివసించు నొకజాతివారు. ఇప్పుడాంధ్రదేశమందంతటను నున్నారు) కత్తులును గటార్లను బట్టుకొనివచ్చిరి.

వీరినిగాంచి కేశవరా వాశ్చర్యపడి శారదకు దనయందు గూడ ననుమాన ముదయించినదని తలంచి లోలోననే చింతిలుచుండెను.

అందరునుగలసి మధ్యాహ్నమొంటిగంటకాగానే యా దొంగల నెనమండుగురును దోడ్కొని విశాఖపట్టణము బోయిరి.

ప్రథమ భాగముసమాప్తము.





మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA130B161
పుస్తకం పేరు	సువర్ణచూళిక
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	181
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	sowmya
పేజీలు విడదీసినది	sowmya
స్కాన్ చేసినది	S.Lakshmi
పరీక్ష చేసినది	SANDHYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good